అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సోమవారం 30-10-2023
సంపుటి : 9 సంచిక : 299
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
8 పేజీలు + టాబ్లాయిడ్ 12 పేజీలు వెల : 6.50


ఇంగ్లాండ్ ఉఫ్



- 100 పరుగుల తేడాతో ఘన విజయం
- సెమీస్‌లో అడుగుపెట్టిన భారత్
- 2023 ఐసీసీ ప్రపంచకప్

ఐసీసీ ప్రపంచకప్‌లో ఆతిథ్య భారత్ అజేయం. గ్రూప్ దశలో వరుసగా ఆరో విజయం సాధించిన టీమ్ ఇండియా సెమీఫైనల్స్‌కు చేరిన తొలి జట్టుగా నిలిచింది! ఆదివారం లక్నోలో డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లాండ్‌ను 100 పరుగుల తేడాతో చిత్తు చేసిన రోహిత్‌సేన.. వరుసగా ఆరో విజయం నమోదు చేసింది. రోహిత్ శర్మ (87), సూర్యకుమార్ యాదవ్ (49), కెఎల్ రాహుల్ (39) మెరుపులతో తొలుత భారత్ 229 పరుగులు చేసింది. పేసర్లు మహ్మద్ షమి (4/22), బుమ్రా (3/32), స్పిన్నర్ కుల్దీప్ (2/24) మెరవటంతో ఛేదనలో ఇంగ్లాండ్ 34.5 ఓవర్లలో 129 పరుగులకే కుప్పకూలింది.

వివరాలు ఆటలులో..



ఇక ఆపండి...

పాలస్తీనా పట్ల మానవత్వంతో వ్యవహరించాలి



- తక్షణమే కాల్పుల విరమణ చేయాలి
- యూఎన్ అసెంబ్లీలో భారత్ వైఖరి దారుణం : సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి
- పాలస్తీనాకు సంఘీభావంగా సీపీఐ(ఎం) భారీ ధర్నా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సామ్రాజ్యవాద శక్తుల అండతో ఇజ్రాయిల్ గాజాపై సాగిస్తున్న క్రూరమైన దాడులకు వ్యతిరేకంగా, గాజా, వెస్ట్ బ్యాంక్ ప్రజలకు సంఘీభావంగా సీపీఐ(ఎం) భారీ ధర్నా నిర్వహించింది. ఆదివారం నాడిక్కడి ఎకెజి భవన్ వద్ద జరిగిన ధర్నాలో.. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానానికి అనుగుణంగా ఇజ్రాయిల్, దాని మిత్రదేశాలు తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడుతూ.. పాలస్తీనియన్లు పాశవిక దాడులకు గురవుతున్నారన్నారు. "దాదాపు ఎనిమిది వేల మంది చనిపోయారు. వీరిలో దాదాపు సగం ...2లో

గాజా మరణాల సంఖ్య 8 వేలకుపైనే..

- గాయపడిన వారి సంఖ్య 20వేల మందికి పైనే..!
- మీడియా కథనాలు
- అక్కడి పరిస్థితులపై యూఎన్ చీఫ్ ఆందోళన

వివరాలు 2లో

నిర్ణయం మీదే

24 గంటలు కరెంటిచ్చే సీఎం కావాలా.. ఐదు గంటలిచ్చే వాళ్లు కావాలా..?

ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

- కోదాడలో రూ.10 కోట్లతో బీసీ భవనం నిర్మిస్తా
- నాడు తుంగతుర్తిలో హత్యారాజకీయాలు.. నేడు గోదావరి జలాలతో సస్యశ్యామలం



నవతెలంగాణ-కోదాడ, తుంగతుర్తి, యాదగిరిగుట్ట

కోదాడలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్‌ను ఓడించడానికి అగ్రవర్ణాలు ఏకమయ్యాయని, వారంతా తనను ఓడిస్తారని ఆతనే స్వయంగా చెప్పారని, అయినా టికెట్ ఇచ్చి ఆశీర్వదించానని సీఎం కేసీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి మల్లయ్య యాదవ్ బీసీ బిడ్డ అని, జనాభాలో 70శాతం ఉన్న బీసీలు బీసీ చైతన్యం చూపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం ఏర్పాటుకు పూర్వం తుంగతుర్తి నియోజకవర్గం హత్యారాజకీయాలు, బీడుభూములతో కొట్టుమిట్టాడేదని.. నేడు ఈ ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేశామన్నారు. 24 గంటలు కరెంటు ఇచ్చే తెలంగాణ రాష్ట్ర సీఎంను ఐదు గంటల కరెంటు ఇచ్చే కర్నాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సవాల్ చేస్తాడా అని ప్రశ్నించారు. ఆదివారం కోదాడ, తుంగతుర్తి, యాదగిరిగుట్ట నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ పాల్గొని మాట్లాడారు.

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో జరిగిన ఆశీర్వాద బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. సభలో లొల్లి చేయడం కాదు.. నవంబర్ 30న మల్లయ్య యాదవ్ గెలుపునకు ...7లో



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

రెండ్రోజుల్లో తేల్చాలి

లేకపోతే.. విడిగానే పోటీ

- పదవులకోసం కాదు..విధానాల కోసం నిలబడేవాళ్లమని కాంగ్రెస్ గుర్తించాలి
- రాజకీయ లక్ష్యాల కోసం ఇప్పటికే చాలా రాజీపడ్డాం
- ఇంకా అంటే సాధ్యంకాదు.. : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని


నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

రెండు రోజుల్లో పొత్తులపై తేల్చకపోతే లౌకిక శక్తులను కలుపుకొని విడిగా పోటీ చేస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. రెండురోజుల్లో కాంగ్రెస్ స్పష్టంచేయక "పోతే తమ పార్టీ ఓ నిర్ణయం తీసుకుంటుందని, ఒకసారి నిర్ణయం తీసుకున్నాక వెనక్కు వచ్చేది ఉండదని హెచ్చరించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. లౌకికశక్తుల ఐక్యత కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే ప్రతిపాదన పెట్టారని, ఆ ప్రకారం తాము ముందుకు వెళ్తుంటే కాంగ్రెస్ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. భద్రాచలానికి పది సార్లు ఎన్నికలు జరిగితే దానిలో 8 సార్లు సీపీఐ(ఎం) గెలిచిందన్నారు. అయినప్పటికీ ఆ స్థానాన్ని త్యాగం చేస్తున్నామని తెలిపారు. మిర్యాలగూడ, భద్రాచలం, పాలేరు, మధిర, ఇబ్రహీంపట్నం స్థానాలను తమ పార్టీ కోరిందన్నారు. ఈ స్థానాలు కాంగ్రెస్‌తో పొత్తు కోసమో.. లేక ఇతర పార్టీలతో పొత్తుకోసమో ఎంపిక చేసినవి కాదని, తమకున్న బలం దృష్ట్యా వీటిని ఎంచుకున్నామని తెలిపారు. భద్రాచలం ప్రస్తుతం తమ సిట్టింగ్ స్థానమని, అక్కడి ఎమ్మెల్యే నిబద్ధతతోని పార్టీకి కట్టుబడి ఉన్నారని కాంగ్రెస్ నాయకత్వం పట్టుబట్టడంతో భద్రాచలం స్థానాన్ని వదిలేశామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఒక్కస్థానమైనా ఉండాలని కోరుతూ పాలేరు సీటు అడిగామన్నారు. ఒక ...7లో

రండి చూపిస్తాం

కర్నాటకలో హామీలన్నీ అమలు చేస్తున్నాం

- బీఆర్ఎస్‌ది బూటకపు ప్రచారం
- ఆరు గ్యారంటీలు ఓట్ల కోసం కాదు.. పేదల బతుకుల బాగు కోసమే : ఖర్గే



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కర్నాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలవుతున్నాయని, బీఆర్ఎస్ వాళ్లకు అనుమానం ఉంటే వాళ్లు కర్నాటకకు వస్తే హామీల అమలును చూపిస్తామని, అవసరమైతే మీతో పాటు రేవంత్‌రెడ్డి కూడా వస్తారని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని, బీటీమ్ అనేది ఏం లేదని, ఆ రెండు పార్టీలు కలిసే పని చేస్తున్నాయన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాల హామీని మోడీ తుంగలో తొక్కినట్టుగానే కేసీఆర్ కూడా గతంలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని విమర్శించారు. ప్రజలకు హామీలిచ్చి మాట తప్పడం మాత్రమే కాదు, అవసరం తీరాక మర్చిపోవడమూ కేసీఆర్ నైజమన్నారు. తెలంగాణ ఇవ్వగానే సోనియా గాంధీ ఇంటికెళ్లి ఆమె కాళ్లు మొక్కారని, ఆ మరుసటి రోజే మాట మార్చిన ఘనత కేసీఆర్‌దని విమర్శించారు. ఇందిరా గాంధీ మెదక్ ఎంపీగా ఉన్నప్పుడు సంగారెడ్డి, మెదక్‌లో ప్రచారానికి వచ్చి హామీ ఇచ్చినట్టుగానే బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను నెలకొల్పామని గుర్తుచేశారు. అలాగే, ఇప్పుడు సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు సైతం పక్కాగా తెలంగాణలో ...6లో

ప్రార్థనా సమావేశంలో పేలుడు

ఇద్దరు మృతి..40 మందికి గాయాలు

- కేరళలోని కాలామస్సేరిలో ఘటన



క్షతగాత్రులను పరామర్శిస్తున్న కేరళ మంత్రులు కె రాజన్, విఎన్ వాసవన్

తిరువనంతపురం: కేరళలోని కొచ్చి నగరానికి సమీపంలో కలామస్సేరిలో ఆదివారం జరిగిన పేలుడు ఘటనలో ఇద్దరు చనిపోయారు. మరో 40 మంది గాయపడ్డారు. కలామస్సేరిలోని అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్‌లో 'జెహోవా సాక్ష్యం' పేరిట మూడు రోజుల ప్రత్యేక ప్రార్థనా కూటమి నిర్వహించారు. ఐఇడి (ఇంప్రూవైజ్డు ఎక్స్‌ప్లోజివ్ డివైసెస్)ని ఈ పేలుళ్లలో ఉపయోగించినట్లు కేరళ రాష్ట్ర డిజిపి ధార్వేష్ సాహెబ్ ఆదివారం తిరువనంతపురంలో విలేకరులకు ...2లో

విజయనగరం సమీపంలో ఘోర రైలు ప్రమాదం

- ఆగి ఉన్న రైలును ఢీకొన్న మరో రైలు
- 8 మంది దుర్మరణం
- వంద మందికి గాయాలు



కంట్రోల్ రూమ్‌ల ఫోన్ నెంబర్లు

విజయనగరం కలెక్టరేట్ 9493589157

విజయనగరం రైల్వే స్టేషన్ 8978080006

విశాఖ రైల్వే కంట్రోల్ రూం 8978080777



వివరాలు 7లో

ఎన్‌డీఎస్‌పై సర్కారు గుర్రు

సమాచారం కోసం అల్టిమేటం ఇవ్వడం సరికాదన్న ఉన్నతాధికారులు

- టెక్నికల్ కమిటీనా ? రాజకీయ పక్షమా ? అంటూ ఆగ్రహం
- ఎట్టకేలకు ఢిల్లీకి నివేదిక
- మరో రెండు అంశాలు పెండింగ్
- విచారణ తర్వాతే అందజేత



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు సమాచారం రెండు వ్యవస్థల మధ్య ప్రచ్ఛన్నయుద్ధానికి దారితీసింది. రాష్ట్ర సాగునీటి శాఖ, ఢిల్లీ నుంచి వచ్చిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్‌ఏ) మధ్య అభిప్రాయబేధాలకు కారణమైంది. లక్ష్మీబ్యారేజీ పిల్లర్లతోపాటు ప్రాజెక్టుకు సంబంధించి పూర్తి సమాచారం ఇవ్వాలంటూ ఎన్‌డీఎస్‌ఏ లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఈనెల 29లోపు సమాచారం పంపకపోతే తెలంగాణ ప్రభుత్వం దగ్గర లేనట్టుగా భావిస్తామని లేఖలో ట్విస్ట్ ఇచ్చారు.


ఈ లేఖ రాష్ట్ర ప్రభుత్వానికి రాకముందే, ఢిల్లీలో మీడియాకు చేరవేయడాన్ని తెలంగాణ సాగునీటి శాఖ ...7లో

ఆయారాం...గయారాం

ఎవరు ఏపార్టీనో అర్థంకాని స్థితి

- కప్పదాట్లు...కుప్పిగంతులతో అభాసుపాలవుతున్న రాజకీయం
- సిద్ధాంత, వ్యక్తిత్వాల హననం
- అధికారమే పరమావధిగా పోటాపోటీ..

పార్టీలు మారుతున్న నేతలందరికీ తాము ప్రజాప్రతినిధులుగా చెలామణి అవ్వాలనే ఒకే కాన్సెప్ట్ తప్ప, ప్రత్యేకించి ఎలాంటి సిద్ధాంతాలు లేవని తేలిపోతుంది. పార్టీలు వేరైనా బూర్జువా ఆలోచనలున్న నేతలందరిదీ ఒకే పార్టీ అంటే అతిశయోక్తి కాదేమో! కేవలం కమ్యూనిస్టులు మాత్రమే పార్టీ, సిద్ధాంతం, ప్రజాక్షేత్రాన్ని నమ్ముకొని ఎన్నికల పోటీలోకి దిగుతున్నారు. విశ్వసనీయత, క్రమశిక్షణే వారిని జనం పక్షాన పోరాటానికి సిద్ధం చేస్తున్నాయి.



ఎస్ఎస్ఆర్ శాస్త్రి

"తండ్రిని తన్నినోడు...మామగారికి మంగళహారతి పడతాడా?" అని నానుడి. ఇప్పుడిది అక్షరాలా రాజకీయ జంప్ జిలానీలకు వర్తిస్తుంది. ఉన్న పార్టీలో టిక్కెట్ రాలేదని, పక్క పార్టీలోకి దూకే నేతల్ని చూసి జనం నవ్వుకుంటున్నారు. పోతూ పోతూ అప్పటిదాకా అంటకాగిన పార్టీపై ఓ అభాండం వేసి, దానంత దుర్మార్గపు పార్టీ మరోటి లేదంటూ స్టేట్‌మెంట్లు ఇచ్చి, అప్పటి వరకు తిట్టిన ప్రతిపక్ష పార్టీల్లోకి పునీతులై వెళ్లిపోతున్నారు. పార్టీ, సిద్ధాంతం, ప్రజా ప్రయోజనాలు, వ్యక్తిత్వం వంటివి ఏమీ లేవిక్కడ! నువ్వు టిక్కెట్ ఇవ్వకుంటే, ఇంకోడు ఇస్తాడనే ధీమా...కాదూ కూడదు అంటే ఏదో ఒక ప్యాకేజీ లభించకపోదా అనే ఆశ...వెరసి 'ఆయారాం-గయారాం'లతో రాష్ట్ర రాజకీయం రసవత్తరంగా మారింది. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారివే తప్ప, ప్రజల గురించి ఆలోచించే తీరికా, సేవ చేసే ఓపికా కనుమరుగవుతున్నాయి. తెలంగాణ రాజకీయాల్లో సీటురాని నేతలంతా మరో పార్టీ గుమ్మం ముందు వాలిపోతున్నారు. అలాంటి నేతల్ని తమ పార్టీలోకి చేర్చటానికి ఉరుకులు పరుగులు తీస్తున్నారు. గమ్మత్తేంటంటే... ఈ జంప్ జిలానీలంతా 'ప్రజాభిప్రాయం' మేరకే తాము పార్టీ మారుతున్నామని ప్రకటించేవారే! మరి ఆ ప్రజలు... ఏ ప్రజలో అర్థమైతే ఒట్టు! నిన్న మొన్నటి వరకు బీఆర్ఎస్‌లో ఉన్న ...7లో

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

ప్రార్థనా సమావేశంలో పేలుడు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. పేలుడు జరిపింది తానేనని త్రిస్సూర్‌కు చెందిన డొమినిక్ మార్టిన్ అనే వ్యక్తి పేర్కొన్నాడు. ఈ మేరకు అతను ఫేస్‌బుక్ వెబ్‌సైట్‌లో ఒక వీడియో పోస్టు చేశాడు. తరువాత ఆ ఫేస్‌బుక్ పేజీని అదృశ్యం చేశాడు. 'ప్రార్థనలు నిర్వహిస్తున్న సంస్థ ప్రజలను తప్పుదారి పట్టిస్తోంది. వారి సైద్ధాంతిక భావాలు దేశానికి వ్యతిరేకమైనవి. జాతీయగీతం పాడరాదని, సైనిక సర్వీసుల్లో చేరవద్దని ప్రజలను ఆ సంస్థ ప్రేరేపిస్తోంది' అని మార్టిన్ ఆరోపించాడు.ఆన్‌లైన్ ద్వారా బాంబు తయారు చేయడం నేర్చుకొని, టిఫిన్ బాక్స్‌లో బాంబులు ఉంచి రిమోట్ కంట్రోల్ ద్వారా పేల్చినట్లు సదరు నిందితుడు పేర్కొన్నాడు. త్రిస్సూర్‌లోని కొడకర పోలీసు స్టేషన్‌లో మార్టిన్ లొంగిపోయాడు.

తాను కూడా క్రైస్తవుడినేనని పేర్కొన్నాడు. అయితే అన్ని కోణాలనుంచి ఈ కేసును దర్యాప్తు చేస్తున్నామని శాంతిభద్రతల విభాగపు ఎడిజిపి ఎంఆర్ అజిత్ కుమార్ తెలిపారు. కాగా సిసిటివి దృశ్యాలు, మార్టిన్ మొబైల్ ఫోన్లలోని దృశ్యాలను పరిశీలించిన మీదట ఈ ఘాతుకానికి మార్టినే ఒడిగట్టి ఉంటాడని ప్రాథమికంగా భావిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. అతడి మొబైల్ ఫోన్లలోని గూగుల్ సెర్చ్ హిస్టరీ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోందన్నారు. బాంబు తయారీ కోసం వాడిన సామగ్రిని మార్టిన్ నివాసంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

దర్యాప్తు తర్వాతే నిర్ధారణ : సిఎం

బాంబు పేలుడు ఘటనను ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్రంగా ఖండించారు. సిపిఎం కేంద్రకమిటీ సమావేశంలో పాల్గొనేందుకు న్యూఢిల్లీలో ఉన్న విజయన్ పేలుడు ఘటన అత్యంత దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, అది పూర్తయిన తర్వాతే తదుపరి వివరాలు వెల్లడిస్తామని ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. ఇది చాలా తీవ్రమైన విషయమని ఆయన పేర్కొన్నారు. ఘటనలో చనిపోయిన, గాయపడినవారి సంఖ్యను ఆయన నిర్ధారించారు. రాష్ట్రంలో శాంతియుత వాతావారణం పరిరక్షించేందుకు, సామరస్యతను పెంపొందించేందుకు వీలుగా ఈ నెల 30న అఖిల పక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గం బాంబు పేలుడును తీవ్రంగా ఖండించింది. కేరళ ప్రజానీకం శాంతియుత జీవనాన్ని గడుపుతారని, శాంతిభద్రతల పరిరక్షణలో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని ఈ సందర్భంగా గుర్తు చేసింది. రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీసేందుకే ఈ దాడి జరిగినట్లుగా భావిస్తున్నామని పేర్కొంది. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం డిమాండ్ చేసింది. కాగా ఈ దాడిలో గాయపడినవారికి ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలందిస్తోంది. సెలవులో ఉన్న ఆరోగ్య కార్యకర్తలు, ఉద్యోగులందరూ తక్షణమే విధుల్లో చేరాలని ఆరోగ్య, వైద్య విభాగాధిపతులకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జి ఆదేశాలు జారీ చేశారు.



ఎన్నికల మ్యానిఫెస్టోలో జర్నలిస్టుల ఇంటి స్థలాల అంశం చేరుస్తాం

- డీజేహెచ్‌ఎస్ ప్రతినిధులకు జి.కిషన్ రెడ్డి హామీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చే విషయంలో తాము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రకటించారు. తమ ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల అంశాన్ని పొందుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆదివారం డెక్కన్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ (డీజేహెచ్‌ఎస్) అధ్యక్షులు బొల్లోజు రవి, కోశాధికారి చిలుకూరి అయ్యప్ప, డైరెక్టర్ దండ రామకృష్ణ, సలహాదారు కె.విక్రమ్ రెడ్డి తదితరులు హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇది న్యాయబద్ధమైన విన్నపమేనని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే తప్పకుండా ఇండ్ల స్థలాలు ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు డీజేహెచ్‌ఎస్ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు.

ఇక ఆపండి...



(మొదటిపేజీ తరువాయి)

మంది పిల్లలు, మహిళలు ఉన్నారు. సహాయక చర్యలు నిలిచిపోయాయి. అన్ని కమ్యూనికేషన్లకు అంతరాయం ఏర్పడింది. కూలిన భవనాల శిథిలాల మధ్య ఎంతమంది చిక్కుకుపోయారో చెప్పలేం. ఈ క్రూరమైన దాడిని తక్షణమే ఆపాలి. 1967కి పూర్వపు సరిహద్దులతో, తూర్పు జెరూసలేం రాజధానిగా స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు చేయాలన్న ఐరాస తీర్మానానికి అన్ని పక్షాలు కట్టుబడి ఉండాలని అన్నారు. భద్రతా మండలి తీర్మానానికి భారత్ ఇంతకాలం మద్దతు ఇచ్చింది. మోడీ ప్రభుత్వం ఇప్పుడు దీని నుంచి వెనక్కి తగ్గింది.

అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ ఆక్రమణకు వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. లండన్‌లో పాలస్తీనా కోసం నాలుగు లక్షల మంది ర్యాలీ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా వామపక్షాలు నిరసనలకు దిగుతున్నాయి. ఈ నిరసనలో సీపీఐ(ఎం) కేంద్ర నాయకత్వం కూడా భాగం అయింది. రెండు దేశాల ఏర్పాటు పరిష్కారంపై తన స్వంత నిర్ణయాన్ని అమలు చేయడానికి ఐరాస చొరవ చూపాలి. భారత ప్రభుత్వం కూడా దీనికి పూర్తి మద్దతు తెలపాలని ఏచూరి కోరారు.

మోడీ ప్రభుత్వం ఇజ్రాయెల్ దురాక్రమణదారులకు నిస్సిగ్గుగా మద్దతు ఇస్తోందని ఆయన విమర్శించారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మాట్లాడుతూ పాలస్తీనాలో వేలాది మంది చిన్నారులపై ఇజ్రాయెల్ చేస్తున్న ఊచకోత సాగించడం దారుణమన్నారు. ఐరాసలో పాలస్తీనా అనుకూల తీర్మానంపై ఓటింగ్‌కు భారత్ గైర్హాజరు కావడం విస్మయం కలిగిస్తోందన్నారు.

పాలస్తీనాలో అమాయకులు చనిపోతున్నారు. మహిళలు, పిల్లలు చంపబడుతున్నారు. ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉంది. ఇజ్రాయిల్ దాడుల్లో ఇప్పటివరకు 8,000 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారు. దాదాపు 19,000 మంది గాయపడ్డారు. 14 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఒక్క గాజాలోనే 87,000 ఇండ్లు ధ్వంసమయ్యాయి. ఇజ్రాయిల్ దాడితో పూర్తిగా ధ్వంసమైన గాజాలో శాశ్వత కాల్పుల విరమణ పాటించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. ధర్నా నుద్దే

శించి మాట్లాడినవారిలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కరత్, మాణిక్ సర్కార్, మహమ్మద్ సలీమ్ తదితరులు ఉన్నారు. బిమన్ బసు అధ్యక్షత జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్, బివి రాఘవులు, సుభాషిణి అలీ, ఎంఎ బేబీ, ఎ. విజయరాఘవన్, జి రామకృష్ణన్, సూర్యకాంత్ మిశ్రా, తపన్ సేన్, అశోక్ ధావలే, ఎంవి గోవిందన్, కేంద్ర కమిటీ సభ్యులు బిమన్ బసు, బి.వెంకట్, యూసఫ్ తరిగామి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చెప్పాలి

- మోడీ ప్రభుత్వానికి రాజ్యాంగంపై విశ్వాసం లేదు : ఏఐవైఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభల్లో సీపీఐ పార్లమెంట్ సభ్యులు పి.సంతోష్ కమార్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్న మోడీ, తమ పదేండ్ల పాలనలో ఎన్ని ఉద్యోగాలను భర్తీ చేశారో చెప్పాలని ఏఐవైఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, సీపీఐ పార్లమెంట్ సభ్యులు పి.సంతోష్ కమార్ అన్నారు. యువజన, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్రంలోని బీజేపీ, ఆ పార్టీ బీ-టీమ్‌లుగా వ్యవహరిస్తున్న బీఆర్‌ఎస్, వైఎస్‌ఆర్‌పీ ప్రభుత్వాలను గద్దె దించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని సూచించారు. రెండు రోజుల పాటు జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభలు హైదరాబాద్.. హిమాయత్ నగర్‌లోని తేరాపంత్ హాల్‌లో ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ మహాసభ ప్రారంభ సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. మోడీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై గౌరవం, విశ్వాసం లేదన్నారు. మణిపూర్‌లో మత ఘర్షణలు కొనసాగుతున్నాయని, ఎంతో మంది ఆస్తులను నష్టపోయారని, ప్రాణాలను కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో అక్కడి పరిస్థితులను తెలుసుకుని, ఇజ్రాయెల్‌కు మద్దతు పలికిన ప్రధాని మోడీకి, సొంత దేశంలోని మణిపూర్ ఘటనపై మాట్లాడే తీరిక, స్పందించే సమయం లేదని ఆరోపించారు. తెలంగాణ సాయుధ పోరాటం నుంచి మొదలు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర తొలి, మలిదశ ఉద్యమాల్లో యువతది ముఖ్య పాత్ర అని, ఇందులో యువజన సమాఖ్య ముఖ్య భూమిక పోషించిందని గుర్తు చేశారు. ఆ ఉద్యమ స్ఫూర్తితో యువత ముందుకెళ్లాలని, దేశ, రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరుబాట పట్టాలని పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం యువజన వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ అమలు చేయడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు.

మహాసభకు ముందు.. భారీ ర్యాలీ నిర్వహించారు. నారాయణగూడ వైఎంసీఏ నుంచి హిమాయత్ నగర్‌లోని తెరపంత్ భవన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎర్ర టీషర్టులను ధరించి, చేతిలో ఏఐవైఎఫ్ జెండాలను చేతబూని వైఎంసీఏ నుంచి ప్రదర్శనగా బయల్దేరారు. ప్రజా నాట్య మండలి బృందం డప్పు సప్పుళ్ళ, ఆలపించిన గేయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహసభలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర స్వాగతం పలుకగా, ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.తిరుమలై, ప్రముఖ సామాజిక కార్యకర్త, మహసభల ఆహ్వాన సంఘం చైర్మెన్ మోటూరి కృష్ణ ప్రసాద్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, ఈ.టి.నర్సింహ, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి, సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, బి.స్టాలిన్, ప్రజా నాట్య మండలి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాస్, పల్లె నర్సింహ, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ నేర్లకంటి శ్రీకాంత్, కనుకుంట్ల శంకర్, సురేష్, సత్యప్రసాద్, లక్ష్మణ్ తదితరులు హాజరయ్యారు.



తెలంగాణ ప్రభుత్వం
టెండరు ప్రకటన

ఆర్‌సి.నెం.ఏ2/ఎస్సీటీపీసీఎస్ ఇండక్షన్ టీఆర్‌జి/3వ బెటాలియన్ టీఎస్‌ఎస్‌పి/2022/2023. తేది: 27.10.2023

సుమారుగా (09) నెలల కాలవ్యవధి కొరకు ఈ బెటాలియన్ ట్రైనింగ్ సెంటర్‌లో 251 ఎస్సీటీపీసీఎస్ కొరకు ట్రైనింగ్ సెంటర్ మాస్ రన్నింగ్ కొరకు టెండర్లను ఆహ్వానిస్తున్నారు. ఈఎండి/ఆఫర్ సెక్యూరిటీ: రూ.2,00,000/- (రూపాయలు రెండు లక్షలు మాత్రమే), టెండరు పత్రాల అమ్మకం: 01.11.2023 నుండి 10.11.2023. టెండర్లు సమర్పించుటకు చివరి తేది:13.11.2023స.సా.5.00గం.ల వరకు. తదుపరి వివరాలకు సంప్రదించండి: మొబైల్ నెం.8712657314, 9581095369). ప్రాసెస్ ఫీజు ధర: రూ.1,000/- (రూపాయలు ఒకవెయి మాత్రమే), టెండరు పత్రాల ధర: రూ.500/- (రూపాయలు ఐదు వందలు మాత్రమే)

సం/- కమాండెంట్, 3వ బెటాలియన్ టీఎస్‌ఎస్‌పి, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా.

DIPR R.O.No.2097-DP/CL/ADVT/1/2023-24, Dt:28.10.2023

కాంగ్రెస్ పార్టీకి నాగం జనార్ధన్ రెడ్డి రాజీనామా

- ప్రగతిభవన్‌లో సీఎంతో భేటీ
- స్వాగతించిన మంత్రులు కేటీఆర్,హరీశ్‌రావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పారు. నాగర్‌కర్నూల్ టికెట్‌ను కేటాయించకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్న ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం ఈమేరకు తన ఆరుపేజీల సుదర్ఘీ రాజీనామా లేఖను ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు పంపించారు. ఇదిలావుండగా ఆయన బీఆర్‌ఎస్‌లో చేరబోతున్నారు. ఆదివారం నాగం నివాసానికి మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు వెళ్లి ఆయన రాకను స్వాగతించారు. సీఎం కేసీఆర్‌ను కలిసిన తర్వాత ఆయన పార్టీలో చేరనున్నారు. ఆయన భవిష్యత్తుకు భరోసా ఉంటుందని మంత్రి కేటీఆర్ నాగం కుటుంబానికి హామీ ఇచ్చారు. అనంతరం నాగం జనార్ధన్‌రెడ్డి ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో జరగనున్న మహబూబ్‌నగర్‌లో జరగనున్న బహిరంగసభలో ఆయన బీఆర్‌ఎస్ కండువా కప్పుకోనున్నారు. ఇదిలా ఉండగా ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్సీ కూచుకుళ్ల దమోదర్ రెడ్డి కుమారుడు రాజేశ్ రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం టికెట్ కేటాయించింది. ఈ పరిణామంతో నాగం తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఏండ్లపాటు పార్టీ కోసం కష్టపడినవారి కోసం కాకుండా పారాచూట్ నేతలకు టికెట్లు ఇస్తున్నారని నాగం జనార్ధన్ రెడ్డి విమర్శించారు.



కాగా కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టు లభించని మరో మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి కూడా సీఎం కేసీఆర్‌ను కలిశారు. మర్యాదపూర్వక భేటీ అని ఆయన చెప్పారు.బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, బీఆర్‌ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో ఆదివారంనాడాయన్ని భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు గులాబీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎర్ర శేఖర్ చేరికతో పాలమూరులో బీఆర్‌ఎస్ మరింత బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పారు. ఎర్ర శేఖర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తాననీ, ఉద్యమ కాలంనుంచీ తనకు ఆయనతో సాన్నిహిత్యం ఉందని అన్నారు.

గాజా మరణాల సంఖ్య 8 వేలకుపైనే..



న్యూయార్క్: ఇజ్రాయిల్ సైనిక చర్యతో గాజాలో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని జాతీయ, అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఇక్కడ మృతుల సంఖ్య 8 వేలు దాటింది. 20 వేల మందికి పైగా గాయపడ్డారు. అయితే రికార్డులకెక్కని మరణాలు భారీగానే ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ఇజ్రాయెల్ దురాక్రమణ ఈ ప్రాంతంలోని పాలస్తీనియన్ల జీవితాలపై వినాశనం కొనసాగిస్తున్నదని సామాజికవేత్తలు, కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇజ్రాయెల్ సైనిక చర్యను ముమ్మరం చేయడంతో శుక్రవారం ఆగిపోయిన గాజాలోని కొన్ని ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను ఆదివారం పునరుద్ధరించినట్టు ఇంటర్నెట్ ట్రాకర్ నెట్‌బ్లాక్స్ తెలిపింది. ఐక్యరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ సైతం గాజాలో పరిస్థితిపై ఆందోళన వెలిబుచ్చారు. గాజాలో పరిస్థితి గంటకు మరింత నిరాశాజనకంగా మారుతున్నదన్నారు. "గాజాలో పరిస్థితి గంట గంటకు మరింత నిరాశాజనకంగా మారుతున్నది. ఇజ్రాయెల్ తన సైనిక కార్యకలాపాలను తీవ్రతరం చేసిందని నేను చింతిస్తున్నాను" అని నేపాల్‌లోని ఖాట్మండులో మాట్లాడుతూ ఆయన అన్నారు.

గెలవలేకే...బీసీ రాగం

- బీజేపీపై బండా ప్రకాశ్ సెటైర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వచ్చే ఎన్నికల్లో గెలవలేమనే బీజేపీ బీసీ రాగం అందుకుందని శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ అన్నారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేని బీజేపీ ఈ కొత్తరాగం అందుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీసీ వ్యతిరేకమని చెప్పారు. ఆదివారంనాడాయన బీఆర్‌ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. బీసీ జనగణనచేసి, వారి వాటా వారికి ఇవ్వాలని కోర్టులు చెప్పినా, కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చాక బీజేపీ బీసీలకు ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు.

వైఫల్యాలు ఒప్పకున్నారు..థ్యాంక్స్

కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే వ్యాఖ్యలపై మంత్రి కేటీఆర్

- 'ఎక్స్'లో పోస్ట్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కర్నాటకలో ఆ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను స్వయంగా అక్కడి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఒప్పుకున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారకరామారావు 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. డీకేను ఉద్దేశించి సుదీర్ఘ లేఖను ఆయన పోస్ట్ చేశారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే, అంధకారమేనని కర్నాటక దుస్థితిని చూసి తెలంగాణ ప్రజలందరికీ అర్థమైపోయిందని ఎద్దేవా చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆ పోస్టులో ఏకరువు పెట్టారు. తెలంగాణ గడ్డ చైతన్యానికి అడ్డా అనీ, ఇక్కడ కాంగ్రెస్ రాజకీయాలు చెల్లవని పేర్కొన్నారు.

గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- అన్ని పార్టీలు తమ మ్యానిఫెస్టోలో స్పష్టతనివ్వాలి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో 60 వేల మంది దాకా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్, మల్టీపర్పస్ విధానంలో పనిచేస్తున్నారనీ, వారి సమస్యలు పరిష్కరించేందుకు ఏంచేస్తాయో అన్ని పార్టీలూ స్పష్టంగా చెప్పాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. తాము సూచించిన అంశాలను అన్ని పార్టీలూ తమ మ్యానిఫెస్టోల్లో పొందుపర్చాలని కోరింది. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు వినతిపత్రాలను అందజేసింది. ఈ కార్యక్రమాల్లో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య రాష్ట్ర అధ్యక్షులు గ్యారపాండు, రాష్ట్ర నాయకులు పి.గణపతిరెడ్డి, పి.సుధాకర్, పి.యాదమ్మ, పి.వినోద్‌కుమార్, టి.మహేశ్, వెంకటేశ్‌గౌడ్, మల్లేశ్, బి.అప్పిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఫారం-జి
మంజీరా కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ కొరకు ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానం
హైదరాబాద్ వద్ద నివాసిత, కమర్షియల్ మరియు రిటైల్ స్పేస్ యొక్క డెవలప్‌మెంట్ మరియు అమ్మకంలో ఆపరేటింగ్
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 36ఎ(1) క్రింద)

	సంబంధిత వివరాలు	
1	కార్పొరేట్ డెటార్ పేరు PAN/ CIN/ LLP నెం.తోసహా	మంజీరా కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ L45200TG1987PLC007228
2	రిజిష్టర్డు ఆఫీసు చిరునామా	711, మంజీరా ట్రినిటీ కార్పొరేట్, మంజీరా మాల్ ప్రక్కన, జెఎన్‌టియు-హైటెక్ సిటీ రోడ్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072
3	వెబ్‌సైట్ యొక్క యూఆర్‌ఎల్	https://manjeera.com/
4	స్థిర ఆస్తులు మెజారిటీ ఉన్న స్థలం వివరాలు	హైదరాబాద్, తెలంగాణ
5	ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల ఇన్‌స్టాల్‌చేసిన సామర్థ్యం	ఏ) నివాసిత ప్రాజెక్ట్స్ (వివిధ దశల్లో ఉమ్మడి అభివృద్ధి ఒప్పందాల క్రింద డెవలపర్‌గా)-విజయవాడ& ఒంగోలు, ఆంధ్రప్రదేశ్; మరియు బెంగళూరు, కర్నాటక. (బి) ఇపిసి కాంట్రాక్టులు (వివిధ దశల్లో కొనసాగుతున్నాయి)-రంగారెడ్డి జిల్లా, తెలంగాణ; రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్; మరియు జార్సుగూడ, ఒడిశా. (సి) కేరళ వద్ద విండ్‌మాల్
6	గత చివరి సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం& విలువ	ఆ.సం.2022-23 కొరకు టర్నోవర్-రూ.3813.46 లక్షలు
7	ఉద్యోగులు/ కార్మికుల సంఖ్య	కార్పొరేట్ డెటార్ అందించిన శాలరీ షీట్ ప్రకారం, 54 మంది ఉద్యోగులు కార్పొరేట్ డెటార్ యొక్క పేరోల్ క్రింద ఉన్నారు
8	రెండు సంవత్సరాల చివరిగా అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికలు(షెడ్యూళ్లతో)సహా మరిన్ని వివరాలు, రుణదాతల జాబితా, ప్రక్రియ యొక్క తదుపరి ఈవెంట్లకు సంబంధిత తేది ఇక్కడ లభించును	913, కార్పొరేట్ అనెక్స్, సోనవాలా లేన్, ఉద్యోగ్ భవన్ దగ్గర, గోరెగామ్ ఈస్ట్, ముంబయి-400063, మహారాష్ట్ర cirp.mcl@gmail.com, bk@bhamaconsulting.com https://www.manjeera.com/
9	కోడ్‌లోని సెక్షన్ 25(2) (హెచ్) క్రింద రిజొల్యూషన్ దరఖాస్తులకు అర్హత ఇక్కడ లభించును	913, కార్పొరేట్ అనెక్స్, సోనవాలా లేన్, ఉద్యోగ్ భవన్ దగ్గర, గోరెగామ్ ఈస్ట్, ముంబయి-400063, మహారాష్ట్ర cirp.mcl@gmail.com, bk@bhamaconsulting.com
10	ఆసక్తి వ్యక్తీకరణకు స్వీకరణకు చివరి తేది	14 నవంబర్, 2023 (ఒరిజినల్లీ 22 అక్టోబర్, 2023)
11	నిర్ణీత రిజొల్యూషన్ దరఖాస్తుదారుల ప్రొవిజనల్ జాబితా జారీ తేది	19 నవంబర్, 2023 (ఒరిజినల్లీ 1 నవంబర్, 2023)
12	ప్రొవిజనల్ లిస్ట్ అభ్యంతరాలను సమర్పించుటకు చివరి తేది	24 నవంబర్, 2023 (ఒరిజినల్లీ 6 నవంబర్, 2023)
13	నిర్ణీత రిజొల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేది	04 డిసెంబర్, 2023 (ఒరిజినల్లీ 16 నవంబర్, 2023)
14	నిర్ణీత రిజొల్యూషన్ దరఖాస్తుదారులకు రిజొల్యూషన్ ప్లాన్ కొరకు ఇన్ఫర్మేషన్ మెమోరండం, ఎవల్యూషన్ మ్యాట్రిక్స్ రియు అభ్యర్థన జారీ తేది	09 డిసెంబర్, 2023 (ఒరిజినల్లీ 21 నవంబర్, 2023)
15	రిజొల్యూషన్ ప్లాన్స్ సమర్పించుటకు చివరి తేది	08 జనవరి, 2024 (ఒరిజినల్లీ 21 డిసెంబర్, 2023)
16	ఇ.ఓ.ఐ సమర్పించుటకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి	cirp.mcl@gmail.com

సం/- బీరేంద్ర కుమార్ అగర్వాల్
IBBI/IPA-001/IP-P00564/2017-18/11040
మంజీరా కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ తరఫున, రిజొల్యూషన్ ప్రొఫెషనల్
తేది: 30-10-2023
ప్రదేశం: హైదరాబాద్

ఫారం-జి
మంజీరా రిటైల్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానం
హైదరాబాద్ వద్ద నివాసిత, కమర్షియల్ మరియు రిటైల్ స్పేస్ యొక్క డెవలప్‌మెంట్ మరియు అమ్మకంలో ఆపరేటింగ్
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 36ఎ(1) క్రింద)

	సంబంధిత వివరాలు	
1	కార్పొరేట్ డెటార్ పేరు PAN/ CIN/ LLP నెం.తోసహా	మంజీరా రిటైల్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ U72200TG2000PTC033700
2	రిజిష్టర్డు ఆఫీసు చిరునామా	711, మంజీరా ట్రినిటీ కార్పొరేట్, మంజీరా మాల్ ప్రక్కన, జెఎన్‌టియు-హైటెక్ సిటీ రోడ్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072
3	వెబ్‌సైట్ యొక్క యూఆర్‌ఎల్	https://manjeera.com/
4	స్థిర ఆస్తులు మెజారిటీ ఉన్న స్థలం వివరాలు	హైదరాబాద్, తెలంగాణ
5	ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల ఇన్‌స్టాల్‌చేసిన సామర్థ్యం	హైదరాబాద్, తెలంగాణ వద్ద కమర్షియల్ కాంప్లెక్స్ కోసం మాల్ మరియు కమర్షియల్ స్పేస్‌ల లీజింగ్; మరియు ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీసులు
6	గత చివరి సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం& విలువ	ఆ.సం.2022-23 కొరకు టర్నోవర్-రూ.4906.52 లక్షలు
7	ఉద్యోగులు/ కార్మికుల సంఖ్య	కార్పొరేట్ డెటార్ అందించిన శాలరీ షీట్ ప్రకారం, 31 మంది ఉద్యోగులు కార్పొరేట్ డెటార్ యొక్క పేరోల్ క్రింద ఉన్నారు
8	రెండు సంవత్సరాల చివరిగా అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికలు(షెడ్యూళ్లతో)సహా మరిన్ని వివరాలు, రుణదాతల జాబితా, ప్రక్రియ యొక్క తదుపరి ఈవెంట్లకు సంబంధిత తేది ఇక్కడ లభించును	913, కార్పొరేట్ అనెక్స్, సోనవాలా లేన్, ఉద్యోగ్ భవన్ దగ్గర, గోరెగామ్ ఈస్ట్, ముంబయి-400063, మహారాష్ట్ర. cirp.mrhpl@gmail.com, bk@bhamaconsulting.com , https://www.manjeera.com/
9	కోడ్‌లోని సెక్షన్ 25(2) (హెచ్) క్రింద రిజొల్యూషన్ దరఖాస్తులకు అర్హత ఇక్కడ లభించును	913, కార్పొరేట్ అనెక్స్, సోనవాలా లేన్, ఉద్యోగ్ భవన్ దగ్గర, గోరెగామ్ ఈస్ట్, ముంబయి-400063, మహారాష్ట్ర. cirp.mrhpl@gmail.com, bk@bhamaconsulting.com
10	ఆసక్తి వ్యక్తీకరణకు స్వీకరణకు చివరి తేది	14 నవంబర్, 2023 (ఒరిజినల్లీ 22 అక్టోబర్, 2023)
11	నిర్ణీత రిజొల్యూషన్ దరఖాస్తుదారుల ప్రొవిజనల్ జాబితా జారీ తేది	19 నవంబర్, 2023 (ఒరిజినల్లీ 1 నవంబర్, 2023)
12	ప్రొవిజనల్ లిస్ట్ అభ్యంతరాలను సమర్పించుటకు చివరి తేది	24 నవంబర్, 2023 (ఒరిజినల్లీ 6 నవంబర్, 2023)
13	నిర్ణీత రిజొల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేది	04 డిసెంబర్, 2023 (ఒరిజినల్లీ 16 నవంబర్, 2023)
14	నిర్ణీత రిజొల్యూషన్ దరఖాస్తుదారులకు రిజొల్యూషన్ ప్లాన్ కొరకు ఇన్ఫర్మేషన్ మెమోరండం, ఎవల్యూషన్ మ్యాట్రిక్స్ రియు అభ్యర్థన జారీ తేది	09 డిసెంబర్, 2023 (ఒరిజినల్లీ 21 నవంబర్, 2023)
15	రిజొల్యూషన్ ప్లాన్స్ సమర్పించుటకు చివరి తేది	08 జనవరి, 2024 (ఒరిజినల్లీ 21 డిసెంబర్, 2023)
16	ఇ.ఓ.ఐ సమర్పించుటకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి	cirp.mrhpl@gmail.com

సం/- బీరేంద్ర కుమార్ అగర్వాల్
IBBI/IPA-001/IP-P00564/2017-18/11040
మంజీరా రిటైల్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున
తేది: 30-10-2023
ప్రదేశం: హైదరాబాద్





వ్యవసాయ కూలీగా...

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్‌లోని వరి పొలంలో వ్యవసాయ కార్మికులతో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ.

మధ్యప్రదేశ్ బరిలోకి

మాజీ సీఎంల బంధువులు


కాంగ్రెస్, బీజేపీ నుంచి పది మంది.. ఓటరన్న చేతిలో భవితవ్యం



భోపాల్ : యాక్టర్లు తమ బిడ్డల్ని నటులుగా తెరపైకి తీసుకుని రావటానికి ప్రయత్నిస్తుంటారు. అలాగే ఆయా రంగాల్లో ఉన్న వారు కూడా ఇదే ఫార్ములాను అనుసరిస్తుంటారు. ఇక రాజకీయ నాయకులు కూడా తాము అధికారంలో ఉన్నా..లేకపోయినా అధిష్టానంపై ఒత్తిడి తెచ్చి మరీ సీట్లు తెచ్చుకుంటారు. అయితే వారి భవితవ్యం ఓటరన్న చేతుల్లో ఉంటోంది. కాగా ఈసారి మధ్యప్రదేశ్ ఎన్నికల పోరులో 10 మంది మాజీ ముఖ్యమంత్రుల బంధువులు కూడా పోటీ చేస్తున్నారు. ఈ సారి కాంగ్రెస్, బీజేపీ పార్టీల జాబితాల్లో కొన్ని ఆశ్చర్యకరమైన పేర్లు ఉన్నాయి. ఈ ఎన్నికల్లో ఇరు పార్టీలకు చెందిన పది మంది మాజీ ముఖ్యమంత్రుల బంధువులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఈ 10 మంది అభ్యర్థుల్లో ఐదుగురు మాజీ ముఖ్యమంత్రుల కుమారులు, ఇద్దరు మేనల్లుళ్లు, ఒకరు సోదరుడు, ఒకరు మనవడు, ఒకరు కోడలు. వీరిలో బీజేపీ నుంచి ఆరుగురు, కాంగ్రెస్ నుంచి నలుగురు అభ్యర్థులు ఉన్నారు.

మధ్యప్రదేశ్ ఆరో ముఖ్యమంత్రి గోవింద్ నారాయణ్ సింగ్ కుమారుడు ధ్రువ్ నారాయణ్ సింగ్, మనవడు విక్రమ్ సింగ్ బీజేపీ నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. ధ్రువ్ నారాయణ్ సింగ్ భోపాల్ సెంట్రల్ నుంచి, విక్రమ్ సింగ్ సత్నా జిల్లాలోని రాంపూర్-బాఘేలాన్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. రాష్ట్ర పదకొండవ ముఖ్యమంత్రి వీరేంద్ర కుమార్ సఖలేచా కుమారుడు ఓం ప్రకాష్ సఖలేచా నీముచ్ జిల్లా జవాద్ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ తరపున పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వంలో ఆయన క్యాబినెట్ మంత్రిగా కూడా ఉన్నారు. అదేవిధంగా, మధ్యప్రదేశ్ 12వ సీఎం సుందర్ లాల్ పట్వా మేనల్లుడు సురేంద్ర పట్వా రైసెన్ జిల్లా భోజ్‌పూర్ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ నుంచి పోటీ చేస్తున్నారు. రాష్ట్ర 22వ ముఖ్యమంత్రి ఉమాభారతి మేనల్లుడు రాహుల్ సింగ్ లోధి తికమ్‌గఢ్ జిల్లాలోని ఖర్గాపూర్ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. రాష్ట్ర 23వ ముఖ్యమంత్రి బాబు లాల్ గౌర్ కోడలు కృష్ణ గౌర్ భోపాల్‌లోని గోవింద్‌పురా అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. అదే సమయంలో, మధ్యప్రదేశ్ పదవ ముఖ్యమంత్రి కైలాష్ జోషి కుమారుడు దీపక్ జోషి కాంగ్రెస్ పార్టీ నుంచి దేవాస్ జిల్లా ఖటేగావ్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. 13వ సీఎం అర్జున్ సింగ్ కుమారుడు అజయ్ సింగ్ రాహుల్ సత్నా జిల్లాలోని చురాహత్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. రాష్ట్ర 20వ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ కుమారుడు జైవర్ధన్ సింగ్ , సోదరుడు లక్ష్మణ్ సింగ్ వరుసగా రఘోఘర్ అసెంబ్లీ స్థానం , గుణ జిల్లాలోని చచౌరా స్థానం నుండి పోటీ చేస్తున్నారు. ఈ ప్రముఖులు బరిలోకి దిగినా..వారి విజయం లేదా ఓటమి నిర్ణయం తెలియాలంటే డిసెంబర్ 3వరకు ఓపికపట్టక తప్పదు.

మధ్యప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల వేడి మొదలైంది. అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్‌లు సహా ఇతర పార్టీలు సైతం తమ ప్రచారాలను ముమ్మరం చేశాయి. మొత్తం 230 అసెంబ్లీ స్థానాలకు గానూ బీజేపీ, కాంగ్రెస్‌లు దాదాపుగా అన్ని సీట్లకూ తమ అభ్యర్థులను ప్రకటించాయి. అధికారమే పరమావధిగా ఈ రెండు పార్టీలు రాష్ట్రంలో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలను చేస్తున్నాయి. అయితే, ఒక్క స్థానానికి ఒకే పార్టీ నుంచి పలువురు అభ్యర్థులు పోటీలో ఉండటం పార్టీలకు తీవ్ర తలనొప్పులు తెస్తున్నాయి. అభ్యర్థిగా ఎవరిని ప్రకటించాలో అర్థంగాక తలలు పట్టుకుంటున్నాయి.టికెట్ దక్కిన అభ్యర్థుల సంగతి సరే కానీ.. ఆ అవకాశం లభించని క్యాండిడేట్లు మాత్రం పార్టీల ఆదేశాలను సైతం లెక్క చేయటం లేదు. రెబల్‌లుగా మారుతూ ఎలాగైనా అసెంబ్లీ బరిలో నిలిచి గెలవాలని చూస్తున్నారు. అన్ని ప్రధాన పార్టీల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తున్నది. అయితే, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో లాగే ఈ ఎన్నికల్లోనూ రెబల్ అభ్యర్థులే కీలకంగా మారనున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



గేమ్ ఛేంజర్స్

ఎంపీ ఎన్నికల్లో రెబల్ నేతలే కీలకం

- 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే స్పష్టం
- కొన్ని స్థానాల్లో తిరుగుబాటు అభ్యర్థులవిజయం
- మరికొన్ని స్థానాల్లో ఓట్ల చీలిక
- ఏ పార్టీకీ దక్కని స్పష్టమైన మెజారిటీ

ఈ సారి ఎన్నికల్లోనూ ఇదే సీన్ రిపీట్ అయ్యే అవకాశం రాజకీయ విశ్లేషకుల అంచనాలు



భోపాల్ : 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మొత్తం 109 స్థానాలను గెలుపొందగా, కాంగ్రెస్ 114 సీట్లను దక్కించుకున్నది. మొత్తం 230 అసెంబ్లీ స్థానాలు కలిగి ఉన్న మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేయటానికి కావాల్సిన సీట్ల సంఖ్య 116. దీంతో రెండు ప్రధాన పార్టీలకూ సరిపడా మెజారిటీ రాకపోవటంతో ఎవరూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయారు. అయితే, ఆ ఎన్నికల్లో బీజేపీ నుంచి ఐదుగురు, కాంగ్రెస్ నుంచి ఏడుగురు రెబల్ అభ్యర్థులుగా పోటీ చేసి విజయం సాధించారు. ఈ రెబల్ అభ్యర్థులే రాష్ట్రంలో హంగ్ ఏర్పడటానికి పరోక్ష కారణమయ్యారనీ, ప్రభుత్వ ఏర్పాటులోనూ కీలకంగా మారారని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోనూ రెబల్ అభ్యర్థులు గేమ్‌ఛేంచర్లుగా మారనున్నారని అంటున్నారు.



ఇప్పుడూ అదే భయం

ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ రెండు స్థానాలు మినహాయించి మొత్తం 228 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. అయితే, పార్టీ టికెట్ ఆశించి భంగపడిన నాయకులు మాత్రం ఎన్నికల్లో పోటీ చేయడానికి సై అంటున్నారు. అధికారంలో ఉంటూ వస్తున్న బీజేపీకి ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు రెబల్ అభ్యర్థుల పోటీ గట్టి ఎదురుదెబ్బ తాకేలా చేస్తుందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. అనేక స్థానాల్లో రెబల్ అభ్యర్థులు గెలవనప్పటికీ.. పార్టీల ఓట్లను చీల్చటం.. పరోక్షంగా అభ్యర్థుల ఓటమికి కారణమవుతున్నారని అంటున్నారు. 2018 ఎన్నికల్లో అనేక పార్టీల నుంచి అభ్యర్థులు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన సందర్భాలనూ వారు గుర్తు చేస్తున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో అధికార బీజేపీ కంటే ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌కు రెబల్ అభ్యర్థుల నుంచి బెడద ఎక్కువగా ఉన్నదని అంటున్నారు. కాంగ్రెస్ కూడా మొత్తం 230 స్థానాలకు గానూ 229 మంది అభ్యర్థులను ప్రకటించింది. అయితే, టికెట్ దక్కని వారు దాదాపు 40 కంటే ఎక్కువ స్థానాల్లో తాము రెబల్‌గా పోటీ చేయనున్నట్టు తెలిపారు.

ఆర్ఎస్ఎస్ చేతిలో

రిమోట్

ప్రజలకు మోడీ ఆర్థిక విధానాలు వివరించండి :

కేంద్ర మంత్రులకు ఆర్ఎస్ఎస్ నేతల దిశానిర్దేశం



న్యూఢిల్లీ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని మోడీ నడుపుతున్నా... రిమోట్ కంట్రోల్ ఆర్ఎస్ఎస్ చేతిలో ఉన్నదని స్పష్టమవుతోంది. ఎన్నికలు మొదలుకుని కేంద్రప్రభుత్వ తీరు తెన్నుల వరకు ఆర్ఎస్ఎస్ శాసించేదే జరుగుతోంది.కేంద్రమంత్రులు కూడా ఆర్ఎస్ఎస్ చీఫ్ ముందు మోకరిల్లక తప్పటంలేదని తాజా పరిణామాలు సైతం రుజువు చేస్తున్నాయి.

ఏం జరిగిందంటే...

ఐదు రాష్ట్రాల శాసనసభలకు, లోక్‌సభకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నరేంద్ర మోడీ ప్రభుత్వంలోని కీలక మంత్రులతో ఆర్ఎస్ఎస్ ఓ సమావేశాన్ని నిర్వహించింది. ఆర్థిక, ఇతర రంగాలలో మోడీ అవలంబిస్తున్న విధానాలను గురించి ఓటర్లకు ఏ విధంగా వివరించాలన్న విషయంపై చర్చించింది. రెండు రోజుల క్రితం సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశానికి హోం మంత్రి అమిత్ షా, కార్మిక మంత్రి భూపేందర్ యాదవ్, వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు హాజరయ్యారు. ఆర్ఎస్ఎస్ నేతలు, బీజేపీ మంత్రుల మధ్య జరిగిన సమావేశంలో వివిధ మంత్రిత్వ శాఖల పనితీరుపై సవివరంగా చర్చించారని బీజేపీ నేత ఒకరు తెలిపారు. అయితే ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ దసరా పండుగ సందర్భంగా ప్రసంగిస్తూ 'స్వదేశీ'పై మాట్లాడిన నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకున్నదని ఆయన చెప్పారు.

భగవత్ తన ప్రసంగంలో స్వావలంబన గురించి ప్రస్తావించారు. 'స్వదేశీ' పైనే ఆధారపడాలని, అనవసర వ్యయాన్ని ఆపేయాలని ఆయన సూచించారు. దేశంలో ఉద్యోగావకాశాలను పెంచాలని, దేశంలోని పెట్టుబడులను దేశంలోనే ఉపయోగించాలని, వాటిని దేశ ప్రయోజనాల కోసమే వినియోగించాలని ఉద్బోధించారు. కాగా మోడీ ప్రభుత్వ ఆర్థిక విధానాలకు సంబంధించిన సమాచారాన్ని క్షేత్ర స్థాయికి తీసికెళ్లే విషయంపై సమావేశంలో చర్చించారని బీజేపీ నాయకుడు చెప్పారు. 'ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు బాగా తెలుసు. అవి బాగానే అమలవుతున్నాయి. అయితే మోడీ హయాంలో దేశం సాధించిన ఆర్థికాభివృద్ధిపై మరింత దృష్టి పెట్టి దానిని ప్రజలకు వివరించాల్సి ఉంది' అని తెలిపారు.

ముఖ్యంగా కోవిడ్ తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థను మోడీ ఏ విధంగా గాడిలో పెట్టారో ఓటర్లకు తెలియజేయాలని మంత్రులకు ఆర్ఎస్ఎస్ నేతలు సూచించారు. సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రులు మోడీ ప్రభుత్వ విధానాలను గురించి ఆర్ఎస్ఎస్ నేతలకు వివరించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను లబ్దిదారుల చెంతకు చేర్చేందుకు తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు. సంఘ్ అనుబంధ సంస్థలైన భారతీయ మజ్దూర్ సంఘ్, స్వదేశీ జాగరణ్ మంచ్, లఘు ఉద్యోగ్ భారతి నాయకులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఛత్తీస్‌గఢ్ బీజేపీ అభ్యర్థుల్లో

నేరచరితులు



రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్ శాసనసభ తొలి దశ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 223 మంది అభ్యర్థుల్లో 26 మందిపై క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయి. వీరిలో 16 మందిపై అత్యంత తీవ్రమైన కేసులు నడుస్తున్నాయి. మొదటి విడత ఎన్నికల్లో పోటీ చేస్తున్న నేరచరితుల్లో అత్యధికంగా ఐదుగురు బీజేపీకి చెందిన వారు కాగా అధికార కాంగ్రెస్‌కు చెందిన వారు ఇద్దరు, అమ్‌ఆద్మీ పార్టీకి చెందిన నలుగురు, జనతా కాంగ్రెస్ ఛత్తీస్‌గఢ్ (జే)కి చెందిన ముగ్గురు ఉన్నారు. మొదటి విడతలో 20 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. వీటిలో ఐదు స్థానాల్లో ముగ్గురు, అంతకంటే ఎక్కువ మంది నేరచరితులు పోటీ పడుతున్నారు. బీజేపీ అభ్యర్థుల్లో విజయ్ శర్మ (కవర్ధా స్థానం), విక్రాంత్ సింగ్ (ఖైరాఘర్), వినాయక్ గోయల్ (చిత్రకోట్-ఎస్టీ), అస్‌హరమ్ నేతమ్ (కన్‌కర్-ఎస్టీ), సోయమ్ ముక్కా (సుక్మా-ఎస్టీ) తమపై క్రిమినల్ కేసులు ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్లలో తెలియజేశారు. తొలి దశ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో 46 మంది కోటీశ్వరులు. వీరిలో కాంగ్రెస్‌కు చెందిన వారు 14 మంది ఉండగా బీజేపీ, ఆప్ పార్టీలకు చెందిన వారు ముగ్గురు చొప్పున ఉన్నారు.

బీజేపీ నేత, నటుడు సురేష్ గోపి వెకిలి చేష్టలు




- మహిళా జర్నలిస్టు పట్ల అనుచిత ప్రవర్తన
- తీవ్రంగా ఖండించిన జర్నలిస్టు సంఘాలు

తిరువనంతపురం : బీజేపీ నేత, నటుడు సురేష్ గోపి ఒక మహిళా జర్నలిస్టు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. కొజికోడ్‌లో విలేకర్ల సమావేశంలో పాల్గొన్న సురేష్ గోపి, మహిళా జర్నలిస్టు అనుమతి లేకుండానే ఆమెను పదే పదే తాకాడు. సురేష్ గోపి వైకిలి చేష్టలపై మహిళా సంఘాలు, జర్నలిస్టు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. తనను అవమానించారంటూ జిల్లా ఎస్పీకి బాధిత జర్నలిస్టు ఫిర్యాదు చేశారు. కేరళలో ఇంతవరకు ఒక్క సీటు కూడా గెలవకపోవడంపై సదరు మహిళా జర్నలిస్టు గోపిని ప్రశ్నించారు. దీనికి ఆయన స్పందిస్తూ ఆమె భుజంపై పదేపదే చేయి వేస్తూ కనిపించారు. ఇందుకు సంబంధించిన వీడియో కూడా వైరల్ అవుతోంది. బాధిత మహిళా ఆయన చేయి తీసిపారేస్తున్నా ఆయన తన వెకిలిచేష్టలు ఆపలేదు. 'మమ్మల్ని ప్రయత్నించనీ తల్లీ..' అంటూ చేయి వేస్తూనేవున్నారు. సురేష్ వైఖరిని గమనించిన ఆమె గట్టిగా తోసివేసిన దృశ్యాలు వీడియోలో కనిపించాయి. ఇది మహిళలను అవమానించడమేనని కేరళ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ విమర్శించింది. మహిళా కమిషన్‌కు దీనిపై ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపింది. సదరు నేత బాడీ లాంగ్వేజ్ అసభ్యంగా, అనుచితంగా వుందని నెట్‌వర్క్ ఆఫ్ వుమెన్ ఇన్ మీడియా, ఇండియా విమర్శించింది. పని ప్రదేశాల్లో వేధింపులుగా దీన్ని చూడాలని పేర్కొంది. ఈ చర్య తీవ్రతను గమనించి రాష్ట్ర ప్రభుత్వం సరైన చర్య తీసుకోవాలని కోరింది. ఆ తర్వాత ఆమెను తన కూతురిగా భావించే అలా చేయివేశాను తప్ప మరే ఉద్దేశ్యం లేదంటూ గోపి తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో పేర్కొన్నాడు. ఆమెకు మనస్తాపం కలిగితే తాను క్షమాపణలు చెబుతానన్నాడు. ఆ తర్వాత ఆ బాధిత జర్నలిస్టు తన ఫేస్‌బుక్ పేజ్‌లో ఒక పోస్టు పెడుతూ ఇప్పటికీ కూడా తన ప్రవర్తన తప్పుగా వుందని ఆ వ్యక్తి భావించనపుడు ఆ క్షమాపణలకు కూడా అర్థం లేదని అన్నారు. సురేష్ గోపి చర్యను రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ మంత్రి ఆర్.బిందూ, ప్రతిపక్ష నేత సతీశన్, కాంగ్రెస్ నేత మురళీధరన్, సీపీఐ(ఎం) ఎంపీ రహీమ్ బీజేపీ నేత తీవ్రంగా ఖండించారు.

సముద్రతీరంపై అదానీ పాగా

2001లో అదానీ గ్రూప్ చేతిలో ఒకే ఒక ఓడరేవు ఉండేది. ఇప్పుడో...!? దేశంలోనే అతి పెద్ద ప్రైవేటు ఆపరేటర్‌గా ఎదిగింది. అదానీ చేతిలో ప్రస్తుతం 14 ఓడరేవులు, టెర్మినల్స్ ఉన్నాయి. దేశంలోని ఓడరేవుల ద్వారా జరుగుతున్న సరకు రవాణాలో నాలుగో వంతు ఆ సంస్థే నిర్వహిస్తోంది. గడచిన పది సంవత్సరాల్లో అదానీ చేతికి ఆరు ఓడరేవులు వచ్చాయి. ఈ పరిణామం ప్రభుత్వంలోని ఓ వర్గంలో ఆందోళన కలిగిస్తోంది. నిజమే... దేశంలో 5,422 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. సగటును ప్రతి 500 కిలోమీటర్లకూ అదానీ ఉనికి కన్పిస్తోంది. ఓడరేవుల రంగంలో అదానీ వ్యాపార సామ్రాజ్యం విస్తరించడం వెనుక కేంద్రంలోని మోడీ ప్రభుత్వ అండదండలు పుష్కలంగా ఉండడమే కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



సమస్యలు తప్పవని నిపుణుల హెచ్చరిక

- ఓడరేవుల వ్యాపారాన్ని విస్తరిస్తున్న అదానీ గ్రూప్
- ఒక్కో పోర్టును చేజిక్కించుకుంటూ ముందుకు
- పుష్కలంగా లభిస్తున్న మోడీ ప్రభుత్వ అండదండలు
- పడిపోతున్న ప్రభుత్వ వాటా

న్యూఢిల్లీ : గడచిన పది సంవత్సరాల్లో అదానీ ఓడరేవులు జరిపిన సరకు రవాణా సుమారు నాలుగు రెట్లు పెరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో అదానీ గ్రూప్ నిర్వహిస్తున్న ఓడరేవుల ద్వారా 337 మిలియన్ టన్నుల సరకు రవాణా అయింది. దేశంలో జరుగుతున్న సరకు రవాణాలో ఏటా 4శాతం వృద్ధి కన్పిస్తుంటే అదానీ గ్రూప్ ఓడరేవుల ద్వారా జరుగుతున్న సరకు రవాణాలో 14శాతం వృద్ధి కన్పించడం విశేషం. మొత్తం సరకు రవాణాలో అదానీ గ్రూప్ మార్కెట్ వాటా 2013లో 9శాతంగా ఉండగా అది ఈ సంవత్సరంలో 24శాతానికి చేరింది. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోని ఓడరేవుల నుండి జరుగుతున్న సరకు రవాణా 58.5శాతం నుండి 54.5శాతానికి పడిపోయింది.

కేంద్ర ప్రభుత్వ నియంత్రణ లేని ఓడరేవుల్లో అదానీ మార్కెట్ వాటా ఇప్పటికే 50శాతం దాటిపోయింది.

ఓడరేవుల రంగంలో అదానీ గ్రూప్ మార్కెట్ వాటా గడచిన పది సంవత్సరాల్లో భారీగా పెరగ్గా కేంద్ర ప్రభుత్వ అధీనంలోని ఓడరేవులు కూనారిల్లిపోయాయి. వాటి సరకు రవాణా వాటా పడిపోయింది. ఇది చాలా ఆందోళన కలిగించే విషయమని కేంద్ర ఆర్థిక శాఖకు చెందిన ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

37శాతం ఆ గ్రూపుదే

అదానీ గ్రూప్ జరుపుతున్న సరకు రవాణాను 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక విశ్లేషించింది. గత పది సంవత్సరాల్లో దేశంలో 337 మిలియన్ టన్నుల సరకు రవాణా జరగ్గా అందులో అదానీ గ్రూప్ ఓడరేవుల ద్వారా 123.7 మిలియన్ టన్నులు...అంటే 37శాతం సరకు రవాణా అయింది. అదానీ ఓడరేవుకు నౌకలు సరకుతో వచ్చి వెళ్లేందుకు 0.7 రోజులు చాలు. అదే ప్రభుత్వ ఓడరేవులైతే రెండు రోజులు పడుతోంది.

ఇతర రంగాలలోనూ...

ఓడరేవుల రంగంలోనే కాదు ఇతర రంగాల్లో సైతం అదానీ గ్రూప్ దూసుకుపోతోంది. దేశంలో విమానాశ్రయాలను నిర్వహించే అతి పెద్ద ప్రైవేటు రంగ సంస్థ కూడా అదే. ప్రస్తుతం దీని అజమాయిషీలో ఎనిమిది విమానాశ్రయాలు నడుస్తున్నాయి. ఇక దేశంలో అతి పెద్ద సిమెంట్ ఉత్పత్తిదారు, ప్రయివేటు రంగంలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తిదారు కూడా అదానీ గ్రూపే.

ఏం జరుగుతుంది?

సరకు రవాణాలో అదానీ గ్రూప్ ఆధిపత్యం పెరుగుతుండడంతో షిప్పింగ్ కంపెనీలకు బేరసారాలు జరిపే అవకాశం లేకుండా పోవచ్చు. పోటీ తక్కువగా ఉండడంతో గుత్తాధిపత్యానికి అవకాశం ఉంటుంది. కొత్తగా వచ్చిన లేదా చిన్న చిన్న కంపెనీలకు ఆటంకాలు ఎదురవుతాయి. సరకు రవాణాదారులు అదానీ ఓడరేవుల పైనే ఎక్కువగా ఆధారపడాల్సి వస్తుంది. అదానీ గ్రూప్ తన స్థానాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదం కూడా ఉంది.



వ్యాపార సామ్రాజ్య విస్తరణ

పది సంవత్సరాల క్రితం అదానీ ఓడరేవుల ద్వారా 91 మిలియన్ టన్నుల సరకు రవాణా జరిగింది. అంటే దేశంలో అన్ని ఓడరేవుల ద్వారా జరిగిన సరకు రవాణాలో కేవలం 10శాతం అన్న మాట. ప్రస్తుత సంవత్సరంలో అదానీ నడుపుతున్న ముద్రా ఓడరేవు ద్వారానే 155 మిలియన్ టన్నుల సరకు రవాణా జరిగింది. ప్రభుత్వ రంగంలోని 12 ఓడరేవుల్లో ఏ ఒక్క ఓడరేవు నుండి కూడా ఈ స్థాయిలో సరకు రవాణా కాలేదు.

ప్రభుత్వ అజమాయిషీలో లేని ఓడరేవుల్లో అదానీ గ్రూపుదే పైచేయి. ఓడరేవులతో పాటు ఏపీసెజ్ మూడు ప్రధాన పోర్టుల్లో టెర్మినల్స్‌ను నిర్వహిస్తోంది. కోవిడ్ సమయంలో సైతం అదానీ ఓడరేవుల్లో వ్యాపారం బాగానే సాగింది.

ఏపీసెజ్ సంస్థ అనేక ఓడరేవులను చేజిక్కించుకుంటూ వ్యాపారాన్ని విస్తరిస్తోంది. ఒడిశాలోని ధమ్రా, తమిళనాడులోని కట్టుపల్లి, ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణపట్నం, గంగవరం, మహారాష్ట్రలోని దిఘీ ఓడరేవులు అదానీ గ్రూప్ చేతుల్లోకి వెళ్లాయి.

అదానీ గ్రూప్ ప్రాబల్యం పెరుగుతుండడంపై కాంపిటీటివ్ కమిషన్ ఆఫ్ ఇండియా మాజీ ఛైర్‌పర్సన్ ఆందోళన వ్యక్తం చేశారు. 'ఇప్పుడు అంతా బాగానే ఉండవచ్చు. కానీ ఐదు, పది సంవత్సరాల తర్వాత సమస్యలు మొదలవుతాయి. దీనిపై ప్రభుత్వం, సీసీఐ దృష్టి సారించాల్సిన అవసరం ఉంది' అని ఆయన అన్నారు.

గట్టిచేతల మనిషి వట్టికోట

సామాన్యుడు అసమాన్యుడైతే అతనో సామాజిక దర్పణమవుతాడు. నిరంతర చలనానికి ప్రేరకమవుతాడు. ప్రజల మనిషి అవుతాడు. పర్యాయపదంగా చెప్పాలంటే కమ్యూనిస్టు అవుతాడు. ఓ వ్యక్తి కోరుకుంటే ఏమైనా కావచ్చు కానీ, ప్రజల మనిషి కావటం అంత సులభంకాదు. ప్రజల మనిషి కావడం అంటే సమాజ సర్వతోముఖ వికాసాన్ని కలగనేవాడై ఉండాలి. సమాజం, నేను వేరుకాదన్న భావన కలిగి తనకు తాను ఇష్టమై, తనను తాను సమాజానికి అర్పించుకోగలిగేవాడై ఉండాలి. అప్పుడు మాత్రమే అతను ప్రజల మనిషి కాగలుగుతాడు. ప్రస్తుతం మన సమాజంలో కుల, మత, ప్రాంత, లింగ సంబంధమైన వివక్షత, అసహనం, హింస ధోరణుల్ని ప్రేరేపిస్తూ పనిచేసే వాళ్లు కూడా, మేం ప్రజల కోసం పనిచేస్తున్నామంటూ తమకు తాము కితాబులిచ్చుకుంటున్నారు. అందుకే ప్రజలు అంటే ఎవరు? ప్రజలకోసం పనిచేయడం అంటే ఏమిటి? అనేది మనం తర్కించుకోవలసిన సందర్భంలో మన తెలంగాణ నేలమీద మనగలిగిన ప్రజల మనిషి 'వట్టికోట ఆళ్వారుస్వామి' మనకు గుర్తుకొస్తాడు

తెలంగాణ నేల మీద ప్రజల కోసం జీవించి, ప్రజల కోసం ప్రాణం విడిచిన త్యాగజీవులకు లెక్కేలేదు. కానీ వట్టికోట ఆళ్వారుస్వామిలాగా జీవించిన వాళ్లు మాత్రం బహు అరుదు. త్యాగాలు ఘనమైనవే. కానీ త్యాగాలు చేసే ముందు, వాటి ఫలాలను అందిపుచ్చుకునే చైతన్యం ప్రజల్లో కల్పించాలన్న అవగాహన ఉండాలి. అందుకు ఆయా స్థాయిలలో అవసరమైన పాత్రను పోషించగలగాలి. అంతేకానీ నేను కవిగానో, ఆదేశాలిచ్చే నాయకుడుగానో ఉంటాననుకోవడం, చరిత్రలో చోటుకోసం ఏదో ఒక ఉన్నతమైన స్థానాన్ని వెతుక్కుని అక్కడ పాదుకుపోయి, చేసే ప్రతిపనిలో కీర్తిని వెతుక్కుంటూ తనకు తాను సామాజికోద్ధారకుడుగా భావించుకోవడం సరిపోదు. ఈ విషయాన్ని బాగా అర్థం చేసుకున్నవాడే వట్టికోట అళ్వార్‌స్వామి. అందుకే తాను ఎక్కడో ఓ చోట కార్యకర్తగానో నాయకుడిగానో ఉండిపోలేదు. ఒక్కోసారి ఒక్కోచోట, ఒక్కో సందర్భంలో ఒక్కోపాత్రలో అది చిన్నదా పెద్దదా అని ఆలోచించకుండా చేసే ప్రతిపనిలో బాధ్యతతో, సందర్భాన్ని బట్టి కార్యకర్తగా, నాయకుడుగా, రచయితగా, ప్రచారకుడుగా, వ్యూహకర్తగా, సమన్వయకర్తగా, పాత్రికేయుడుగా అటు సాహిత్య రంగంలోనూ, ఇటు రాజకీయ రంగంలో తన అవసరం ఎక్కడ ఎలా ఉంటే అక్కడ అలా పాత్రోచిత కర్తవ్యాన్ని నిర్వర్తించాడు.

ఒడిదుడుకుల బాల్యం : ఓవైపు ప్రపంచ యుద్ధాలు, మరోవైపు స్వాతంత్య్ర పోరాటం, సాయుధ పోరాటం ఉధృతంగా సాగుతున్న రోజులలో పుట్టి పెరిగి, కాలానుగుణ్యమైన చర్యలకు స్పందిస్తూ పెరిగినవాడు ఆళ్వార్. 1915, నవంబర్ 1న నకిరేకల్ దగ్గర చెరువు మాదారం గ్రామంలో రామచంద్ర రావు, సింహాద్రమ్మలకు జన్మించినాడు. అతని పదకొండవయేటనే తండ్రిని కోల్పోవడంతో పొట్టపోసుకోవడం కోసం సూర్యాపేట, నకిరేకల్, కందిబండల్లోని ఇళ్లల్లో వంటపనులు చేసుకుంటూ గడిపాడు. ఆ విధంగా సీతారామారావు పంతులుకు వంటచేసి పెడుతూ చదువుకోవడం ప్రారంభించాడు. అనంతరం విజయవాడలో హోటల్ సర్వర్‌గా పనిచేశాడు. సురవరం ప్రతాపరెడ్డి, కాళోజి నారాయణరావులా వట్టికోటకు చాలా విషయాల్లో సారూప్యత ఉన్నా, వారిలాగా అతని జీవితం వడ్డించిన విస్తరి కాదు. బాల్యం నుండి అనేక కష్టాలకోర్చి మండేకొలిమిలో గుండె దిటవు చేసుకుంటూ పెరిగిన గట్టి చేతల మనిషి.

సాహిత్య జీవితం : సూర్యాపేటలోని గ్రంథాలయంలో పనిచేస్తూ స్వయంకృషితో తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్ని నేర్చుకోవడం వల్ల తర్వాతి కాలంలో సాహితీ, సామాజిక, రాజకీయ రంగాల్లోనూ అతని ఆలోచనల విస్తృతి పెరిగి తెలుగు నేల నేలంతా విస్తరించాడు. 1933లో విజయవాడ నుంచి హైదరాబాద్ వచ్చి గోల్కొండ పత్రికలో ప్రూఫ్‌రీడర్‌గా పనిచేశాడు. ఆ సమయంలో బూర్గుల రామకృష్ణారావు, మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డితో పరిచయం, చర్చాగోష్టులు సాహితి రంగం వైపు మళ్ళించినాయి. ప్రూఫ్‌రీడర్ నుంచి పాత్రికేయునిగా, సంపాదకుడిగా, ప్రచురణ కర్తగా, కథా, నవలా రచయితగా, గోల్కొండ, స్రవంతి, ఆంధ్రకేసరి, గుమస్తా, మీర్జాన్ లాంటి పత్రికల్లో రచనలుచేస్తూ బహుముఖ ప్రజ్ఞాపాటవాలను కనబరిచారు.

కనువిప్పు నాటికతో పాటు, 'జైలు లోపల' అనే కథా సంకలనం వేశాడు. ఇందులో తోటి ఖైదీల జీవితాలను చిత్రించాడు. అంతేకాక సమాజంలో పడిపోతున్న విలువల్ని, ప్రశ్నిస్తూ విశాఖపట్నం నుండి వెలుపడే తెలుగు విద్యార్థి పత్రికలో (1956-57) రామప్ప (తోటి ఖైదీ) రభస శీర్షికతో వ్యంగ్య రచనలు చేశాడు.

ప్రధానంగా 1935 తర్వాత పరిస్థితులకు ఆయన రాసిన 'ప్రజల మనిషి' నవల తెలంగాణ సామాజిక జీవితానికి దర్పణంగా నిలుస్తుంది. అత్యంత దుర్మార్గంగా ఉన్న నిజాం పాలన, భూస్వాముల ఆకృత్యాల మధ్య నలుగుతున్న తెలంగాణ, వాటిని ఎదిరించేదుకు కర్తవ్యోన్ముఖలవుతున్న



నవంబర్ 1న వట్టికోట ఆళ్వార్ స్వామి జయంతి

చాలామంది సమకాలీన రచయితల కంటే నాయకుల కంటే, నాటి సమాజాన్ని వట్టికోట అర్థం చేసుకున్న తీరే అందుకు కారణం. విజ్ఞానానికి విలువ కట్టని సమాజం పురోభివృద్ధి చెందదని బలంగా నమ్మి, దాని సాధన కోసం స్వీయకార్యాచరణ ఏర్పరచుకున్నాడు. అందులో భాగంగానే దేశోద్ధారక గ్రంథమాలను స్థాపించి 35 గ్రంథాలని అచ్చు వేయించాడు.

ప్రజలు, ప్రజల మధ్య నుంచి త్యాగాలకు సిద్ధమవుతూ ఎదిగి వస్తున్న నాయకత్వం, వీటి వెనకాల ఆంధ్ర మహాసభ నేపథ్యం మనకు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తాయి. ఈ నవలలో కంఠీరవం పాత్ర ద్వారా ప్రజల చైతన్య ప్రవాహ క్రమానుగతను కనిపించేలా చేస్తాడు. ముఖ్యంగా గాంధీయిజం, కాంగ్రెస్ సిద్ధాంతాలు, ఆర్య సమాజ ప్రభావం వాటి పరిమితులు దాటి లౌకికతత్వ నిర్మాణం వైపు అడుగులు వేస్తున్న తీరు ఆయా పాత్రాలలో కనిపిస్తుంది. ఆ తర్వాత 1940ల నాటి రాజకీయ సాంఘిక విషయాలను చాలా సహజంగా ప్రస్తావించిన నవల 'గంగు'. ఇందులో రాజకీయ సాంఘిక పరిస్థితుల వల్ల ప్రజలు కమ్యూనిజం వైపు ఆకర్షితులవుతున్న వైనం కనిపిస్తుంది.

ఇందులో ఆంధ్ర మహాసభ ప్రభావంతో నల్లగొండ జిల్లా సూర్యాపేటకు దగ్గర బీబీగూడలో భూస్వామ్య కుటుంబానికి చెందిన వేములపల్లి సత్యవతి అనే 15 ఏండ్ల బాలిక కమ్యూనిస్టుగా మారేందుకు విజయవాడకు పారిపోయి అక్కడ పొట్లూరి వెంకటేశ్వరరావుని వివాహం చేసుకుంది. ఈ అసలు కథను సుజాత పేరుతొ 'గంగు' నవల రాశాడు. మొద్దు నిద్రపోతున్న ఈనాటి సమాజాన్ని మేల్కొల్పడానికి అభ్యుదయ, విప్లవ కవులు, రచయితలు క్రియాశీలతలేని భావజాలాన్నీ వల్లె వేస్తే చాలదని వట్టికోట జీవితం మనకు తెలియజేస్తుంది. ఓవైపు సామాన్యుల ఈతిబాధల్ని ఉన్నది ఉన్నట్టుగా ఆవిష్కరిస్తూనే, అందుకు కారణమైన పాలకుల దాష్టికాన్ని ఎదిరించే ఉద్యమ కర్తవ్యాల్ని నూరిపోస్తాడు. దీన్నిబట్టి వట్టికోట అవసరానికో, దారి తప్పిన ఆవేశానికో లోనైనవాడు కాక, తన ప్రతి క్రియను వ్యూహాత్మకంగా సిద్ధపరచుకుంటూ ఓ స్పష్టమైన సమాజ నిర్మాణాన్ని ఆశించిన వాడుగా కనిపిస్తాడు. అందుకోసం కష్టాల్ని సైతం కొనితెచ్చుకోవడం తప్ప తప్పించుకోవటం ఎరగడు.






దేశోద్ధారక గ్రంథమాల : దీన్ని 1938 సికింద్రాబాద్‌లో ఏర్పాటు చేశారు. చాలామంది చాలా సంస్థల్ని స్థాపించారు. కానీ దేశోద్ధారక గ్రంథమాలకు ఓ ప్రత్యేకత ఉంది. చాలామంది సమకాలీన రచయితల కంటే నాయకుల కంటే, అతను నాటి సమాజాన్ని అర్థం చేసుకున్న తీరే అందుకు కారణం. విజ్ఞానానికి విలువ కట్టని సమాజం పురోభివృద్ధి చెందదని బలంగా నమ్మి, దాని సాధన కోసం స్వీయకార్యాచరణ ఏర్పరచుకున్నాడు. అందులో భాగంగానే దేశోద్ధారక గ్రంథమాలను స్థాపించి 35 గ్రంథాలని అచ్చు వేయించాడు.

ఉద్యమ జీవితం : ఆళ్వారు సూర్యాపేటలో ఉన్నప్పుడు 1942లో స్టేట్ కాంగ్రెస్ వాదిగా సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టై సికింద్రాబాద్ జైలుకెళ్లాడు. పీడనకు వ్యతిరేకంగా ప్రజల్లో పోరాటభావన బలపడుతున్న కొద్దీ ఆంధ్రమహాసభ కార్యకర్త నుండి కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా పరిణామం చెందాడు. 1946లో నిజాం ప్రభుత్వం పార్టీపై నిషేధం విధించడం వల్ల అరెస్టై 1946- 51 జైలు జీవితం అనుభవించాడు. సంగారెడ్డి, వరంగల్, గుల్బర్గా, నిజామాబాద్ జైళ్లలో ఉన్నాడు. దాశరధి 'ఓ నిజాము పిశాచమా!..' అంటూ పద్యాలను జైలుగోడల మీద రాసినప్పుడు, జైలు అధికారులు చెడిపివేస్తే, వాటిని మళ్లీ మళ్ళీ గోడల మీద రాస్తూ దెబ్బలు తినేవాడు. వీరి జంట అధికారులకు ఇబ్బందిగా మారడంతో వీరిని విడదీసి వేరువేరు జైళ్లకు పంపించారు. ఓ విధంగా చెప్పాలంటే వట్టికోట దాశరధిని కూడా అనేక విధాలుగా ప్రభావితం చేశాడు. కాబట్టి దాశరధి తన మొదటి రచన 'అగ్ని దార'ను వట్టికోటకు అంకితమిచ్చాడు

కార్యాచరణ వాది: వట్టికోట కేవలం రచనలు చేస్తూ తృప్తిపడలేదు. తాను కలగన్న సమాజం కోసం జీవితాన్ని ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధం చేసుకున్నాడు. గుమస్తాలకోసం, రిక్షావాళ్ల కోసం సంఘాలు ఏర్పాటు చేసి, కార్మికులని ఉద్యమ బాట పట్టించాడు. హైదరాబాదులో గుమస్తాలకు నెలలో ఒకరోజు కూడా సెలవు ఉండేది కాదు. ఈ విషయాన్ని నిజాం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నెలకు నాలుగు రోజులు సెలవులు ఉండేవిధంగా 1944 డిసెంబర్ 25న జీవో తీయించాడు. అలాగే మొదటి ప్రపంచయుద్ధ నేపథ్యంలో నిజాం, మనుషులు లాగే రిక్షాలను రద్దు చేశాడు. దీన్ని నిరసిస్తూ రిక్షా కార్మికులను కూడగట్టి పోరాటం చేసి విజయం సాధించి కార్మికుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాడు. దొడ్డి కొమరయ్య మరణం నేపథ్యంలో పౌర హక్కుల నాయకుడిగా పద్మజానాయుడును వెంటతీసుకొని నిజనిర్ధారణకు కడివెండికి వెళ్ళాడు. ఈ విప్లవ కార్యాచరణయే అతన్ని 1951 వరకు కూడా జైలు నుండి విడుదల కాకుండా చేసింది కాబోలు. నిజాం, నవాబుగా ఉన్నపుడు చేసిన ఒక పర్యటనలో, అతనిపై బాంబు దాడి చేసి, దొరికిపోయి జైలు శిక్ష అనుభవిస్తున్న పవార్ అనే వ్యక్తి, తరువాత రామానందతీర్థ ఒత్తిడి మేరకు 1949 లోనే విడుదలయ్యాడని గమనించాలి.

ఇంతటి విస్తృత చరిత్ర కలిగిన వట్టికోట, కాలం మనకు బహుకరించిన వైతాళికుడు. అందుకే ఆయన జీవితం ఆధునికానంతర భావాజాలంలో పడి కొట్టుమిట్టాడుతున్న నేటి సమాజానికి ఓ దిక్సూచి.



- ఏబూషి నర్సింహ
9542806804

రాబందుల రెక్కలు

మనిషి బ్రతకటం ఇవ్వాళ
మనిషిచేతిలో లేకుండా పోయింది!
బ్రతుకీడుస్తూ బతికేస్తున్న
బడుగు జీవుల ఉనికి
గంపగుత్తగా దోచుకుంటున్న
వాళ్ళ వేలికొసల విన్యాసాలకు
చిక్కి ఉక్కిరిబిక్కిరై పోతున్నది!
సగటు మనిషికి జీవించడమే
యుద్ధ క్రీడగా మారిన స్థితిలో
ప్రపంచాన యుద్ధోన్మాధి మాత్రం
సహజ సామ్రాజ్యవాద కాంక్షతో
OPEC చమురు దేశాలపై పెత్తనానికి
జాతుల నడుమ చిచ్చు రగిలిస్తూ
మతాల మధ్య వైషమ్యాలు పెంచుతూ
దేశాల ముంగిట ద్వేషాలతో
రుద్దుతున్న విషజ్వాలల కుత్సిత యుద్ధాలకు
కాలి రాలిపడిపోతున్న
అమాయకపు జనాల
హాహాకారాలు యుద్ధవికృతాలే!
మారణాయుధాల దుష్ట బేహారి
చేస్తున్న ఆటవిక అమానుషాలే!
మొన్నటి మధ్య ఆసియాలో
ఇంకా చల్లారని నిన్నటి ఉక్రెయిన్లో
వందేళ్లుగా నడుస్తున్న నేటి
నరమేధపు గాజా భయానక
భీభత్స రణరంగ రక్త దాహానికి
సమిధాలౌతున్న పసిమొగ్గలు
పండుటాకులు ఆసుపత్రిలో రోగులు
ఇంటినీడ బిక్కపోయిన
తల్లుల శవాల గుట్టలు
సభ్యసమాజాన్ని మాపాపమేమిటి
అని నిలదీస్తున్నాయి!
ఇవ్వాళ పాలస్తీనా గాజానగర
భవన శిథిలాల నడుమ
తెగిపడిన దేహాలన్నీ
యుద్ధపిషాచి కోరలు తుంచకుంటే
రేపవి మనల్ని, ప్రపంచాన్ని
మట్టుబెట్టక మానవని
మానవాళిని హెచ్చరిస్తున్నాయి!
మాతృభూమిని దురాక్రమిస్తుంటే
ప్రాణాలు ఫణంగా ప్రతిఘటిస్తున్న
పాలస్తీనా శాంతి కపోతాలను
శవాల రుచిమరిగిన రాబందులు
ఇజ్రాయిల్ అమెరికా రూపంలో
వెంటాడి వేటాడుతుంటే...
జగాన జరిగే దురహంకార దాడులను
దోపిడీని చెండాడగ జనులంతా ఒక్కటై
స్వేచ్ఛ కోసం అస్తిత్వం కోరి
పిడికిళ్లు బిగించి విప్లవించటం నిజం!
WAR DOES NOT DETERMINE
WHO IS RIGHT- ONLY WHO IS
LEFT -Bertrand Russel
(పాలస్తీనా గాజాల పై సాగుతున్న ఇజ్రాయిల్
పాశవిక మారణ కాండను నిరసిస్తూ)

- డా॥కె.దివాకరాచారి,
9391018972

ఆబాద్ దిల్ కవిత్వం 'మళ్లీ మనిషిలోకి'

కరోనానంతర కాలంలో కవులు మరింత మానవీయులుగా మారింద్రు. సాటి మనుషుల బాధలపట్ల సానుకూలంగా స్పందిస్తున్నారు. ఘర్షణ వైఖరి విడనాడి ప్రేమాస్పదంగా ఆదరిస్తున్నారు. గాయపడే హృదయాలకు అక్షర లేపనాలు రుద్దుతున్నరు. తాత్విక చింతనతో సమస్యకు పరిష్కారం వెతుకుతున్నారు. గతంలో మాదిరిగా రోడ్డు మీదికి వచ్చి ఉద్యమాలు చేసే స్థితి లేదు కాబట్టి అనునయం ద్వారానే ఒంటరిగా మిగిలిన వ్యక్తులను సమూహంలో భాగం చేస్తున్నారు. ప్రశ్నించే గొంతుకలను ఒక్కతాటిపైకి తెస్తున్నరు. పాలకులు మొండిగా వ్యవహరిస్తున్నా సంయమనం కోల్పోకుండా ప్రతిస్పందిస్తున్నారు. ఇట్లాంటి స్పందనే సమకాలీన సమాజం పట్ల ఉదారి నారాయణ తన 'మళ్లీ మనిషిలోకి' కవితా సంపుటి ద్వారా వ్యక్తం చేశారు. దు:ఖం, బాధ, ధిక్కారం, ఘర్షణ, ఆవేశం, ఆత్మీయత, ప్రేమ అన్నీ ఈ మనిషిలో గూడుకట్టుకొని ఉన్నాయి. మనిషితనం మీద మమకారం పెంచుకున్నాడు. మనలో మనకు ఎన్ని తేడాలున్నా మనం మనుషులం రా అంటూ గాఢాలింగనం చేసుకున్నాడు. అక్షర నెమలీకలతో గతకాలపు గాయాలను మాన్పే ప్రయత్నం చేసిండు.

గుండెలోని తడిని, పేగు బంధాన్ని, కరోనా కాలపు దైన్యాన్ని, ధైర్యాన్ని, పాలకుల పీడనను, మానవీయ మనుషుల పట్ల ఆర్ద్రతను అక్షరాల్లోకి ఒంపిన ఉదారి నారాయణ కవిత్వ సంపుటి 'మళ్లీ మనిషిలోకి'. 58 కవితల ఈ సంపుటిలో కరోనా కాలం నాటి వెతలతో పాటుగా అదే సమయంలో చనిపోయిన ఉ.సా., బాల సుబ్రహ్మణ్యం, స్టాన్‌స్వామిలపై స్మృతి కవితలున్నాయి. హత్యకు గురైన అడ్వకేట్ వామనరావు దంపతులపై కూడా కవితున్నది. అంతేకాదు సమ్మెచేస్తున్న ఆర్టీసీ కార్మికులకు అండగా నిలబడ్డాడు. రైతు కష్టాన్ని కైగడుతూనే, వారి పట్ల కేంద్ర ప్రభుత్వ అమానుష వైఖరిని ఎండగట్టిండు. తెలంగాణానంతర స్థితిపై ధిక్కారాన్ని వినిపించిండు. ఊటబాయి, నీళ్లపంక, జామచెట్టు, ఆదిలాబాదు నిషాని మోదుగు చెట్టు, తాను పనిచేసిన ఊరి జ్ఞాపకాలను, చదువుకున్న ఆర్ట్స్ కాలేజీ యాదిని 'నోస్టాల్జిక్'గా రికార్డు చేసిండు. మారుతున్న గ్రామీణ సంస్కృతిని, గాయపడుతున్న ప్రజాస్వామిక విలువలనూ అక్షరబద్ధం చేసిండు. 'పెద్ద దర్వాజ' పేరిట నాయినను, 'పెత్రమాస' శీర్షికన తరాలనాటి పెద్దలను యాద్జేసుకొని అంజలి ఘటించిండు. 'లేబర్ చౌక్' పేరుతో ఏ పూటకాపూట పనిదొరికితేగాని తిండి ఉండని కార్మికుల గురించి, ఆదిలాబాద్ ఆదివాసీల ప్రేమను పరిచయం చేసిండు. తత్త్వకవి తండ్రి ఉదారి నాగదాసు నుంచి అలవరుచుకున్న మనుషులపట్ల ప్రేమను పెంచి, బాధను పంచుకునే తాత్వికతను, అలయి బలయి సంస్కృతిని నిఖార్సయిన తెలంగాణ భాషలో ఉర్దూ మిశ్రమంతో కైగట్టిండు ఉదారి నారాయణ. ఇప్పటికే తెలంగాణ ముద్రతో 'ఆకుపచ్చని ఎడారి', 'యాల్లైంది', 'మాగిపొద్దు' పేరిట కవితా సంపుటాలు, 'ఆదిలాబాద్ నానీలు', 'ఎల్లడి', 'ఇప్పగాలి' పేరిట ఆదిలాబాద్ జిల్లా కవితా సంకలనాలను వెలువరించాడు. సమకాలీన సమాజాన్ని, మారుతున్న బతుకులని, ఎక్కువవుతున్న రైతుల వెతలను 'మళ్లీ మనిషిలోకి' కవిత్వీకరించాడు ఉదారి.

ఇవ్వాళ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పట్ల మొండిగా వ్యవహరిస్తున్నాయి. ఉద్యమకారుల్ని చెరబడుతున్నాయి, హక్కులను హరిస్తున్నాయి. పౌరసత్వం చట్టం, వ్యవసాయ చట్టాల పేరిట ప్రజలను, రైతులను వీధుల్లోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వాన్ని తప్పుపట్టిండు. ఆ ప్రతిస్పందనే ఉదారి నారాయణను ఇట్లా రాయించింది.

"సాలు సాలుకు చావుతో/ సహజీవనం చేస్తూ అందరి కండ్లలో/ పచ్చదనాన్ని మొలిపిస్తున్న కష్టజీవిని/ టియర్ గ్యాస్‌తో తోలు వొలిచినోళ్ళకు/ చేతులెట్లా వచ్చాయో.../ నేను మట్టిమనిషిని కాబట్టి" అంటూ తన బాధ్యతను బహిరంగంగా వ్యక్తం చేసిండు. పోరాటం చేస్తున్న రైతన్నలకు సంఘీభావం ప్రకటించాడు. 'అనేకాలుగా నేను' అంటూ తన వివిధ అస్తిత్వాలను లెక్కగట్టిండు. కులవృత్తులు చేసే మనుషుల్లో నేనుంటాను అని చెప్పిండు. అంతేగాదు ఇదే కవితలో పౌరసత్వ సవరణ చట్టాన్ని ధిక్కరిస్తూ

"రాజ్యాంగ సూత్రాలను పాటిస్తూ పఠిస్తూ/ జీవిస్తున్నవాణ్ణి/ రాజ్యాంగ శిల్పిని రోజూ/ చేతులెత్తి స్మరించుకునెటోన్ని" అని తెగేసి చెప్పిండు. అంబేద్కరైట్ ఉద్యమాలతో మమేకమయిండు. స్టాన్‌స్వామి నిర్బంధం, కశ్మీర్‌లో పసిపాప 'అసిఫా' అత్యాచారంపై కవిత్వమల్లిండు. తెలంగాణ ఉద్యమంలో మొదటి నుంచి మమేకమైన వాడు కావడంతో తొలి దశలో తెలంగాణ ప్రభుత్వానికి హితబోధ చేసే విధంగా సహనముండాలి, పాలకులకు సమయమివ్వాలి అన్నట్టుగా 2016లో ఇట్లా రాసిండు.



"మూలకు మూలుగుతున్న/ కర్రూ ముల్లుగర్రా/ అరకా అంబలి కుండని/ అసాంతం అలుముకొని" అని వ్యవసాయం మిగులుస్తున్న ఆత్మహత్యలను అక్షరబద్ధం చేసిండు.

"నేనే గ్రామ పోషకున్ని/ నాగలికి నడక నేర్పి/ మెతుకును అందించేవాణ్ణి/ నీ మానానికి అభిమానానికి" అంటూ వృత్తికులాల సేవ, కళా నైపుణ్యాన్ని కైగట్టిండు.

"అరవై ఏండ్ల నిర్లక్ష్యపు శిల్పాన్ని/ సమ్మెట పోట్లతో బాధించొద్దు/ కొత్త ఉలితో జీవం పోయాలి/ నిస్సారపు నదుల నరాలకు" అని ఆశించిండు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి ప్రజలు బాసటగా నిలవాలని సంయమనంతో ఉండాలని, సమయమివ్వాలని వాదించిండు. ఆ తర్వాతి కాలంలో ప్రభుత్వం తాను చేయాల్సిన పనిని పట్టించుకోక పోవడంతో విమర్శించిండు.

బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాల వల్ల వచ్చే నష్టాన్ని అడ్డుకునేందుకు పంజాబ్ రైతులు రహదారులను దిగ్బంధం చేసింద్రు. ఆ చట్టాలకు వ్యతిరేకంగా ఇంతకు ముందే చెప్పుకున్నట్టు ఉదారి కవిత్వం రాసిండు. అంతేగాదు దేశమంతటా రైతులు మార్కెట్ మాయాజాలంలో చిక్కుకొని పడుతున్న ఇబ్బందులనూ కైగట్టిండు.

"మూలకు మూలుగుతున్న/ కర్రూ ముల్లుగర్రా/ అరకా అంబలి కుండని/ అసాంతం అలుముకొని" అని వ్యవసాయం మిగులుస్తున్న ఆత్మహత్యలను అక్షరబద్ధం చేసిండు.

ఆత్మహత్యలు ఒకవైపు జరుగుతుండగానే కరోనా బారిన పడి జనులు తల్లడమల్లడమైతున్న తీరుని, లాక్‌డౌన్‌లో అతలా కుతలమైన జీవితాలను, తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలను బ్రతికించిన డాక్టర్లు, నర్సులు, సఫాయి కార్మికుల గురించి ఇందులో పదివరకు కవితలున్నాయి. కరోనా కాలములో ఆకలి కేకలు పెట్టిన ప్రయివేటు టీచర్ల దయనీయ స్థితిని, అకస్మాత్తుగా ప్రకటించిన లాక్‌డౌన్ వల్ల వందల వేల మైళ్లు నడిచి రక్తాలోడిన మనుషుల గురించి మదనపడుతూ కవిత్వమల్లిండు. ఆత్మహత్యలను ఖండించిండు. వారిలో భరోసా నింపే కవిత్వం రాసిండు.

ఇంతకుముందు ప్రస్తావించిన 'అనేకాలుగా నేను' కవితలో బహుజన జీవితాన్ని కూడా ఆర్ద్రంగా చిత్రించిండు. గ్రామంలో శ్రమజీవులు, వృత్తికులాల వారి ప్రాధాన్యతను, ప్రాశస్త్యాన్ని రికార్డు చేసిండు.

"నేనే గ్రామ పోషకున్ని/ నాగలికి నడక నేర్పి/ మెతుకును అందించేవాణ్ణి/ నీ మానానికి అభిమానానికి" అంటూ వృత్తికులాల సేవ, కళా నైపుణ్యాన్ని కైగట్టిండు. అంతేగాదు వీళ్లందరూ కలిసి ఉన్నట్లయితే ఎంతటి వారినయినా ఎదిరించొచ్చు. అనుకున్నది సాధించవచ్చు అని ఇట్లా రాసిండు.

"ఇక సమయం లేదు/ సందర్భం జారిపోతే రాదు/ రండి!!" అని పిలుపునిచ్చిండు. బహుజనుల జీవితాలనే కాదు నిత్యం జీవనోపాధి కోసం మూరెడంత జాగలోనే బతుకుదెరువు వెతుక్కునే చెప్పులను రిపేర్ చేసే రహీమ్‌ని, షరీఫ్‌బాయిని గుండెలకద్దుకున్నడు. ముస్లిములనూ అక్కున చేర్చుకున్నడు. పొట్టకోసం రోడ్డుమూలన మూరెడు జాగలో కూర్చొన్న అతణ్ణి ఆ స్థలం నుంచి బేదఖల్ చేయడాన్ని కన్నీళ్లతో రాసిండు. బాసటగా నిలిచిండు. అదే విధంగా కరోనా కాలములో బంధువులు భయంతో తమవారి అంత్యక్రియలు చేయడానికి భయపడుతున్న సమయంలో కొంతమంది ముస్లిములు ఎవరో కూడా తెలియని హిందువుల అంత్యక్రియలు వారి మతాచారాల ప్రకారమే నిర్వహించారు. వీళ్లని 'నేలదిగిన నెలవంకలు' పేరిట కవిత్వీకరించాడు.

"తలపై తెల్లని గొడుగు/ వాళ్ల నైజానికి అదే అసలైన రంగు/ భయాన్ని పైజామా బొందెకు కట్టేసి" అంటూ వారి మానవత్వాన్ని గురించి రాసిండు.

ప్రజలకోసం కొట్లాడిన స్టాన్‌స్వామిని నిర్బంధించడాన్ని నిరసించిండు. బహుజన జెండా పేరిట ఉద్యమాల ఊపిరి ఉ.సాంబశివరావు స్మృతిలో, అక్షర విలుకాడు పేరిట సి.నారాయణరెడ్డిపై, బతుకంతా పాటగా పేరిట ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంపై కవితలల్లిండు. అయితే వీటన్నింటి కన్నా తన కన్నతండ్రి, తత్త్వకవి ఉదారి నాగదాసుని తలచుకుంటూ రాసిన కవిత కండ్లు చెమ్మగిల్లేలా చేస్తాయి.

"ఎంత గొప్ప చేతులు నాన్నా నీవి?/ దాకలిపై వేసే సుత్తి దెబ్బలకు/ సున్నితమంతా కమిలిపోయి" అంటూ తన తండ్రిని తలుచుకున్నాడు. ఈ కవితా సంపుటిలో మరో విశేషమేమిటంటే తెలంగాణ మట్టి పరిమళానికి ఆనవాళ్లైన తెలుగు-ఉర్దూ మిశ్రమ పదాల వాడుక. ఆ పదాలు కవిత్వంలో ఎంతలా ఒదిగిపోయాయి అంటే అది పరాయి భాష కాదని, తెలంగాణ వారికి నిత్యవాడుకలో ఉన్న జీవ భాష అని అర్థమయితది.

మనుషుల పట్ల మమకారముండే తెలంగాణ కవి హృదయ స్పందన ఈ కవిత్వం. పట్టరాని ఆగ్రహమొచ్చినా మాట తూలకుండా నిలకడగా ఉంటూనే చెప్పాల్సిన విషయాన్ని కరాఖండిగా చెప్పిండు. గాయి కాకుండా ఆర్ద్రత, ఆత్మీయత కలగలిపి 'మళ్లీ మనిషిలోకి' తీసుకెళ్లిన ఉదారి నారాయణకు అభినందనలు. ఆదిలాబాద్ కాదు హమారా దిల్ ఆబాద్ అంటున్న ఉదారికి మేలు తలపులు.



- డా॥సంగిశెట్టి శ్రీనివాస్
9849220321

శిథిలాల మధ్య కదిలే శిశువు..!

ఇద్దరు వ్యక్తుల రాగ ద్వేషాల వల్ల
యుద్ధ భేరి భీకరంగా మోగింది..!
కొందరి శక్తులు మద్దతుతో
సమరం హోరాహోరీగా కొనసాగుతోంది!!
ఇజ్రాయిల్- పాలస్తీనాల మధ్య
ఇంతకాలం ప్రచ్ఛన్న పోరాటం వుండగా
నేడు ప్రత్యక్ష యుద్ధం జరుగుతోంది...!?
ఇరు దేశాల ప్రజలు సైతం
అర చేతిలో ప్రాణాలు పెట్టుకొని
ప్రియమైన దేవుడిని ప్రార్థిస్తున్నారు..!
ఉరిమేటి యుద్ధ మేఘాలు
శిఖరాల నగరాలు చుట్టూ కమ్ముకుంటున్నాయి..!
అగ్నిని మండించిన ఆగ్నేయాస్త్రాలు
పురముల శిరస్సులు ఖండించిన పాశు పతాస్త్రాలు
విరజిమ్మిన అమ్ముల పొదిలోని మారణాయుధాలు..!
నాజూకైన నగరాలు కుప్పకూలే..!
పట్టణాలు ధ్వంసమై చెత్త కుప్పలాయె..!!
తాగు నీరు ఎర్రగా మారె..
గోరుముద్ద రుధిరమాయే..!
శిథిలాల మధ్య మెల్లగా కదిలే శిశువు
శకలాల నడుమ వికలమైన దేహాలు
ఇద్దరి మధ్య పుట్టిన కుటిల యుద్ధానికి
వేలాది మంది ప్రజలు నరబలి కావాల్సిందేనా...!!??



- జి.సూర్యనారాయణ,
6281725659

సాహితీ వార్తలు

యుద్ధం-శాంతి' కవితలకు ఆహ్వానం

విమలసాహితీ సమితి, అభ్యుదయ రచయితల సంఘం, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ, సజన కళల వేదికల సంయుక్త నిర్వహణలో 'యుద్ధం శాంతి' అంశంపై కవితా సంకలనం తీసుకువస్తుంది. అందుకోసం కవితలను ఆహ్వానిస్తున్నారు. కవితలు 30 లైన్లు లోపు యూనికోడ్లో టైపు చేసి పంపాలి. ఒక కవి ఒక కవిత మాత్రమే పంపాలి. పత్రికలలో ప్రచురితమైన కవితలు కూడా పంపవచ్చు. వీలువెంబడి కవితలు ఆంగ్లంలోకి అనువదించబడతాయి. కమిటీ ఎంపిక చేసిన ఉత్తమ కవితలకు బహుమతులు వుంటాయి. కవితా సంకలనం ఆవిష్కరణ సభలో కవి సమ్మేళనం, కవి సత్కారం వుంటుంది. కవితలతో పాటు హామీపత్రం తప్పకుండా జత చేయాలి. ఆసక్తిగల కవులు తమ కవితల్ని yuddhamshanti@gmail.comకి నవంబర్ 30వ తేదీలోగా పంపాలి. పూర్తి వివరాలకు 94904 69606, 93982 54545, 9381522247 నెంబర్లలో సంప్రదించవచ్చు.

అక్షరాలతోవ కథల పోటీ 2024

అక్షరాల తోవ 6 వార్షికోత్సవం సందర్భంగా జాతీయ స్థాయి కథల పోటీని నిర్వహిస్తోంది. మూడు ఉత్తమ కథలకు, ఒక్కో కథకు 2000 రూపాలయ నగదు, అక్షరాల తోవ పురస్కారం అందజేస్తారు. కథలు నవ్యత, సృజనాత్మక, సామాజిక స్పృహ కలిగి మనసును తాకేలా వుండాలి. కథలను డి.టి.పి. చేసి ఎ4 సైజులో 5 పేజీలు పంపించాలి. ఒక రచయిత ఒక్క కథ మాత్రమే పంపించాలి. హామీ పత్రం జతచేసి 30 నవంబర్ 2023వ తేదీ లోపు రాచమళ్ళ ఉపేందర్, స్టార్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, శాంతిలాడ్జి ఎదురుగా, స్టేషన్‌రోడ్, ఖమ్మం - 507001 చిరునామాకు పోస్ట్/ కొరియర్ ద్వారా మాత్రమే పంపించాలి. సెల్: 9849277968.

తెలంగాణలోనూ బుల్డోజర్లు దింపుతాం

- ఎస్సీ, బీసీ రిజర్వేషన్లు పెంచుతాం : జి.కిషన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అరాచకాలు, అక్రమాలకు పాల్పడేవారిపై యూపీలో యోగి సర్కార్ తరహాలో బుల్డోజర్లు దింపుతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి హెచ్చరించారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామనీ, ఎస్సీ, బీసీ రిజర్వేషన్లు పెంచుతామని హామీనిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్మల్, మంథని నియోజకవర్గాలకు చెందిన పలు పార్టీలు, సంఘాల నేతలు, వ్యాపారవేత్తలు ఆ పార్టీలో చేరారు. వారికి కిషన్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన నేతలు తమ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని చెప్పారు. నామినేషన్ల ప్రక్రియ ఒకటెండ్రురోజుల్లో ప్రారంభమవుతుందన్నారు. వచ్చే నెల మూడో తేదీ నుంచి బీజేపీ ప్రచారాన్ని మొదలు పెడతామనీ, నడ్డా, అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, కేంద్ర మంత్రులు, జాతీయ నేతలు రాష్ట్రానికి వస్తారని అన్నారు. బీసీని సీఎం చేస్తామని ప్రకటించింది తమ పార్టీ మాత్రమేనన్నారు. దళితున్ని సీఎం చేస్తానని మోసం చేసిన కేసీఆర్‌ను గద్దె దింపాలని పిలుపునిచ్చారు. ఒవైసీ అనుమతి లేనిదే హైదరాబాద్ లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు తిరగలేరని విమర్శించారు. కుటుంబ, అవినీతి పాలనపై మోడీ యుద్ధాన్ని ప్రారంభించారని తెలిపారు. కాంగ్రెస్‌లాగా గ్యారెంటీలతో మోసం చేసే పార్టీ తమది కాదన్నారు. ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ ను ఫామ్ హౌజ్లోనే పాతరేయాలని పిలుపునిచ్చారు. కర్నాటక నుంచి తెలంగాణకు కాంగ్రెస్ తరలిస్తున్న డబ్బులను బార్డర్లోనే అడ్డుకోవాలన్నారు.

కలెక్టరేట్ ఉద్యోగి అనుమానాస్పద మృతి

- అదనపు కలెక్టర్ వద్ద జూనియర్ అసిస్టెంట్..

నవతెలంగాణ-కొండాపూర్



అదనపు కలెక్టర్ వద్ద జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న విష్ణువర్ధన్ అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామ శివారులో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్కాపూర్ గ్రామ పరిధిలోని తెలంగాణ టౌన్‌షిప్ రాఘవేంద్ర కాలనీకి చెందిన గడిల విష్ణువర్ధన్(40) అదనపు కలెక్టర్ వద్ద జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. గత మే నెలలో ఆయనకు గుండె ఆపరేషన్ అవడం.. ఆరోగ్యం బాగోలేకపోవడంతో ఇంటి వద్దనే ఉంటున్నాడు. కాగా, శనివారం మధ్యాహ్న సమయంలో తన కారులో బయటికి వెళ్లాడు. రాత్రయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా.. కొద్దిసేపటి తర్వాత వస్తానని చెప్పారు. కానీ ఎంతకూ తిరిగి రాలేదు. కాగా మరుసటి రోజు ఆదివారం మల్కాపూర్ గ్రామ శివారులోని పట్ల మనోజ్‌రెడ్డి బీడు భూమిలో విష్ణువర్ధన్ పూర్తిగా కాలిపోయి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతిని మరణంపై కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుని తండ్రి నారాయణరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ వినయ్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హరీశ్‌రావు వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ దృష్టి పెట్టాలి

- బీజేపీ మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ అధికారంలోకి రాకపోతే హైదరాబాద్ సంకనాకి పోతుందని హరీశ్‌రావు వ్యాఖ్యానించడంపై బీజేపీ మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించాలని కోరారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఓడిపోతుందనే చర్చ ప్రారంభమైన ప్రతిసారీ బూతులు మాట్లాడడం, ప్రజల్ని సెంటిమెంట్‌తో లోబర్చుకోవడం బీఆర్ఎస్ నాయకులకు అలవాటేనని విమర్శించారు. హరీశ్‌రావు, ఆయన మామ పుట్టుక ముందు నుంచే హైదరాబాద్ నగరం ఉందని చురకలంటించారు. అనేక సాంస్కృతిక, సాంప్రదాయాలకు హైదరాబాద్ కేంద్రమనీ, దీనిపై చర్చకు బీఆర్ఎస్ నేతలు రావాలని సవాల్ విసిరారు. టాలీవుడ్ సినీమాలకు కేరాఫ్ అడ్రస్ హైదరాబాద్ అన్నారు. వ్యాక్సిన్లు, జనరిక్ మెడిసిన్ ఉత్పత్తిలో దేశంలోనే మన నగరం కీలకపాత్ర పోషిస్తోందన్నారు. విశ్వవిద్యాలయాల కేంద్రంగా ఉందన్నారు.

హైదరాబాద్ ప్రపంచవ్యాప్త నగరంగా గుర్తింపు పొందిందని చెప్పారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కాకతీయుల కాలంలో కట్టిన చెరువులు, కుంటలు మాయమవుతున్నాయని ఆరోపించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే భూ మాఫియా భరతం పడతామని చెప్పారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం ఉన్నతంగా ఉండాలి

- ఓయు సైన్స్ విభాగం డీన్ కరుణాసాగర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ విభాగం డీన్ కరుణాసాగర్ సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లోని అన్వర్ ఉలూం కళాశాల ఐదవ స్నాతకోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యసాధన కోసం క్రమశిక్షణ, అంకితభావంతో ప్రయత్నిస్తే విజయం సాధిస్తారన్నారు. అలాంటి విజయం సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం విద్యార్థులకు పట్టాలను, గోల్డ్ మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రెటరీ నవాబ్ ముజాహిద్ అలంఖాన్, డైరెక్టర్ అహ్మద్ బేగ్, ప్రిన్సిపల్ మహమ్మద్ అబ్దుల్ రజాక్, ఎగ్జామినేషన్ కంట్రోలర్ డాక్టర్ మహమ్మద్ హైజాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు బస్సులో భారీగా గంజాయి పట్టివేత

నవతెలంగాణ-హయత్ నగర్



ఓ ప్రయివేటు ట్రావెల్స్ బస్సులో భారీగా గంజాయిని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకెళ్తే.. అసెంబ్లీ ఎన్నికల సమయంలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న తనిఖీల్లో భాగంగా హైదరాబాద్ శివారులోని హయత్ నగర్, సరూర్ నగర్ ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఆదివారం విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీ ప్రధాన ద్వారం వద్ద ఓ ప్రయివేటు బస్సులో మొత్తం రూ. 2,51,500 విలువ గల గంజాయిని పట్టుకున్నారు. అయితే ఆ గంజాయిని మల్కాజిగిరిలో ఓ వ్యక్తి బస్సులో పెట్టి దిగినట్టు తెలిసింది. కేసు నమోదు చేసుకుని గంజాయిని పెట్టిన వ్యక్తి గురించి ఆరా తీస్తునట్టు హయత్ నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. గంజాయిని అమ్మినా, కొనుగోలు చేసినా చట్టవ్యతిరేకమైన చర్య అని హెచ్చరించారు.

అసంఘటిత కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలి

- హమాలీ, మోటార్ ట్రాన్స్‌పోర్టు కార్మికులకు వెల్ఫేర్‌బోర్డులు ఏర్పాటు చేయాలి
- భవన నిర్మాణ వెల్ఫేర్‌బోర్డు నిధుల్ని ఆ రంగం కార్మికులకే ఖర్చుపెట్టాలి
- బీడీ పరిశ్రమను జీఎస్టీ నుంచి మినహాయించాలి :సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని అసంఘటిత కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలని పాలకుల్ని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి వస్తే అసంఘటిత కార్మికులకు ఏం చేస్తామనే అనే అంశాలను అన్ని పార్టీలూ మ్యానిఫెస్టోల్లో పొందుపర్చాలని కోరారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అసంఘటిత కార్మికుల రాష్ట్ర స్థాయి వర్క్‌షాపును భవన నిర్మాణ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రామ్మోహన్‌రావు, హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. అసంఘటిత కార్మికుల రక్షణ కోసం చేసిన 2008లో తీసుకొచ్చిన సామాజిక భద్రత చట్టాన్ని కేంద్రంలోని మోడీ సర్కారు అటకెక్కించిందని విమర్శించారు.

భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డులోని డబ్బులను కార్మికుల కోసం ఖర్చుపెట్టకుండా రూ.1255కోట్లు దారి మళ్లించడం దారుణమని విమర్శించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా లక్ష మంది భవన నిర్మాణ కార్మికులకు బైకులు కొనిస్తామని మంత్రి మల్లారెడ్డి హామీనిచ్చి మాట తప్పారన్నారు. బీడీ కార్మికులకు నెలలో 26 రోజుల పని కల్పించాలనీ, వారికి కనీస వేతనాల జీవోలను విడుదల చేయాలని కోరారు. అన్ని కేటగిరీల బీడీ కార్మికులకు జీవన భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు మాట్లాడుతూ..రాష్ట్రంలో 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు, ఐదు లక్షల మంది హమాలీలు, 20 లక్షల మంది ట్రాన్స్‌పోర్టు రంగం కార్మికులు, ఏడు లక్షల మంది బీడీ కార్మికు లున్నారని చెప్పారు.

వారిలో అత్యధికులు సామా జికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారేనని తెలిపారు. వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ వర్క్‌షాపులో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, బీడీ, సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రమ, ట్రాన్స్‌పోర్టు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్రీకాంత్, హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు పి.సుధాకర్, వై.సోమన్న, ఉపాధ్యక్షులు చెన్నయ్య, భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, టి.ఉప్పలయ్య, కార్యదర్శి అనంతగిరి రవి, తదితరులు పాల్గొన్నారు.

సెల్ఫీలు దిగి...డీపీలు పెట్టండి

- బీజేపీ తప్పుడు ప్రచారానికి విరుగుడు అదే : విద్యార్థి నాయకులతో మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గడచిన తొమ్మిదన్నరేండ్లలో బీఆర్ఎస్ పార్టీ సాధించిన అభివృద్ధిని ప్రజలకు అర్థమయ్యేలా సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కే తారకరామారావు అన్నారు. అభివృద్ధి ఫలాల ఎదుట విద్యార్థులు సెల్ఫీలు దిగి, డీపీలుగా పెట్టుకోవాలనీ, రీల్స్ చేసి ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్ వంటి సోషల్ మీడియా వేదికల్లో పోస్ట్ చేయాలని సూచించారు. ఆదివారంనాడిక్కడి తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ విద్యార్థి ప్రతినిధుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

ఐఐటీల్లో సీట్లు సాధించిన గురుకుల విద్యార్థులతో ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేసి పోస్టు చేయాలన్నారు. స్థిరమైన ప్రభుత్వం, బలమైన నాయకత్వం రాష్ట్రంలో ఉందనీ, బీఆర్ఎస్ చేయబోయే అభివృద్ధిని కూడా ప్రజలకు తెలపాలన్నారు. తలసరి ఆదాయంలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందనీ, మూడు శాతం జనాభా ఉన్న రాష్ట్రం 30 శాతం అవార్డులు సాధిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో 33 వైద్య కళాశాలలు ఏర్పాటు చేశామన్నారు. 2014కు ముందు, ఆ తర్వాత గ్రామాలు, పట్టణాలు ఎలా ఉన్నాయో ప్రజల్లో చర్చ పెట్టాలని సూచించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఒక్క మంచి పనీ చేయలేదని, అబద్ధ ప్రచారంతో సోషల్ మీడియా ద్వారా ప్రజల్ని గందరగోళ పరిచే చర్యలకు పాల్పడుతున్నదన్నారు. ఆ ప్రచారాన్ని సోషల్ మీడియా ద్వారానే తిప్పికొట్టాలని చెప్పారు. 33 మెడికల్ కాలేజీల దగ్గర సెల్ఫీలు దిగి డీపీలు పెట్టాలన్నారు. రాష్ట్రంలో 1,001 గురుకులాలను ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ప్రతి ఇంటి దగ్గర నల్లా పక్కన నిలబడి సెల్ఫీలు పెట్టాలన్నారు. ప్రతి గ్రామానికి ట్రాక్టర్, నర్సరీ ఉన్న ఏకైక రాష్ట్రం మనదేననీ, జిల్లాల్లోని ఐటీ టవర్ల దగ్గర ఫొటోలు దిగి ప్రచారం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కోఆర్డినేటర్లు, నియోజకవర్గ ప్రతినిధులు హాజరయ్యారు.

కాంగ్రెస్‌లో గోల్‌మాల్

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల జాబితా చూసాక, ఆపార్టీ ఎంత దివాళాకోరుతనంలో ఉందో తెలుస్తున్నదని ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ విమర్శించారు. ఆదివారంనాడిక్కడి తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.

నిన్న మొన్నటి వరకు బీజేపీలో ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్ టిక్కెట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. పీసీసీ పదవిని కొనుక్కున్నాడని రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు చేసి, ఇప్పుడు అదే పార్టీలోకి ఆయన ఎలా చేరాడని ఎద్దేవా చేశారు. టిక్కెట్ రాని నేతలు గాంధీభవన్ వద్ద ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారనీ, ఇప్పుడే ఆపార్టీ పరిస్థితి అలా ఉంటే భవిష్యత్ ఏంటో ప్రజలు ఆలోచించాలని చెప్పారు. సర్వేలన్నీ బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్నాయనీ, మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణస్వీకారం చేస్తారని అన్నారు. కాంగ్రెస్ బస్సుయాత్ర కాదు...పొర్లుదండాలు పెట్టినా అధికారంలోకి రాదని తేల్చిచెప్పారు.

ఎన్నికల బరి నుంచి టీడీపీ 'అవుట్'

- చంద్రబాబు ఆదేశాల మేరకే పోటీచేయాల్సిందేనంటూ క్యాడర్ తీర్మానం
- లోకేశ్ వచ్చి బీ-ఫారాలు ఇవ్వాలంటూ ఎన్టీఆర్ భవన్‌లో నిరసన
- భావోద్వేగానికి లోనైన కాసాని

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



ఎంకి పెండ్లి సుబ్బీ సావుకొచ్చినట్టు ఉంది తెలుగుదేశం తెలంగాణ శాఖ పరిస్థితి. ఆ పార్టీ జాతీయ అధినేత చంద్రబాబు జైలులో ఉన్న నేపథ్యంలో తెలంగాణలో ఎన్నికల్లో పోటీ చేయెద్దంటూ ఆదేశాలు రావడంతో స్థానిక టీడీపీ నేతలు, క్యాడర్‌లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఆదివారం రాష్ట్ర నాయకత్వం, క్యాడర్ సమావేశం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అధ్యక్షత జరిగింది. ఈసందర్భంగా చంద్రబాబు తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా నిరసన తెలిపారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం దాకా ఆందోళన చేశారు. నినాదాలతో ఎన్టీఆరభవన్ మార్మోమోగింది. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయాల్సిందేని అధ్యక్షుడు కాసానిపై ఒత్తిడి తెచ్చారు. ఒకానొకదశలో వేదిక మీద ఉన్న నాయకత్వంపై తీవ్రస్థాయి వాదోపవాదాలతో విరుచుకుపడ్డారు. ఈ తరుణంలో పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ భావోద్వేగానికిలోనయ్యారు. కంటనీరు కనిపించింది. తాను పోటీలో ఉండేందుకు సుముఖంగానే ఉన్నాననీ, పార్టీ జాతీయ కమిటీ ఈ నిర్ణయం తీసుకుందని వివరణ ఇచ్చే ప్రయత్నం కాసాని చేశారు. అయినా ఎన్నికల్లో పోటీచేసేందుకు ఉత్సాహంగా ఉన్న నాయకత్వం జాతీయ పార్టీ నిర్ణయాన్ని తప్పుబట్టారు. ఒప్పుకోలేదు. పోటీలో ఉండాలంటూ తీర్మానం చేయాల్సిందేనని అధ్యక్షుడిపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. దీంతో చేసేదిలేక ఆమేరకు తీర్మానం చేసి ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబుకు, మంగళగిరిలోని ఆ పార్టీ కార్యాలయానికి పంపారు. బరి నుంచి తప్పుకోవడం వెనకాల పార్టీ వ్యూహాముందనే ప్రచారం జరుగుతున్నది. తెలంగాణ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకోవడం ద్వారా కాంగ్రెస్‌కు మేలుచేయాలనే తలంపు ఉన్నదనే ప్రచారం ఇప్పటికే జరుగుతున్నది. చివరకు అదే నిజమైంది. చంద్రబాబు జైలుకు వెళ్లడం వెనుక కేంద్రంలోని బీజేపీ, ఏపీ సీఎం జగన్ ఉన్నారనే విమర్శలు బహిరంగంగానే సాగుతున్న విషయం తెలిసిందే. అందులో తెలంగాణ సీఎం కేసీఆర్ పాత్ర కూడా ఉందనే ఆరోపణలున్నాయి. ఇదిలావుండగా టీడీపీ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఎన్నికల్లో కీలకంగా ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఊపు తెచ్చారు. కేసీఆర్‌ను ఢీకొనాలంటే టీడీపీ బలం కూడా కాంగ్రెస్‌కు తోడుచేయాలనే భావనతో చంద్రబాబు ఉన్నట్టు సమాచారం.

119 నియోజకవర్గాల్లో పోటీ చేస్తాం

- విద్యార్థుల రాజకీయ పార్టీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని 119 నియోజక వర్గాల్లో విద్యార్థుల రాజకీయ పార్టీ (వీఆర్‌పీ) పోటీ చేస్తున్నదని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వై సునిల్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులతో పాలక పార్టీలు ఆటలాడుకుంటున్నాయనీ, వారి భవిష్యత్‌పై కించిత్తు సానుభూతికూడా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు లేదని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో పోటీ చేసి 'మన భవిష్యత్‌ను మనమే తీర్చిదిద్దుకోవాలి'అని నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. నిరుద్యోగ వ్యతిరేక పార్టీలను ఓడించాలన్నారు. 50 మంది అభ్యర్థులకు 'బీ' ఫామ్‌లు అందజేశారు. వీఆర్‌పీ ఎన్నికల ప్రణాళికను విడుదల చేశారు. కార్యక్రమంలో 50 మంది అభ్యర్థులతో పాటు నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ మనోజ్ కుమార్, తెలంగాణ విద్యార్థి సంఘాల అధ్యక్షులు ఎస్ సురేశ్‌కుమార్, తెలంగాణ ప్రొఫెషనల్ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షులు నవీన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములను క్రమబద్ధీకరిస్తాం

- కర్నాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు థ్యాంక్స్ :ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ నర్సాపూర్

బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూములను క్రమబద్ధీకరించి అమ్ముకునే అవకాశం కల్పిస్తామని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం మెదక్ జిల్లా నర్సాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార శంఖారావం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందిందన్నారు. స్వయాన ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలంగాణకు వచ్చిన సందర్భంగా కర్నాటకలో రైతులకు ఐదు గంటల కరెంటు ఇస్తున్నామని నిజం ఒప్పుకున్నారన్నారు. నిజం ఒప్పుకున్నందుకు ఆయనకు థ్యాంక్స్ చెప్పారు. డీకే శివకుమార్ మాటలతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి సమాధి కట్టిందన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి, లేబర్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మెన్ దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీత రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ చంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మానవతావాది కొలిపాక బాలయ్య

- తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మెన్ నందిని సిధారెడ్డి



నవతెలంగాణ-జనగామ

విలువలతో కూడిన ఆదర్శ మానవతావాది కొలిపాక బాలయ్య అని తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మెన్ నందిని సిధారెడ్డి అన్నారు. కవులు కళాకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా సమన్వయంతో జనగామలోని ఓం సాయి గార్డెన్స్‌లో కవి, రచయిత, విశ్రాంత ఆదర్శ ఉపాధ్యాయులు కొలిపాక బాలయ్య 85వ జన్మదిన వేడుకలు, వారు రచించిన నా జీవన ప్రస్థానం(ఆత్మకథ), భావ విపంచిక (మినీ కవితలు) పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని డాక్టర్ పోరెడ్డి రంగయ్య అధ్యక్షతన జరిగిన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు పుస్తకాలను డాక్టర్ నందిని సిధారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం 'నా జీవన ప్రస్థానం' పుస్తక సమీక్షను పెట్లోజు సోమేశ్వరాచారి, 'భావ విపంచిక' పుస్తక సమీక్షను పానుగంటి రామ్మూర్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ.. విలువలతో బతికిన బాలయ్య లాంటి వాళ్ళ ఆదర్శాలకు మనం కట్టబడి ఉండాలన్నారు. కవిత్వం అందరిని కలుపుతుందని, రాజకీయం అందర్నీ విడదీస్తుందని తెలిపారు. మనిషి మానవతావాదిగా ఉండాలని, సాహిత్యకారులు ప్రతిదాన్ని ఒక హిత సభగా మార్చుకోవాలని కోరారు. కాగా, కొలిపాక బాలయ్య 85వ జన్మదిన సందర్భంగా 85 మందికి వివిధ రంగాల్లో విశిష్ట పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ బలరాం నాయక్, ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ కే రామకృష్ణ, జి. నరసింహారావు, డాక్టర్ లింగంపల్లి రామచంద్ర, డాక్టర్ పెద్ది వెంకటయ్య గౌడ్, నల్ల విష్ణువర్ధన్ రెడ్డి, నడికట్టు మహేందర్ రెడ్డి, జి. కృష్ణ, అయిలా సోమనసింహ చారి, కోడం కుమారస్వామి, లగిశెట్టి ప్రభాకర్, మహంకాళి రాజేశ్వర్, విజయ్ కుమార్ బజాజ్, పొట్టబత్తిని భాస్కర్, కొలిపాక బాలయ్య పూర్వ విద్యార్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


అమాత్యుల పని తీరుపై అసంతృప్తి

- ఆ ముగ్గురిపై సీఎం నజర్
- సామర్థ్యాల మేరకు పని చేయటం లేదంటూ ఆక్షేపణ
- నియోజకవర్గం దాటి రాకపోవటంపై ఆందోళన
- నలుగుర్ని గెలిపించే బాధ్యత కూడా తీసుకోకపోతే ఎలా అంటూ ఆవేదన
- బీసీల్లో సమాంతర నాయకత్వాన్ని తయారు చేసేందుకు యోచన
- నేతలతో కీలక సమావేశాలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'మిమ్మల్ని, మీ సామర్థ్యాలను నమ్మి మీకు మంత్రి పదవులనిచ్చాం. కానీ మీరు మేం ఆశించిన స్థాయిలో పని చేయటం లేదు. మీమీ నియోజకవర్గాల్లో గెలవటమేగాక ఒక్కొక్కరు నాలుగేసి స్థానాల బాధ్యత తీసుకుని పని చేయాలి. అక్కడ మన అభ్యర్థులను గెలిపించి తీసుకు రావాలి. కానీ అందుకు భిన్నంగా మీరు మీ నియోజకవర్గాన్ని చూసుకోవటమే కష్టంగా మారింది. మీ కోసం ఇంకో నాయకుడు ప్రచారం చేయాల్సిన పరిస్థితి...' అంటూ రాష్ట్ర క్యాబినెట్‌లో కీలకంగా ఉన్న ముగ్గురు మంత్రులపై బీఆర్ఎస్ బాస్, సీఎం కేసీఆర్ సీరియస్ అయ్యారు. సామాజిక తరగతుల ప్రాతిపదికన, ఆ పొందికల ఆధారంగా మంత్రి పదవులనిస్తే... శక్తి సామర్థ్యాల మేరకు పని చేయటం లేదనీ, ఫలితంగా పార్టీకి నష్టం కలుగుతోందంటూ ఆయన వారిని మందలించారు. అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం హైదరాబాద్‌తోపాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలకు చెందిన అమాత్యుల్లో కొందరి పని తీరుపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఎన్నికల వేళ జిల్లా మొత్తం తిరిగి, ఎప్పటికప్పుడు అభ్యర్థుల ప్రచారం, నియోజకవర్గాల్లో గెలుపోటముల పరిస్థితి గురించి సమాచారం సేకరించి, రాష్ట్ర కేంద్రానికి పంపాల్సిన మంత్రులు... కేవలం తమ తమ నియోజకవర్గాలకే పరిమితం కావటంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. రాష్ట్రంలోని జనాభాలో బీసీల శాతం 53 శాతంగా ఉంది. అందులో ముదిరాజ్, యాదవ, గొల్లకుర్మ, మున్నూరు కాపు, గౌడ జనాభాయే 63 శాతంగా నమోదైంది. ఈ క్రమంలో ఆయా తరగతులకు ప్రాతినిధ్యం ఉండాలనే ఉద్దేశంతో మంత్రివర్గంలో స్థానం కల్పించినట్టు బీఆర్ఎస్ చెబుతోంది. ఆ క్రమంలో ఆయా సామాజిక వర్గాలకు చెందిన వారికి క్యాబినెట్‌లో పెద్ద పీట వేశారు. అయినా ఈ పదేండ్ల కాలంలో తాము ఆశించిన మేర బీసీల్లో నాయకత్వం ఎదగలేదని ఆ పార్టీ అధిష్టానం భావిస్తోంది. సంబంధిత మంత్రులు అనుకున్నంత స్థాయిలో రాణించటం లేదంటూ ఇటీవల నిర్వహించిన అంతర్గత సమావేశాల్లో సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించినట్టు సమాచారం. 'బీసీలకు సీట్లు ఇవ్వకపోతే ఇవ్వలేదని బదనాం చేస్తున్నరు.. ఇస్తే వారిని గెలిపించి తీసుకురావాల్సిన వారు చోద్యం చూస్తున్నారు. అయినా బీసీల జనాభా రీత్యా మొత్తం 23 మందికి సీట్లిచ్చాం...' అని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిసింది. గతంలో మంత్రివర్గంలో ఉన్న ఈటల రాజేందర్ పార్టీ మారి.. బీజేపీలో చేరిన సంగతి విదితమే. ఆ తర్వాత బండ ప్రకాశ్... శాసన మండలి చైర్మెన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో మిగతా బీసీ నేతలు, ఆ సామాజిక తరగతికి చెందిన మంత్రులు... కేవలం తమ నియోజకవర్గానికే పరిమితమవటంపై సీఎం గుస్సా అవుతున్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్ అవసరాల రీత్యా సమాంతర నాయకత్వాన్ని తయారు చేయాలని ఆయన భావిస్తున్నారు. ఈ మేరకు బీసీల్లోని వివిధ సెక్షన్లకు చెందిన నేతలతో సీఎం ఇప్పటికే పలు దఫాలు చర్చలు, సమాలోచనలు జరిపినట్టు తెలిసింది. ఈ చర్చల్లో వివిధ కార్పొరేషన్ల చైర్మెన్లు దూదిమెట్ల బాలరాజు, పల్లె రవికుమార్, పిట్టల రవీందర్, మెట్టు శ్రీనివాస్, గూడూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నట్టు సమాచారం. వీరిని ఇప్పుడు ఎన్నికల పనిలోనూ పెట్టాలని గులాబీ దళపతి నిర్ణయించారు. పలు నియోజకవర్గాల బాధ్యతలను కూడా వారికి అప్పగించనున్నారని తెలిసింది.





ప్రపంచకప్‌లో నేడు
అఫ్గనిస్థాన్ x శ్రీలంక
వేదిక : పుణె
సమయం : మ॥ 2.00
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..

స్పిన్ దిగ్గజం యాదిలో..



లక్నో: భారత క్రికెట్ స్పిన్ దిగ్గజం, మాజీ కెప్టెన్ బిషన్ సింగ్ బేడికి రోహిత్‌సేన సముచిత గౌరవం అందించింది. ఐసీసీ ప్రపంచకప్ గ్రూప్ దశ మ్యాచ్‌లో బేడికి గౌరవ సూచకంగా నల్ల బ్యాడ్జిలతో టీమ్ ఇండియా బరిలోకి దిగింది. 1967-1979లో భారత్‌కు 67 టెస్టుల్లో ప్రాతినిథ్యం వహించిన బేడి 266 వికెట్లు పడగొట్టాడు. పది వన్డేల్లోనూ మాయ చేసిన బేడి భారత తొలి వన్డే విజయంలో కీలక పాత్ర పోషించారు. అమృత్‌సర్‌లో జన్మించిన బిషన్ సింగ్ బేడి.. 77 ఏండ్ల వయసులో గత సోమవారమే కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లో బ్లాక్ ఆర్మ్‌బ్యాండ్స్ ధరించిన భారత క్రికెటర్లు దిగ్గజ క్రికెట్‌కు ఘన నివాళి అర్పించారు.

సెమీస్ ఒక్కటే కాదు!

చాంపియన్స్ ట్రోఫీ బెర్త్‌లు సైతం



దుబాయ్ : 2023 ఐసీసీ ప్రపంచకప్ రసవత్తర సమరాలు, సంచలన ఫలితాలతో సాగుతోంది. పది జట్లు పోటీపడుతున్న మెగా ఈవెంట్ గ్రూప్ దశలో టాప్-4లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. ఈ ప్రపంచకప్ గ్రూప్ దశ సమరం సెమీస్ బెర్త్‌కే పరిమితం కాదు. అంతకుమించి.. అని ఐసీసీ ఎప్పుడో తేల్చేసింది. అవును, టాప్-4లో నిలిచే అవకాశం లేదని దిగులు చెందాల్సిన అవసరం లేదు. ప్రపంచకప్‌లో టాప్-7లో నిలిచిన జట్లు 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి నేరుగా అర్హత సాధించనున్నాయి. గతంలో వన్డే ర్యాంకింగ్స్ ఆధారంగా అర్హత నిర్ణయించగా.. ఐసీసీ ఆ నిబంధనల్లో మార్పులు చేసింది. అసలు ప్రపంచకప్‌కు అర్హత సాధించని వెస్టిండీస్, జింబాబ్వే, స్కాట్లాండ్‌లు చాంపియన్స్ ట్రోఫీపై ఆశలు వదులుకోవాల్సిందే. దీంతో పాయింట్ల పట్టికలో దిగువన నిలిచిన జట్లు సైతం టాప్-7లో నిలిచేందుకు అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధం కానున్నాయి. 2017 చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో భారత్‌పై విజయంతో పాకిస్థాన్ విజేతగా నిలిచింది. 2025 చాంపియన్స్ ట్రోఫీకి డిఫెండింగ్ చాంపియన్ పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుంది.

తెలంగాణకు జాతీయ క్రీడలు!

● ఐఓఏ కార్యదర్శిని కోరిన జగన్



హైదరాబాద్ : జాతీయ క్రీడల ఆతిథ్య హక్కులను తెలంగాణకు ఇవ్వాలని భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) ప్రధాన కార్యదర్శి, తాత్కాలిక సీఈవో కళ్యాణ్ చౌబేను భారత హ్యాండ్‌బాల్ సంఘం (హెచ్ఏఐ) జాతీయ కార్యదర్శి అర్శినపల్లి జగన్‌మోహన్ రావు కోరారు. ఐ-లీగ్ (ఫుట్‌బాల్)లో శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సీ, నెరోకా ఎఫ్‌సీతో మ్యాచ్‌ను చూసేందుకు ఏఐఎఫ్ఎఫ్ అధ్యక్షుడిగా హైదరాబాద్‌కు వచ్చిన కళ్యాణ్ చౌబేతో కలిసి జగన్‌మోహన్ రావు నగర శివార్లలోని డెక్కన్ ఎరీనాకు వచ్చారు. రానున్న నాలుగేండ్లలో ఓసారి జాతీయ క్రీడల ఆతిథ్య హక్కులను తెలంగాణకు ఇవ్వాలని జగన్ కోరగా.. కళ్యాణ్ చౌబే సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన (హెచ్‌సీఏ) అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జగన్‌మోహన్‌రావును కళ్యాణ్ చౌబే అభినందించారు.

సిక్సర్‌తో సెమీస్‌కు!



జో రూట్ (0) వికెట్‌తో గర్జిస్తున్న జస్‌ప్రీత్ బుమ్రా (3/32)

- సెమీఫైనల్లో టీమ్ ఇండియా
- ఇంగ్లాండ్‌పై ఘన విజయం
- రాణించిన రోహిత్, షమి

ఐసీసీ 2023 ప్రపంచకప్

టీమ్ ఇండియా 'సిక్సర్' కొట్టింది. ప్రపంచకప్ గ్రూప్ దశలో వరుసగా ఆరో విజయం సాధించింది. 2023 ఐసీసీ ప్రపంచకప్‌లో సెమీఫైనల్స్‌కు చేరుకున్న తొలి జట్టుగా నిలిచింది. లక్నోలో డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లాండ్‌ను చిత్తు చేసిన ఆతిథ్య భారత్ 100 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. రోహిత్ శర్మ (87), సూర్య కుమార్ (49) మెరుపులతో తొలుత భారత్ 229 పరుగులు చేయగా.. షమి, బుమ్రా, కుల్దీప్ త్రయం ఛేదనలో ఇంగ్లాండ్‌ను కట్టడి చేశారు. ఆరో విజయంతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరిన భారత్.. ఆదివారం దక్షిణాఫ్రికాతో తలపడనుంది.

నవతెలంగాణ-లక్నో

అజేయ భారత్. ప్రపంచకప్‌లో టీమ్ ఇండియా ఓటమెరుగని జైత్రయాత్ర కొనసాగుతోంది. ఆదివారం లక్నోలో ప్రపంచకప్ గ్రూప్ దశ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లాండ్‌ను భారత్ చిత్తు చేసింది. 100 పరుగుల తేడాతో ఏకపక్ష విజయం సాధించింది. 230 పరుగుల ఛేదనలో ఇంగ్లాండ్ 34.5 ఓవర్లలో 129 పరుగులకే కుప్పకూలింది. పేసర్లు మహ్మద్ షమి (4/22), బుమ్రా (3/32) సహా స్పిన్నర్ కుల్దీప్ (2/24) మాయ చేయటంతో ఇంగ్లాండ్ కుదేలైంది. లివింగ్‌స్టోన్ (27), మలన్ (16), డెవిడ్ విల్లే (16) ఆ జట్టులో టాప్ స్కోరర్లు. జో రూట్ (0), బెన్ స్టోక్స్ (0), జోశ్ బట్లర్ (10) చేతులెత్తేశారు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 229 పరుగులు చేసింది. కెప్టెన్ రోహిత్ శర్మ (87, 101 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్థ సెంచరీతో మెరువగా.. సూర్యకుమార్ యాదవ్ (49, 47 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), కెఎల్ రాహుల్ (39, 58 బంతుల్లో 3 ఫోర్లు) విలువైన ఇన్నింగ్స్‌లు ఆడారు. భారత్ తొలి ఐదు విజయాలు ఛేదనలో సాధించగా.. ఈ మ్యాచ్‌లోనే లక్ష్యాన్ని కాపాడుకుని గెలుపొందారు. రోహిత్ శర్మ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

18000 రోహిత్ శర్మ 18000 (మూడు ఫార్మాట్లు)పరుగుల క్లబ్‌లో చేరాడు. ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లో రోహిత్ (477వ ఇన్నింగ్స్) ఈ ఘనత సాధించాడు. టెస్టుల్లో 3677, టీ20ల్లో 3853, వన్డేల్లో 10470 పరుగులు బాదాడు. సచిన్, ద్రవిడ్, గంగూలీ, కోహ్లి తర్వాత 18 వేల పరుగులు చేసిన ఐదో భారత క్రికెటర్‌గా రోహిత్ శర్మ నిలిచాడు.

ఇంగ్లాండ్ చతికిల

230 పరుగుల లక్ష్యం. ఆ పిచ్‌పై పెద్ద కష్టం కాదు. దీంతో ఇంగ్లాండ్‌కు ఓ విజయ అవకాశం దక్కిందనే అనుకున్నారు. కానీ బట్లర్‌సేనకు లక్ష్యం ఎంత చిన్నదైనా కొండగానే కనిపిస్తోంది!. పవర్‌ప్లేలో పేసర్లు బుమ్రా, షమి నిప్పులు చెరుగగా.. మిడిల్ ఓవర్లలో మాయగాళ్లు కుల్దీప్, జడేజా మ్యాజిక్ చేశారు. క్రమం తప్పకుండా వికెట్లు కూల్చిన భారత బౌలర్లు ఇంగ్లాండ్‌కు కోలుకునే అవకాశం ఇవ్వలేదు. ఆరంభంలో 30/0తో సాఫీగా సాగుతున్న ఇన్నింగ్స్ ఒక్కసారిగా 39/4తో పతనం అంచున నిలిచింది. ఓపెనర్లు జానీ బెయిర్‌స్టో (14), డెవిడ్ మలాన్ (16) తొలి వికెట్‌కు 30 పరుగులు జోడించారు. బుమ్రా వరుస బంతుల్లో విజృంభించటంతో ఇంగ్లాండ్‌కు కోలుకోలేని దెబ్బ పడింది. మలాన్ (16), జో రూట్ (0) వరుస బంతుల్లో అవుటయ్యారు. మహ్మద్ షమి సైతం తన బౌలింగ్‌లో వరుస బంతుల్లో వికెట్లు పడగొట్టాడు. బెన్ స్టోక్స్ (0) వికెట్లను గిరాటేసిన షమి.. జానీ బెయిర్‌స్టో (14)ను సైతం సాగనంపాడు. వరుసగా వికెట్లు పడగొట్టిన భారత్.. మ్యాచ్‌ను లాగేసుకుంది. కెప్టెన్ జోశ్ బట్లర్ (10), లియాం లివింగ్‌స్టోన్ (27)లు కుల్దీప్ మాయలో పడ్డారు. క్రిస్ వోక్స్ (10) జడేజా ఓవర్లో స్టంపౌట్‌గా నిష్క్రమించాడు. 98 పరుగులకే 8 వికెట్లు కోల్పోయిన ఇంగ్లాండ్.. ఆ తర్వాత ఓటమి అంతరం తగ్గించుకునేందుకు పోరాడింది.

2 ఐసీసీ ప్రపంచకప్ చరిత్రలో తొలి పది ఓవర్లలోనే టాప్-4 బ్యాటర్లలో ముగ్గురు క్లీన్‌బౌల్డ్ కావటం ఇది రెండోసారి. ఇంగ్లాండ్ 9.1 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయింది. 2007లో వెస్టిండీస్, జింబాబ్వే మ్యాచ్‌లోనూ టాప్‌లో ముగ్గురు బ్యాటర్లు బౌల్డయ్యారు.

రాణించిన రోహిత్, సూర్య

పేస్‌కు అనుకూలించే పిచ్‌పై తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన టీమ్ ఇండియాకు ఇంగ్లాండ్ పేసర్లు షాక్ ఇచ్చారు. 40 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన భారత్.. కష్టాల్లో కూరుకుంది. పవర్‌ప్లేలో పేసర్లు క్రిస్ వోక్స్, డెవిడ్ విల్లే పరుగుల నియంత్రణతో ఒత్తిడి పెంచగా.. స్పిన్నర్ ఆదిల్ రషీద్ మాయ చేశాడు. ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (9), విరాట్ కోహ్లి (0), శ్రేయస్ అయ్యర్ (4) విఫలమయ్యారు. విరాట్ కోహ్లి పరుగుల ఖాతా తెరువకుండానే నిష్క్రమించగా.. వోక్స్ పేస్‌కు అయ్యర్, గిల్ పడిపోయారు. ఈ పరిస్థితుల్లో రోహిత్ శర్మ (87) కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. కెఎల్ రాహుల్ (39)తో కలిసి నాల్గో వికెట్‌కు 91 పరుగుల భాగస్వామ్యం నిర్మించాడు. 14.2 ఓవర్లలో 50 పరుగుల మార్క్ చేరిన భారత్.. ఆ తర్వాత ఏ దశలోనూ రన్‌రేట్ పుంజుకోలేదు. ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో 66 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన రోహిత్ శర్మ స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. కెఎల్ రాహుల్ సమయోచిత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. లక్నో పిచ్‌పై మంచి అవగాహన కలిగిన రాహుల్.. మూడు ఫోర్లతో మెరిశాడు. సూర్యకుమార్ యాదవ్ (49) జట్టులో స్థానానికి న్యాయం చేశాడు. జట్టు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న వేళ విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. పది ఫోర్లు, 3 సిక్సర్లతో స్పీడ్ పెంచిన రోహిత్ శర్మ.. శతకానికి 13 పరుగుల దూరంలో వికెట్ కోల్పోయాడు. మరో ఎండ్‌లో సూర్య నిలువటంతో భారత్ 260 పరుగులైనా చేసేలా కనిపించింది. కానీ రవీంద్ర జడేజా (8) వికెట్‌తో ఆ ఆశలు ఆవిరయ్యాయి. నాలుగు ఫోర్లు, ఓ సిక్స్ బాదిన సూర్య అర్థ సెంచరీ ముంగిట వికెట్ చేజార్చుకున్నాడు. టెయిలెండర్లలో జస్‌ప్రీత్ బుమ్రా (16), కుల్దీప్ యాదవ్ (9 నాటౌట్) రాణించారు. బుమ్రాతో కలిసి సూర్య 25 పరుగులు జోడించగా.. కుల్దీప్‌తో కలిసి బుమ్రా 21 పరుగులు సాధించాడు. దీంతో భారత్ 50 ఓవర్లలో 229 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ బౌలర్లలో డెవిడ్ విల్లే (3/45) మూడు వికెట్లు పడగొట్టగా.. క్రిస్ వోక్స్ (2/33), ఆదిల్ రషీద్ (2/35) రాణించారు.

భారత్ ఇన్నింగ్స్ : రోహిత్ శర్మ (సి) లివింగ్‌స్టోన్ (బి) రషీద్ 87, శుభ్‌మన్ గిల్ (బి) క్రిస్ వోక్స్ 9, విరాట్ కోహ్లి (సి) బెన్ స్టోక్స్ (బి) డెవిడ్ విల్లే 0, శ్రేయస్ అయ్యర్ (సి) మార్క్‌వుడ్ (బి) క్రిస్ వోక్స్ 4, కెఎల్ రాహుల్ (సి) బెయిర్‌స్టో (బి) డెవిడ్ విల్లే 39, సూర్యకుమార్ యాదవ్ (సి) క్రిస్ వోక్స్ (బి) డెవిడ్ విల్లే 49, రవీంద్ర జడేజా (ఎల్బీ) రషీద్ 8, మహ్మద్ షమి (సి) బట్లర్ (బి) మార్క్‌వుడ్ 1, జస్‌ప్రీత్ బుమ్రా రనౌట్ 16, కుల్దీప్ యాదవ్ నాటౌట్ 9, ఎక్స్‌ట్రాలు : 7, **మొత్తం :(50 ఓవర్లలో 9 వికెట్లకు) 229.**

వికెట్ల పతనం : 1-26, 2-27, 3-40, 4-131, 5-164, 6-182, 7-183, 8-208, 9-229.

బౌలింగ్ : డెవిడ్ విల్లే 10-2-45-3, క్రిస్ వోక్స్ 9-1-33-2, ఆదిల్ రషీద్ 10-0-35-2, మార్క్‌వుడ్ 9-1-46-1, లివింగ్‌స్టోన్ 4-1-29-0, మొయిన్ అలీ 8-0-37-0.

ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ : జానీ బెయిర్‌స్టో (బి) మహ్మద్ షమి 14, డెవిడ్ మలాన్ (బి) బుమ్రా 16, జో రూట్ (ఎల్బీ) బుమ్రా 0, బెన్ స్టోక్స్ (బి) మహ్మద్ షమి 0, జోశ్ బట్లర్ (బి) కుల్దీప్ యాదవ్ 10, మొయిన్ అలీ (సి) రాహుల్ (బి) మహ్మద్ షమి 15, లియాం లివింగ్‌స్టోన్ (ఎల్బీ) కుల్దీప్ యాదవ్ 27, క్రిస్ వోక్స్ (స్టంప్డ్) రాహుల్ (బి) జడేజా 10, డెవిడ్ విల్లే నాటౌట్ 16, ఆదిల్ రషీద్ (బి) మహ్మద్ షమి 13, మార్క్‌వుడ్ (బి) బుమ్రా 0, ఎక్స్‌ట్రాలు : 8, **మొత్తం :(34.5 ఓవర్లలో ఆలౌట్) 129.**

వికెట్ల పతనం : 1-30, 2-30, 3-33, 4-39, 5-52, 6-81, 7-98, 8-98, 9-122, 10-129.

బౌలింగ్ : జస్‌ప్రీత్ బుమ్రా 6.5-1-32-3, మహ్మద్ సిరాజ్ 6-0-33-0, మహ్మద్ షమి 7-2-22-4, కుల్దీప్ యాదవ్ 8-0-24-2, రవీంద్ర జడేజా 7-1-16-1.



కెప్టెన్సీ ఇన్నింగ్స్ : రోహిత్ శర్మ (87)

నవచిత్రం

మెప్పించే కామెడీ డ్రామా



సుహాస్, శివాని నాగరం

సుహాస్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు'. ఈ చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. దుశ్యంత్ కటికినేని దర్శకుడు. ఈ సినిమా ఫస్ట్ సింగిల్ 'గుమ్మా..' ప్రోమోను మేకర్స్ శనివారం రిలీజ్ చేశారు. పూర్తి లిరికల్ సాంగ్‌ను ఈ నెల 30న విడుదల చేయబోతున్నారు. 'గుమ్మా..' సాంగ్‌కు రెహ్మాన్ లిరిక్స్ అందించగా, శేఖర్ చంద్ర మ్యూజిక్ అందించడంతోపాటు పాడారు. 'ఎట్టా ఎట్టనే ఆపేది ఎట్టనే ఎప్పుడెప్పుడంటు గుండె డప్పు కొట్టెనే..సుట్టూ పక్కల సూసేది ఎట్టనే పట్టలేని మైకమేదో నన్ను సుట్టెనే..' అంటూ క్యాచీ కంపోజిషన్‌తో ఆకట్టుకుందీ సాంగ్ ప్రోమో.

కామెడీ డ్రామా కథతో తెరకెక్కుతున్నఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ తుది దశలో ఉంది. త్వరలోనే థియేటర్స్ ద్వారా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. సుహాస్, శివాని నాగరం, శరణ్య ప్రదీప్, జబర్దస్త్ ప్రతాప్ భండారి, గోపరాజు రమణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం - శేఖర్ చంద్ర, సినిమాటోగ్రఫీ - వాజిద్ బేగ్, ఎడిటింగ్ - కొదాటి పవన్ కల్యాణ్.

భిన్న ప్రేమకథ..

కిషోర్ కేఎస్ డి, దియా సితెపల్లి హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ప్రేమకథ'.

టాంగా ప్రొడక్షన్స్ ఎల్ఎల్ పీ, సినీ వ్యాలీ మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి విజయ్ మట్టపల్లి, సుశీల్ వాజపిల్లి, శింగనమల కల్యాణ్ నిర్మాతలు. ఉపేందర్ గౌడ్ ఎర్ర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. శివశక్తి రెడ్ డీ దర్శకత్వం వహిస్తున్నారు.

ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను డైరెక్టర్ హరీశ్ శంకర్ రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ బాగుందని, సినిమా సూపర్ హిట్ కావాలని మూవీ టీమ్‌కు ఆయన బెస్ట్ విషెస్ తెలిపారు. వైవిధ్యమైన లవ్ స్టోరీతో నేటితరం యువ ప్రేక్షకులకు నచ్చేలా రూపొందిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. త్వరలోనే థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. రాజ్ తిరందాసు, వినయ్ మహదేవ్, నేత్ర సాధు తదితరులు నటిస్తున్నారు.



దియా సితెపల్లి, కిషోర్ కేఎస్‌డి



సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మ

హమ్మా హమ్మా.. సందడి షురూ

సందీప్ కిషన్, డైరెక్టర్ విఐ ఆనంద్ రెండవ సారి కలసి చేస్తున్న ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం 'ఊరు పేరు భైరవకోన'. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తుండగా, ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత.

శేఖర్ చంద్ర ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇటీవల విడుదలై మొదటి సింగిల్ 'నిజమే నే చెబుతున్నా' వైరల్ హిట్ అయ్యింది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ శనివారం రెండవ పాట 'హమ్మా హమ్మా..'ను విడుదల చేశారు. ఇది లీడ్ పెయిర్- సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మపై చిత్రీకరించిన బ్యూటీఫుల్, పెప్పీ నంబర్. వర్ష బొల్లమ్మతో గాఢమైన ప్రేమలో ఉన్న సందీప్ కిషన్ ఆమె పట్ల తన భావాలను పాటలో అందంగా వ్యక్తం చేశారు. సందీప్ కిషన్ ఉత్సాహంగా కనిపించగా, వర్ష అందంగా ఉంది. వీరిద్దరూ కలిసి ముచ్చటగా కనిపించారు.

శేఖర్ చంద్ర, తిరుపతి జవానా సాహిత్యం అందించగా, రామ్ మిరియాల తన అద్భుతమైన వాయిస్‌తో అదనపు ఎనర్జీని తీసుకువచ్చారు. పాటలో విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి అని చిత్ర బృందం తెలిపింది. కావ్య థాపర్ మరో కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే , దర్శకత్వం: విఐ ఆనంద్, సమర్పణ: అనిల్ సుంకర, నిర్మాత: రాజేష్ దండా, సహ నిర్మాత: బాలాజీ గుత్తా, సంగీతం: శేఖర్ చంద్ర, డీవోపీ: రాజ్ తోట, ఎడిటర్: ఛోటా కె ప్రసాద్, ఆర్ట్ డైరెక్టర్: ఎ రామాంజనేయులు, సంభాషణలు: భాను భోగవరపు, నందు సవిరిగాన.

చంద్రబాబుకు ఐటీ ఉద్యోగుల మద్దతు

గచ్చిబౌలి స్టేడియంలో సీబీఎన్ గ్రాటిట్యూట్ కాన్సెర్ట్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే హైదరాబాద్‌కు అంతర్జాతీయ ఐటీ కంపెనీలు వచ్చాయని ఐటీ ఉద్యోగులు అన్నారు. హైటెక్ సిటీ సైబర్‌టవర్స్ సిల్వర్‌జూబ్లీ వేడుకల్లో భాగంగా చంద్రబాబుకు కృతజ్ఞతలు చెప్పేందుకు ఆదివారం గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో ఐటీ ఉద్యోగులు సీబీఎన్ గ్రాటిట్యూడ్ కాన్సెర్ట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఐటీ ఉద్యోగులు, మద్దతుదారులు, పార్టీ అభిమానులు కుటుంబాలతోసహా భారీగా తరలివచ్చారు. నందమూరి కుటుంబ సభ్యులు నందమూరి రామకృష్ణ, బాలకృష్ణ భార్య వసుంధరాదేవి, గారపాటి లోకేశ్వరి, ఎంపీ రఘురామకృష్ణంరాజు, ఆంధ్రప్రదేశ్ పరిరక్షణ సమితి అధ్యక్షులు కొలికపూడి శ్రీనివాస్, మాజీ ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావు, సినీ నిర్మాత బండ్ల గణేష్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, దర్శకులు బోయపాటి శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబుపై స్పెషల్ వీడియో ప్రదర్శించారు. ప్రముఖ సంగీత దర్శకులు అనూప్ రూబెన్స్ టీమ్ ఆధ్వర్యంలో సంగీత విభావరి నిర్వహించారు. సైబర్ టవర్స్ నిర్మాణం, ఐటీ అభివృద్ధిలో చంద్రబాబు కృషిని తెలియజేసేలా ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ సెల్‌ఫోన్ల లైటింగ్‌తో చంద్రబాబుకు ఐటీ ఉద్యోగులు మద్దతు తెలిపారు.

రండి...చూపిస్తాం...

(మొదటిపేజీ తరువాయి)

అమలవుతాయని స్పష్టంచేశారు. ఓట్ల కోసం ఇస్తున్న హామీలు కావు. పేదల బతుకుల్లో బాగు కోసం ఇస్తున్న గ్యారంటీలని తెలిపారు. సంగారెడ్డి, మెదక్ నియోజకవర్గాల్లో ఆదివారం నిర్వహించిన విజయభేరి ఎన్నికల ప్రచార సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.

రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా సోనియాగాంధీకి కేసీఆర్ మాట ఇచ్చి తప్పిన విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలుసన్నారు. సోనియా గాంధీ మాత్రం ఏపీలో పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో వెనక్కు తగ్గలేదని గుర్తు చేశారు. మెదక్ అంటే స్వర్గీయ ఇందిరాగాంధీకి ఎంతో ఇష్టమని, ఇక్కడి నుంచి పోటీ చేసి దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేదల కోసం పనిచేస్తోందన్నారు. బ్యాంకులు జాతీయం చేసి ఫ్యాక్టరీలను నెలకొల్పిన చరిత్ర కాంగ్రెస్‌దేనన్నారు. రైతు కూలీల కోసం ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చామన్నారు. పది పాయింట్ల ప్రోగ్రాం వంటి నిర్ణయాలు చేశామన్నారు. తెలంగాణ ఎవరిచ్చారు.. ఎవరి కోసం ఇచ్చామని ప్రశ్నించారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్ ఉందని, కేసీఆర్ అధికారంలోకి రాగానే ఉన్న సొమ్మును తనకు నచ్చినట్టు ఖర్చు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. తెలంగాణలో ఒక్కో వ్యక్తిపై రూ.5 లక్షల అప్పు చేసి పెట్టారని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరముందన్నారు. కర్నాటకలో ఇచ్చిన హామీల గురించి తెలంగాణ ప్రజల్లో గందరగోళం సృష్టించేలా కేసీఆర్, కేటీఆర్, మంత్రులు మాట్లాడుతున్నారన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, కూలీల సమస్యలు తీరాలంటే.. ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సంగారెడ్డిలో జగ్గారెడ్డిని 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. సోనియా గాంధీ ఆరు గ్యారంటీలు ఇచ్చారని అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్నారు. కర్నాటకలో హామీల అమలును చూసేందుకు వస్తానంటే బస్సులు సిద్ధంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ్మ, సంగారెడ్డి అభ్యర్థి, ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి, మల్కాజిగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్, నర్సాపూర్, దుబ్బాక అభ్యర్థులు మైనంపల్లి రోహిత్‌రావు, ఆవుల రాజిరెడ్డి, చెరుకు శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నోటా తీసెయ్యాలి

ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ భఘేల్



రాయ్‌పూర్ : ఎన్నికల్లో 'నోటా' ఆప్షన్‌పై ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ భఘేల్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'నోటా'ను తీసేయాలన్నారు. ఆ ఆప్షన్‌పై అసంతృప్తిని వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం 2013లో ఈవీఎంలపై నోటాను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు నోటాపై ఛత్తీస్‌గఢ్ సీఎం చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. " కొన్ని సందర్భాల్లో గెలుపు, ఓటముల (ఇద్దరు అభ్యర్థుల మధ్య) కంటే నోటాకే ఎక్కువ ఓట్లు పోల్ అవుతున్నాయి. ఎన్నికల కమిషన్ దీనిపై దృష్టి సారించాలి" అని రాయ్‌పూర్‌లో నిర్వహించిన విలేకరులు సమావేశంలో ఆయన అన్నారు. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ఎన్నికలు నవంబర్ 7, 17 తేదీలలో రెండు దశల్లో జరగనున్నాయి.



ఫిట్‌నెస్‌తో పాటు...



మనం చేసే ఎక్సర్‌సైజ్‌లలో చాలా వరకు మన శరీరం, కండరాలు, కీళ్లను బలంగా చేసేవే. ఇందు కోసం జిమ్‌కే వెళ్లాల్సిన అవసరం లేదు. కొన్ని రకాల సాధారణ వ్యాయామాలు... మన ఫిట్‌నెస్ పెంచడంతోపాటూ అందాన్ని కూడా ఇనుమడింపజేస్తాయి.

- వేగంగా నడవడాన్ని బ్రిస్క్ వాకింగ్ అంటారు. సాధారణంగా మనం రోజూ నడిచేది క్యాజువల్ వాకింగ్. అలా నడిస్తే శరీరంలో కొవ్వు కరుగుతుందే తప్ప అద్భుతమైన ప్రయోజనాలేవీ కనిపించవు. అదే బ్రిస్క్ వాకింగ్ చేస్తే మాత్రం ముఖంలో కాంతి పెరుగుతుంది. చర్మకాంతి మెరుగవుతుంది. ఇందుకు కారణం ఏంటన్నదానిపై సైంటిస్టులు పరిశోధిస్తున్నారు.
- మనం వేగంగా నడుస్తున్నప్పుడు మన గుండె వేగంగా పనిచేస్తుంది. ఫలితంగా రక్త సరఫరా మెరుగవుతుంది. గుండె, రక్తానికి ఎక్కువ మొత్తంలో ఆక్సిజన్ అందుతుంది. ఈ ప్రక్రియ వల్ల స్కిన్ మెరుస్తుంది. బ్లడ్ సర్క్యులేషన్ చక్కగా ఉన్నంతకాలం చర్మం కూడా ఆరోగ్యవంతంగా ఉంటుంది. ట్రెడ్‌మిల్‌పై 30 నిమిషాలు పరిగెత్తడం వల్ల విడుదలయ్యే రసాయనాల వల్ల మెదడు చురుగ్గా ఉంటుంది. సెరెటోనిన్, డాపోమైన్ ఉత్పత్తి వల్ల మెదడు ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటుంది.
- ఎక్సర్‌సైజ్ వల్ల మీకు చెమట పడితే మంచిదే. శరీరంలో చెడు బయటకు వచ్చేస్తుంది. రోజూ కాసేపు ఎక్సర్‌సైజ్ చెయ్యడం వల్ల తలపై ఉండే చర్మంలో రక్త సరఫరా పెరుగుతుంది. ఫలితంగా జుట్టు బలంగా పెరుగుతుంది. మరింత అందమైన జుట్టు మీ సొంతమవుతుంది. ఆక్సిజన్‌తో కూడిన రక్తం జుట్టుకి యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది. రెగ్యులర్ ఎక్సర్‌సైజ్ స్ట్రెస్ తగ్గించి జుట్టును బలంగా చేస్తుంది.
- రిలాక్సేషన్ ఎక్సర్‌సైజ్ ప్రభావం ముఖంపై త్వరగా కనిపిస్తుంది. ఎక్కువగా ఊపిరి పీల్చుకోవడం వల్ల... అనులోమ్, ఆంటోనీమ్స్ వంటివి లంగ్స్‌కి చేరతాయి. అవి కండరాల్ని బలోపేతం చేస్తాయి. రక్త సరఫరాను మెరుగుపరుస్తాయి.

ఇలా తరిమేయండి

బొద్దింకలు ప్రతి ఇంట్లో సర్వసాధారణంగా వస్తూనే ఉంటాయి. వాటిని తరిమేసేందుకు రకరకాల ప్రయోగాలు చేస్తూనే ఉంటాం. అయినా వాటి బెడద తగ్గదు. పైగా వాటిని తరిమేందుకు ఉపయోగించే రసాయనాల నుంచి జాగ్రత్తగా ఉండకపోతే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. అయితే రసాయనాల స్థానంలో ఇంట్లో ఉండే వాటితో సులువుగా వాటిని తరిమేయవచ్చు. అనారోగ్య సమస్యలూ ఉండవు. అవేంటంటే...



- పులావులో వేసే బే ఆకులతో తేలిగ్గా బొద్దింకల్ని తరిమికొట్టొచ్చు. కిచెన్‌లోని వేర్వేరు ప్రదేశాల్లో బే ఆకుల్ని చల్లాలి. వాటి వాసన చూస్తే చాలు బొద్దింకలు పారిపోతాయి.
- లవంగాలను వంటగదిలోని మూలలు, డ్రాయర్లు, ర్యాకులు, షెల్ఫులలో అక్కడక్కడా ఉంచండి. లవంగాల వాసన బొద్దింకలకు అస్సలు పడదు. వారానికోసారి పాత లవంగాలను తీసేసి... కొత్త లవంగాలను పెడుతూ ఉంటే... ఇక బొద్దింకలు రానే రావు.
- బోరిక్ పౌడర్, పంచదారను సమాన మోతాదులో తీసుకొని కలపాలి. ఆ పొడిని వంటగదిలోని మూలల్లో చల్లాలి. అప్పుడు బొద్దింకలు ఆ దరికి రానేరావు. చీకటిగా, ఇరుకుగా ఉండే ప్రదేశాల్లో ఈ పొడి చల్లితే మంచి ప్రయోజనం ఉంటుంది.
- వేప ఆకుల వల్ల ఎన్నో ప్రయోజనాలు. బొద్దింకలను తరిమేసేందుకు వేప నూనె, వేప ఆకుల్ని వాడొచ్చు. వేప నూనె, వేప పొడిని కిచెన్‌లో చల్లితే చాలు... ముఖ్యంగా రాత్రివేళ తడిగా ఉండే ప్రదేశాల్లో చల్లితే... బొద్దింకలు పారిపోతాయి. ఇలా కంటిన్యూగా చేస్తూ ఉంటే బొద్దింకల సమస్య పరిష్కారమవుతుంది.

పిల్లల పెంపకమంటే అంత సులభమైన విషయం కాదు. అలా అని మరీ కష్టం కూడా కాదు. పిల్లల భవిష్యత్తు చాలా వరకు తల్లిదండ్రుల ఆలోచనలు, ఆచరణ, పెంపకంపైనే ఆధారపడి ఉంటాయి. కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లల్ని సరైన దారిలో నడిపించడంతో పాటు.. వారిని బాధ్యతాయుతంగా తీర్చిదిద్దాలి. కానీ ఈ ఆధునిక యుగంలో పిల్లల పెంపకం తల్లిదండ్రులకు ఓ సవాల్‌గా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లల్ని మంచిగా పెంచడానికి ఎలాంటి టిప్స్ ఫాలో అవ్వాలో చూద్దాం.

సరైన దారిలో నడిపించండి

చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలతో ఫ్రెండ్లీగా ఉండరు. వాళ్లమీద యజమాయిషీ చేస్తూ ఉంటారు. అలాంటప్పుడు తల్లిదండ్రులు, పిల్లల మధ్య స్నేహపూర్వకమైన వాతావరణం ఉండదు. కొంతమంది తల్లిదండ్రులు పిల్లలు వాళ్ల సమస్య గురించి చెప్పినా కసురుకుంటూ ఉంటారు. దీంతో చిన్నారులు వారి మనసులోని భావాలను తల్లిదండ్రులతో పంచుకోవడానికి ఇష్టపడరు. ఇలాంటి వాతావరణం కుటుంబ సభ్యుల మధ్య ఉండటం అంత మంచిది కాదు. అందుకే ఇంట్లో ఎప్పుడూ స్నేహపూర్వకమైన, సరదాలతో కూడిన వాతావరణం ఉండేలా తల్లిదండ్రులు చూసుకోవాలి. అలాగని పూర్తిగా వారికి స్వేచ్ఛనివ్వమని కాదు. వారికి స్నేహహస్తాన్ని అందిస్తూనే.. తప్పు చేస్తున్నప్పుడల్లా హెచ్చరిస్తుండాలి.

కోపం వద్దు

పిల్లలకు కొన్నిసార్లు ఏవో చిన్న చిన్న పనులు చేయమని చెప్తుంటాం. వారు ఆ పనులు సరిగా చేయకపోతే తిట్టడం, కొట్టడం, అరవడం చేస్తుంటారు తల్లిదండ్రులు. ఇలా చేస్తే పిల్లలు ఇంకా మొండిగా తయారవుతారు. అలా కాకుండా ఆప్యాయంగా దగ్గరకి పిలుచుకుని చెప్తే పిల్లలు మాట వింటారు.



వేరేవాళ్లతో పోల్చవద్దు

చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలను వేరే పిల్లలతో పోలుస్తారు. ఇలా చేస్తే.. పిల్లలు కచ్చితంగా నెగటివ్‌గా ఎఫెక్ట్ అవుతుంటారు. మీ పిల్లల్లో ఉన్న ప్రత్యేక లక్షణాలను తెలుసుకోండి. వాటిని మెరుగుపరచడానికి కావలసిన తోడ్పాటు అందించండి. ఇతరులతో పోల్చకండి. మీ పిల్లలు అందరికంటే ప్రత్యేకమైన వారని ముందు మీరు గుర్తించండి.



ఒత్తిడి పెట్టవద్దు

కొందరు తల్లిదండ్రుల వారి పిల్లలపై లక్ష్యాలు, ఆశయాలను బలవంతంగా రుద్దుతుంటారు. ఇలాంటి వాతావరణంలో పెరిగే చిన్నారులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతుంటారు. ఫలితంగా వారు చేయాలనుకున్న వాటిని చేయలేకపోతుంటారు. అంతేకాదు ఒత్తిడి కారణంగా వాళ్లలో క్రియేటివిటీ దెబ్బ తింటుంది. కాబట్టి వాళ్ల ఆసక్తిని గుర్తించి, వారిని ఎంకరేజ్ చేయాలి.

ఇవి కూడా నేర్పించండి

- ఇతరులతో ఎలా మాట్లాడాలో పిల్లలకు నేర్పించడం తల్లిదండ్రులకు మొదటి పెద్ద సవాలు. పిల్లల మాట తీరు, వారు వ్యవహరించే తీరే పెద్దల పెంపకాన్ని ప్రతిబింబిస్తుంది. తల్లిదండ్రులుగా మీ పిల్లలు మీ స్నేహితులు లేదా బంధువులతో సంభాషించేటప్పుడు అసభ్యంగా ప్రవర్తించకుండా చూసుకోవాలి.
- అభ్యర్థన చేస్తున్నప్పుడు ప్లీజ్ అనమని మీ పిల్లలకు నేర్పండి. మీరు పిల్లలతో మాట్లాడేటప్పుడు ప్లీజ్ అనే పదాన్ని ఉపయోగించడం ప్రారంభించండి. ఇది ఈ పదం ఎక్కడ, ఎప్పుడు... ఉపయోగించాలో వారికి అర్థమయ్యేలా చేస్తుంది. కుటుంబంలోని మిగిలిన వారు ప్లీజ్ అనే పదాన్ని ఉపయోగిస్తే, పిల్లలు దానిని సొంతంగా ఎంచుకుంటారు.
- ఎక్స్‌క్యూజ్ మీ... పిల్లలు ఎవరో దృష్టిని కోరుకున్నప్పుడు లేదా ఇతరులు తమ మాట వినాలని కోరుకున్నప్పుడు, వారు దయచేసి 'క్షమించు' అనే పదాన్ని ఉపయోగించాలని పిల్లలకు నేర్పండి.
- క్షమాపణ ప్రాముఖ్యతను పిల్లలకు నేర్పడం చాలా అవసరం. మీరు మీ పిల్లలతో సారీ అనే పదాన్ని తరచుగా ఉపయోగిస్తే చాలా మంచిది. అప్పుడు మీ పిల్లలు తప్పు చేసినప్పుడల్లా క్షమాపణ చెప్పడం నేర్చుకుంటారు.
- ఒకరి వస్తువులను తీసుకునే ముందు మీ బిడ్డ వారి పర్మిష్ కోరాలని తెలియజేయండి. మీ పిల్లలు ఈ అలవాటును నేర్చుకునేలా చేయడానికి, మీరు వారి వస్తువులను తీసుకునే ముందు వారి అనుమతి తీసుకోవాలి. ఉదాహరణకు నేను మీ పెన్సిల్ తీసుకోవచ్చా? లేదా నేను మీకు ఆహారం ఇవ్వవచ్చా? ఇది మీ పిల్లలలో అనుమతి కోరే అలవాటును కలిగిస్తుంది.
- వారి కంటే పెద్దవారు మాట్లాడుతున్నప్పుడు పిల్లలు మధ్యలో మాట్లాడకూడదని నేర్పించాలి. ఎదుటివారు మాట్లాడటం ముగించిన తర్వాత మాత్రమే మాట్లాడమని పిల్లలకు చెప్పాలి.

విజయనగరం సమీపంలో ఘోర రైలు ప్రమాదం

విజయనగరం జిల్లాలో ఆదివారం రాత్రి ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. లక్కవరపుకోట మండలం భీమాళి సమీపాన రాత్రి 7.15 గంటల సమయంలో జరిగిన దుర్ఘటనలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారని అధికారులు ప్రకటించారు. కాగా, 20 మందికి పైగా మరణించి ఉంటారని స్థానికులంటున్నారు. వందమంది వరకూ గాయపడినట్లు సమాచారం. విశాఖ నుంచి పలాస వెళ్తున్న పాసింజర్ రైలు కంటకాపల్లి దాటిన తరువాత భీమాళి సమీపాన ఎలక్ట్రికల్ లైన్ నుంచి విద్యుత్ సరఫరా లేక నిలిచిపోయింది. దాని వెనకే వస్తున్న పాసింజర్ రైలుకు కంటకాపల్లి స్టేషన్‌లో గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆ రైలు వచ్చి పలాస రైలును ఢీకొంది. ఈ రెండు రైళ్లకు చెందిన నాలుగు బోగీలు నుజ్జునుజ్జయ్యాయి. ఏపీ రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ, ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. ప్రధాని నరేంద్రమోడీ, ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, గవర్నర్ అబ్దుల్ నజీర్, వివిధ పార్టీల నేతలు మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున సీఎం నష్టపరిహారం ప్రకటించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన మృతులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున సహాయం అందించాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

విజయనగరం : విజయనగరం జిల్లా లక్కవరపుకోట మండలం భీమాళి సమీపాన ఆదివారం రాత్రి 7.15 గంటల సమయంలో ఘోర రైలు ప్రమాదం జరిగింది. సిగ్నలింగ్ వ్యవస్థ వైఫల్యమే ఈ ప్రమాదానికి కారణమని ప్రాథమిక సమాచారం.ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు ఎనిమిది మంది మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. అయితే, మృతుల సంఖ్య 20పైనే ఉంటుందని స్థానికులు చెప్తున్నారు. వందమంది వరకు గాయపడినట్లు సమాచారం. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... విశాఖ నుంచి పలాస వెళ్తున్న పాసింజర్ రైలు కంటకాపల్లి దాటిన తరువాత భీమాళి సమీపాన ఎలక్ట్రికల్ లైన్ నుంచి విద్యుత్ సరఫరా లేక నిలిచిపోయంది. దాని వెనుకే వస్తున్న విశాఖ-రాయగడ పాసింజర్ రైలుకు కంటకాపల్లి స్టేషన్‌లో గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆ రైలు స్పీడ్‌గా వచ్చి విశాఖ-పలాస రైలును బలంగా ఢీకొంది. దీంతో, ఈ రెండు రైళ్లకు చెందిన చెరో రెండు భోగీలు పట్టాలు తప్పడమే కాకుండా నుజ్జునుజ్జయ్యాయి. పెద్ద శబ్దం రావడంతో వెంటనే భీమాళి తదితర గ్రామాల ప్రజలు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న రైల్వే అధికారులు, విజయనగరం జిల్లా అధికారులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలను ముమ్మరం చేశారు. రాత్రి 11 గంటల వరకు ఎనిమిది మంది మృతదేహాలను బయటకు తీశారు. మృతుల్లో విజయనగరం జిల్లా జామి మండలం గడికొమ్ము గ్రామానికి చెందిన చిప్పాడ రవి (30), గదబవలసకు చెందిన మజ్జి రాము, గరివిడి మండలం కాపుశంబాం గ్రామానికి చెందిన గిరిజాల లక్ష్మి, విశాఖ-రాయగడ పాసింజర్ రైలు డ్రైవర్ ఉన్నట్లు గుర్తించారు. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెప్తున్నారు. సుమారు వంద మంది వరకు గాయపడినట్లు తెలుస్తోంది. రైళ్లు ఢీకొనడంతో ఘటనా స్థలంలో విద్యుత్ తీగెలు తెగిపోవడంతో ఆ ప్రాంతమంతా అంధకారం నెలకొంది. దీంతో, సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. రైళ్లలో ప్రయాణికులను స్వగ్రామాలకు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. విజయనగరం, ఎస్.కోట డిపోల నుంచి బస్సులను రప్పించి ప్రయాణికులను తరలించారు. జిల్లాలోని పలు అగ్నిమాపక వాహనాలు చేరుకొని సహాయ చర్యల్లో నిమగ్నమయ్యాయి. క్షతగ్రాతులను విజయనగరం, విశాఖ, ఎస్‌కోట తరలించారు.

ఆగిన రైళ్లు... ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులు

ప్రమాదంతో రైలు భోగీలు పక్కనున్న పట్టాలపై ఎగిరిపడడంతో అటు విశాఖపట్నం, ఇటు రాయగడ, భువనేశ్వర్‌వైపు వెళ్లాల్సిన పలు రైళ్లు విజయనగరం రైల్వేస్టేషన్‌లో నిలిచిపోయాయి. సికింద్రాబాద్ వెళ్లే నాగావళి ఎక్స్‌ప్రెస్, ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లను నిలిపివేశారు. ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్, చెన్నై వెళ్లే సంత్రగంజ్, కోర్బా తదితర రైళ్లు నిలిచిపోయాయి. గొట్లాం స్టేషన్‌లో సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులంతా రైలులో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

రెండ్రోజుల్లో తేల్చాలి

(మొదటిపేజి తరువాయి)

దశలో వారు ఇచ్చేందుకు సముఖత వ్యక్తం చేసినా.. ఆ తర్వాత మీడియాలో లీక్‌లు, రకరకాల వార్తలు వచ్చాయన్నారు. తమ్మినేని వీరభద్రం పట్టుదలతోనే చర్చలు ఆలస్యమవుతున్నా యని ఓ పత్రిక రాసిందన్నారు. తాజాగా మరో పత్రిక మిర్యాలగూడ, వైరా రెండుస్థానాలు ఇస్తామంటే కూడా వైరాను కాదని పాలేరు కోసమే సీపీఐ(ఎం) పట్టుబడుతుందని రాసిందని తెలిపారు. ఇవేవీ వాస్తవాలు కాదన్నారు. 27వ తేదీ ఉదయం పాలేరు సీటు ఇవ్వడం కుదరదని చెప్పి.. కాంగ్రెస్ అభ్యర్థిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ప్రకటించిందన్నారు. ఆ స్థానంలో వైరా సీటును ప్రతిపాదించిందన్నారు. అదేరోజు సాయంత్రం జరిగిన తమ పార్టీ కార్యదర్శివర్గ సమావేశంలో వైరా సీటును అంగీకరిద్దామనే నిర్ణయించినట్టు చెప్పారు. ఆ ప్రకారం మిర్యాలగూడ, వైరా సీట్లను తీసుకోవడానికి సిద్ధమయ్యాయమ న్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ తేల్చకపోవడం విచారకరమన్నారు. సీపీఐ(ఎం) విధానాల కోసం కట్టుబడే పార్టీ అని గుర్తుచేశారు. ఇప్పటికీ కలిసే పోటీ చేద్దామని కాంగ్రెస్ నాయకత్వానికి చెబు తుఆన్నమన్నారు. తేల్చాల్సింది కాంగ్రెస్సేనని, లేదంటే మా నిర్ణయం మేం తీసుకుంటామని చెప్పారు.

బీజేపీ అనుకూల శక్తులను ఓడించేందుకే..

రాష్ట్రంలో బీజేపీ, దాని అనుకూల శక్తులేవీ గెలవొద్దనే తాము కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికైనా ఆ ప్రాధాన్యతను గుర్తించి మిర్యాలగూడతో పాటు వైరా స్థానాన్ని ఇస్తే కాంగ్రెస్‌తో పొత్తుకు తాము సిద్ధమన్నారు. ఇప్పుడు వైరా కూడా కాదంటే పొత్తు సాధ్యం కాదన్నారు. మిర్యాలగూడ, వైరా సీట్లివ్వడంతో పాటు అక్కడ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు లేకుండా ఐక్యంగా గెలిపించాల్సిన అవసరం కూడా కాంగ్రెస్ నాయకత్వంపై ఉందన్నారు. ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో కాంగ్రెస్, సీపీఐ(ఎం) కలిస్తే ఎలా ఉంటుందో చూపించాలంటే ఆ పార్టీ నాయకత్వం ఇప్పటికైనా పునరాలోచించాలని కోరారు. ఆ రకంగా జరగని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విడిగా పోటీ చేయడం మినహా మరో మార్గం లేదన్నారు. సోమవారం వరకు చూస్తామని, ఆ తర్వాత హైదరాబాద్‌లో రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం, ఆ మరుసటి రోజే రాష్ట్ర కమిటీ మీటింగ్ ఉంటుందని, దీనికి పొలిట్‌బ్యూరో సభ్యులు హాజరవుతారని తెలిపారు.

ఈ లోపు ఏ సీట్లనేది కాంగ్రెస్ స్పష్టం చేయకపోతే ఆ సమావేశాల్లో ఓ నిర్ణయానికి వస్తామన్నారు. ఒక్కసారి నిర్ణయానికి వచ్చాక సీపీఐ(ఎం) వెనక్కు తగ్గేది ఉండదని స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, ఎం.సాయిబాబు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, అన్నవరపు కనకయ్య, రాష్ట్ర నాయకులు బత్తుల హైమావతి పాల్గొన్నారు.

నిర్ణయం మీదే

(మొదటిపేజి తరువాయి)

అన్నం, నీళ్లు లేకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక రాష్ట్రం కోసం తాను పాదయాత్ర చేస్తున్న సమయంలో కోదాడ ప్రాంతంలో పొలాలు ఎండిపోతున్నాయని రైతులు తన దగ్గరికి వచ్చి మొరపెట్టుకున్నారని గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పాటుతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగర్ జలాలను అనుసంధానం చేశామని, దాని ఫలితంగా కాళేశ్వరం జలాలు మోతే, నడిగూడెం మండలాలకు పారుతున్నాయని తెలిపారు. ఇటీవల పాదయాత్ర చేసిన కాంగ్రెస్ నాయకులు భట్టి విక్రమార్క కాళేశ్వరం జలాలు మోతె, నడిగూడెం మండలాలకు రావడం లేదని ఆరోపించారని గుర్తుచేస్తూ.. సభలో ఆయా మండల ప్రజలతో "కాళేశ్వరం జలాలు వస్తున్నాయా.. రావడం లేదా.." అని అడిగారు. వారు వస్తున్నాయని చెప్పడంతో కాంగ్రెస్ నాయకులు సిగ్గు లేకుండా ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోదాడలో రూ.10 కోట్లతో బీసీ భవన్ నిర్మిస్తానని, కోదాడ-సూర్యాపేట మధ్య పారిశ్రామిక అభివృద్ధికి డ్రై పోర్టు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో మంత్రి జగదీశ్‌రెడ్డి, హుజూర్‌నగర్, కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థులు శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్, ఎన్నికల పరిశీలకులు తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, తెలంగాణ ఉద్యమకారులు శశిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తిని చూస్తేనే తృప్తి కలుగుతుంది

తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించిన సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. గతంలో తుంగతుర్తి.. హత్యారాజకీయాలు, బీడుభూములతో కొట్టుమిట్టాడేదని.. నేడు ఈ ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేశామని, ఇప్పుడు తుంగతుర్తిని చూస్తే సంతృప్తిగా ఉందని అన్నారు. మరికొన్ని ప్రాంతాలకు నీళ్లు రావాల్సి ఉందని, దేవాదుల బునాది కాలువ పూర్తయినట్టయితే నియోజకవర్గంలో రెండు లక్షల ఎకరాలకు నీరందుతుందన్నారు. తెలంగాణ కోసం మొట్టమొదట జైలుకు వెళ్లిన చెరుకు సుధాకర్, తెలంగాణ కోసం ఆత్మహత్య చేసుకున్న శ్రీకాంత్‌చారి లాంటి ఎందరో కృషి మూలంగా తెలంగాణ ఏర్పడిందని స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా దామరచర్లలో రూ.30 వేల కోట్లతో యాదాద్రి పవర్‌ప్లాంట్ కడుతున్నామని తెలిపారు. మూడు గంటల కరెంట్ కావాలో.. 24 గంటలు కరెంట్ కావాలో ప్రజలే ఆలోచించుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే నాయకులను నమ్మకుండా అభివృద్ధికి పట్టం గట్టిన వారిని గెలిపించాలని పిలుపునిచ్చారు. సభలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్‌రావు, కంచర్ల రామకృష్ణారెడ్డి, చెరుకు సుధాకర్, బీరవోలు రవీందర్‌రెడ్డి, రజాక్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం వచ్చాకే యాదాద్రిలో భారీగా పెరిగిన భూముల ధరలు

యాదాద్రి జిల్లా ఆలేరు పట్టణంలోని ఆరుట్ల ప్రాంగణంలో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో సీఎం కేసీఆర్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ



రాకముందు ఆలేరు ఎలా ఉండేదో ప్రస్తుతం ఎలా ఉందో పరిశీలన చేసుకోవాలని ప్రజలను కోరారు. సాగు నీరు లేక కరెంటు రాక గోసలు పడ్డ పరిస్థితి ఇక్కడి ప్రజలకు ఉందన్నారు. కర్నాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తనకు సవాల్ విసరడం విడ్డూరంగా ఉందని, 24 గంటలు కరెంటు ఇచ్చే రాష్ట్ర సీఎంను ఐదు గంటల కరెంటు ఇచ్చేటోడు సవాల్ చేస్తాడా అని ప్రశ్నించారు. కలియుగ వైకుంఠంలా యాదాద్రి దేవాలయం నిర్మాణం చేశామన్నారు. తెలంగాణ రాకముందు హైదరాబాద్ షావుకారులు యాదగిరిగుట్ట చుట్టూ భూములను అగ్వకు కొనుక్కొని వెళ్లారన్నారు. తెలంగాణ వచ్చాక ఈ ప్రాంతంలో కోట్ల రూపాయలకు భూముల ధరలు పెరిగాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత తనకు కూతురు లాంటిదని, ఆమె అడిగిన ఏ హామీని తాను కాదనకుండా తండ్రిలా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ప్రధాని మోడీ రాష్ట్రంలో కూడా 24 గంటల కరెంటు లేదని, ఒక్క తెలంగాణలోనే వస్తుందన్నారు. కేంద్రం ఎన్ని కుతంత్రాలు చేసినా తాను ఒప్పుకోలేదన్నారు. రాష్ట్రం వచ్చాక ఆలేరు నుంచి వలసలు బందయ్యాయని అన్నారు. ఎన్నికల అనంతరం బస్వాపురం ద్వారా ఆలేరు ప్రాంతానికి సాగునీరు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. సభలో మాజీ స్పీకర్ మధుసూదనాచారి, హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, ప్రొఫెసర్ దినేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ మొత్కుపల్లి జ్యోతి, హాల్డా చైర్మెన్ మోతె పిచ్చిరెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పర్ శంకరయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీద రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆయారాం...గయారాం

(మొదటిపేజి తరువాయి)

తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లోకి దూకారు. అక్కడ టిక్కెట్లు తెచ్చుకున్నారు. మల్కాజ్‌గిరి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు అక్కడి నుంచి టిక్కెట్ ఇచ్చినా, తన కొడుక్కి మెదక్ టిక్కెట్ ఇవ్వలేదని అలిగి, కొడుకుతో సహా కాంగ్రెస్‌లోకి జంప్ చేశారు. మునుగోడు ఉప ఎన్నికకు కారణభూతుడైన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బీజేపీకి గుడ్‌బై చెప్పి, కాంగ్రెస్ గూటికి చేరి, అక్కడి నుంచి టిక్కెట్ తెచ్చుకున్నారు. దీనితో అక్కడ కాంగ్రెస్ నేతగా ఉన్న చలమల కృష్ణారెడ్డితో బీజేపీ మంతనాలు మొదలుపెట్టింది. బీఆర్‌ఎస్ నుంచి బీజేపీలోకి జంప్ చేసిన మాజీ ఎమ్మెల్యే బాబూమోహన్ తనను కాషాయదళం అవమానించిందంటూ 'ఎన్నికలకే' దూరంగా ఉంటున్నట్టు ప్రకటించారు. ఇక బీఆర్‌ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖానాయక్ తనకు మళ్ళీ టిక్కెట్ ఇవ్వలేదని కాంగ్రెస్‌లోకి దూకేశారు. బీఆర్‌ఎస్ నుంచి బీజేపీలోకి వెళ్లి, హుజూరాబాద్ నుంచి గెలిచి ఎమ్మెల్యే అయిన ఈటల రాజేందర్ ఆ నియోజకవర్గంతో పాటు గజ్వేల్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పోటీచేసేందుకు సిద్ధపడ్డారు. ఇక్కడ ఓటమి పాలవుతామనే డౌట్‌తో సీఎం కేసీఆర్ గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నుంచీ పోటీకి సిద్ధమయ్యారు. ఇక టీడీపీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో చేరి, తనకు ప్రాధాన్యత ఇవ్వట్లేదంటూ అలిగిన నాగం జనార్థన్‌రెడ్డి ఇప్పుడు బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకొనేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ తాజాగా బీఆర్‌ఎస్‌లో చేరారు. ప్రధాన రాజకీయ ప్రత్యర్థులైన బీఆర్‌ఎస్, కాంగ్రెస్ దాదాపు పోటీచేసే అభ్యర్థుల జాబితాల్ని ఖరారు చేశాయి. బీజేపీ రెండు జాబితాల్లో 53 మంది అభ్యర్థుల్ని ప్రకటించి, మీన మేషాలు లెక్కిస్తుంది.

ఎన్‌డీఎస్‌పై సర్కారు గుర్రు

(మొదటిపేజి తరువాయి)

తప్పుబడుతున్నది. ఇది ఇటు ప్రభుత్వాన్ని, అటు సాగునీటిశాఖను అప్రతిష్టపాల్జేసే యత్నమేనంటూ ఉన్నతాధికారులు గుర్రుమంటున్నారు. అధికారికంగా జరగాల్సిన వ్యవహారాన్ని మీడియా వరకు తీసుకెళ్లడమెందుకు ? అంటూ రాష్ట్రసాగునీటి శాఖ అధికారులు ఒకింత ఆగ్రహాన్ని ప్రదర్శించడం గమనార్హం. చివరకు ఎన్‌డీఎస్‌ఏకు కావాల్సిన సమాచారమంతా ఆదివారం పంపామనీ, ఇంకొంత సమాచారం పగుళ్లపై విచారణ అనంతరమే వీలవుతుందని నివేదికలో పేర్కొన్నట్టు తెలిసింది. మొత్తం 20 అంశాలకుగాను డ్యామ్ అథారిటీ అధికారులు వచ్చిన రోజునే అప్పటికప్పుడు మూడు అంశాలకు సంబంధించి ఇచ్చేశారు. ఆ తర్వాత ఎన్‌డిఎస్‌ఏ అధికారులు ఢిల్లీ వెళ్లాక అదనపు సమాచారం కావాలంటూ మొత్తం వారు కోరిన 17 అంశాలకుగాను, ఇందులో 15 అంశాలకు చెందిన పూర్తి సమాచారం సిద్ధంచేసి పంపినట్టు సాగునీటి అధికారులు చెప్పారు. మరో రెండు అంశాలపై మాత్రం విచారణ అనంతరం మాత్రమే సాధ్యమవుతుందనీ, ఆమేరకు ఎన్‌డీఎస్‌ఏకు తెలియజేసినట్టు సాగునీటిశాఖ సీఎం ఓఎస్డీ శ్రీధర్‌రావు దేశ్‌పాండే మీడియాకు సమాచారం ఇచ్చారు. అయితే ఎన్‌డీఎస్‌ఏ వ్యవహారంశైలి సరిగ్గా లేదని సాగునీటి శాఖ విమర్శిస్తున్నది. సమాచారం పంపాలంటే పాత రికార్డులు పరిశీలించాలి కదా, పెద్ద పెద్ద ప్రాజెక్టులు రాష్ట్రంలో నిర్మాణమవుతున్నాయి, అన్నీ సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత మా మీద ఉంటుంది కదా ? ఆగమేఘాల మీద అంటే ఎలా ? అంటూ ప్రశ్నిస్తున్నారు. ఈనెల 23న ఎన్‌డీఎస్‌ఏ అధికారులు హైదరాబాద్ వచ్చారనీ, మరుసటిరోజు 24న మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారని అధికారులు చెబుతున్నారు. 25న హైదరాబాద్‌లో రోజంతా సాగునీటి శాఖ ఇంజినీర్లతో సమావేశం నిర్వహించారు. 26న ఉదయం డ్యామ్ సేఫ్టీ అధికారులు ఢిల్లీ వెళ్లారని గుర్తు చేశారు. 27న సాగునీటి శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ ప్రాజెక్టు పగుళ్లు, ఇతర అంశాలపై సమీక్ష చేశారు. ఢిల్లీ అధికారులు అలా వెళ్లగానే ఇలా మిగతా సమారాన్ని 29లోపు పంపాలంటూ అల్టీమేటమ్ ఇవ్వడాన్ని రాష్ట్ర సాగునీటి శాఖ సీరియేస్‌గా తీసుకుంది. కనీసం వారం రోజులైనా గడువు ఇవ్వకుండా, ఒక్కరోజులో ఎలా పంపుతారు అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇష్టారాజ్యంగా లేఖ రాసి, దాన్ని మీడియాకు విడుదల చేయడం మంచి పరిణామం కాదని ఇంజినీర్ ఇన్ చీఫ్ స్థాయి అధికారులు అసహనం వ్యక్తం చేయడం గమనార్హం. ఇదిలావుండగా ఇంత పెద్ద ప్రాజెక్టు కట్టారు, సమాచారం లేకుండా ఎలా ఉంటారు ? అని ఈనెల 25న జరిగిన సమావేశంలోనే డ్యామ్ సేఫ్టీ అధికారులు రాష్ట్ర సాగునీటి శాఖను ప్రశ్నించినట్టు తెలిసింది.




ఉద్యమాల ఊపిరి ఏసి రెడ్డి

ఆణిముత్యాలు..




ఆయన ప్రజా నాయకుడు. ఉద్యమాలకు ఊపిరి. అలుపెరుగని పోరాట యోధుడు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నైజాం మూకల్ని ఎదిరించిన ధీరుడు. జనగామ తాలూకా కేంద్రంగా కమ్యూనిస్టు రాజకీయాలకు జీవం పోసిన మహాయోధుడు. ఇప్పటికీ ఏ ఇంటి గడప తట్టినా ఆయన పేరే వినిపిస్తుంది. ప్రజా నాయకుడిగానే కాకుండా జనగామ ఎమ్మెల్యేగా ఆయన సేవలు చిరస్మరణీయం. ఆయనే ఏసిరెడ్డి నర్సింహారెడ్డి. ఆయన మరణించి 27 ఏండ్లు అయింది. ఆయన స్మృతులు ఇప్పటికీ ప్రజల గుండెల్లోనే ఉన్నాయి.

బాంచెన్ నీ కాల్మొక్తా అనే రోజులవి. నైజాం ఆగడాలకు అడ్డూ అదుపూ లేదు. అలాంటి స్థితిలో ప్రజలను పోరాటాలబాట పట్టించారు. 1927లో జనగామ జిల్లా మద్దూర్ మండలం మారుమూల గ్రామంలో రాజిరెడ్డి, రాజ్యలక్ష్మి దంపతులకు జన్మించారు. జనగామలోని ప్రెస్టన్ పాఠశాలలో మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య మరణం ఏసి రెడ్డిలో తిరుగుబాటు ఆలోచనకు బీజం వేసింది. నాటి పోరాటంలో ప్రత్యక్ష భాగస్వామి. భైరాన్‌పల్లితో పాటు అనేక ఘటనల్లో ఉద్యమాల్లో పాల్గొన్నారు. 1947 నవంబర్ 29న ఆలేరులో సిద్దెంకి, పటేల్‌గూడెం, టంగుటూరు, శారాజీపేట తదితర గ్రామాల ప్రజలను కదిలించి ఊరేగింపు జరిపారు. ఈ క్రమంలో నిజాం పోలీసులు కాల్పులు జరపగా ఏసిరెడ్డికి తొంటి నుండి తూటా దూసుకుపోయింది. 1984-89లో జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికై నిస్వార్థంగా ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించారు. 1985లో గోదావరి జలాలు జనగామకు తరలించే విధంగా అప్పటి ప్రధాని ఇందిరాగాంధీతో ఎత్తి పోతల పథకాన్ని ప్రారంభింపజే యడంలో కీలకపాత్ర పోషించారు. కరువు కాటకాలు దూరం కావాలంటే సాగునీరే కీలకమని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీశారు. గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఊరూరుకు చేతి పంపులు వేయించారు. దళితవాడలకు విద్యుత్ సౌకర్యం కల్పించారు. జీవన్‌ధార బావులు తవ్వించారు. వరద కాల్వ కోసం రాజకీయాలకు అతీతంగా ఉద్యమం నడిపారు. ఆయన రిక్షాలోనే వెళ్లేవారు. తనబట్టలు తానే ఉతుక్కునేవారు. ఒకే అంగీ, ఒకే దోతితో కాలం వెల్లదీశారు. 1991 జూలై 28న గుండెపోటుతో మరణించారు. సొంత ఆస్తిలేని జననేత ఏసీరెడ్డి. ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర ఏసిరెడ్డి. ప్రజా నాయకుడిగానే కాదు ప్రజాప్రతినిధిగానూ ఆయన అందరికీ ఆదర్శం.



వినూత్న ప్రచారం...

వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలంలో నిర్వహించిన ప్రచారంలో చేవెళ్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. హెయిర్ కట్టింగ్ షాప్‌లో కట్టింగ్ చేస్తూ ప్రచారం నిర్వహించారు.



అడవి బిడ్డల పోరు..

ములుగు బరిలో.. సీతక్క, నాగజ్యోతి బిగ్‌ఫైట్

ఇద్దరిదీ మావోయిస్టు ఉద్యమ నేపథ్యమే..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ములుగు (ఎస్టీ) నియోజకవర్గంలో ఇద్దరు ఆదివాసీ బిడ్డల మధ్య ఎన్నికల సమరం ప్రారంభమైంది. అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఖరారు కావడంతో ప్రచారం షురూ అయింది. కాంగ్రెస్ పార్టీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే, మహిళా కాంగ్రెస్ ఆలిండియా ప్రధాన కార్యదర్శి ధనసరి అనసూయ ఎలియాస్ సీతక్క మళ్లీ రంగంలోకి దిగారు. అధికార బీఆర్ఎస్ అభ్యర్థిగా ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతిని ఆ పార్టీ రంగంలోకి దించింది. వీరిద్దరూ ఆదివాసీ మహిళా నేతలే. రాజకీయాల్లో అపార అనుభవం కలిగిన సీతక్కతో నాగజ్యోతి తలపడుతున్నారు. సీతక్క జనశక్తి పార్టీలో అజ్ఞాతదళంలో పనిచేసి తదనంతరం రాజకీయాల్లోకి వచ్చారు. బడే నాగజ్యోతి కుటుంబసభ్యులు మావోయిస్టు పార్టీలో కీలక నేతలుగా వున్నారు. ఈసారి ములుగులో గులాబీ జెండా ఎగురవేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం పకడ్బందీ వ్యూహంతో ముందుకు వెళ్తోంది. మొదటి నుంచీ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్న సీతక్క అన్నీ తానై పోరాటం చేస్తున్నారు. తొలిదశలోనే రాహుల్‌గాంధీ విజయభేరి బస్సు యాత్రను నిర్వహించి పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

ఆదివాసీలు అధికంగా వున్న నియోజకవర్గం ములుగు. ఈ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క 22 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో బీఆర్ఎస్ ప్రత్యర్థి అజ్మీరా చందూలాల్‌పై విజయం సాధించారు. 2009 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా రంగంలోకి దిగి సీతక్క తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్యపై 18 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. సీతక్క జనశక్తి రాము దళంలో డిప్యూటీ కమాండర్‌గా పనిచేసి లొంగిపోయిన అనంతరం టీడీపీలో చేరారు. బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి పీపుల్స్‌వార్ ఏటూర్‌నాగారం దళ కమాండర్ బడే నాగేశ్వర్‌రావు అలియాస్ ప్రభాకర్ కూతురు కావడం గమనార్హం. నాగజ్యోతి సమీప బంధువు బడే ప్రభాకర్ అలియాస్ దామోదర్ ప్రస్తుతం మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. నాగజ్యోతి బంధువులు పలువురు మావోయిస్టు పార్టీలో పనిచేసిన సమయంలో ఎన్‌కౌంటర్లలో మృతిచెందారు. ఏదేమైనా రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులది మావోయిస్టు ఉద్యమ నేపథ్యమే కావడం గమనార్హం. ఈ క్రమంలో వీరిద్దరి మధ్య జరుగబోయే పోరు రసవత్తరంగా మారనుంది. నిత్యం ప్రజల మధ్యే వుండే సీతక్క, కోవిడ్ నేపథ్యంలో ఆదివాసీలను అక్కున చేర్చుకున్న నేతగా పేరుండగా, తొలిసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తూ గులాబీ జెండా ఎగురవేయడానికి నాగజ్యోతి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

ఏడుసార్లు కాంగ్రెస్ విజయం

ములుగు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 16సార్లు ఎన్నికలు జరగ్గా.. కాంగ్రెస్ పార్టీ 7 సార్లు, టీడీపీ 4 సార్లు, బీఆర్ఎస్ ఒక్కసారి, పీడీఎఫ్ రెండుసార్లు, ఇండిపెండెంట్ అభ్యర్థులు రెండుసార్లు విజయం సాధించారు. 1962లో తొలిసారి కాంగ్రెస్ అభ్యర్థి ముసినెపల్లి క్రిష్ణయ్య ఎమ్మెల్యేగా విజయం సాధించారు. నియోజకవర్గంలో తొలిసారి రెండుసార్లు ఎమ్మెల్యేగా.. అది కూడా ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిచింది సంతోష్ చక్రవర్తి. అనంతరం పోరిక జగన్నాయక్ రెండుసార్లు కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అజ్మీరా చందూలాల్ టీడీపీ అభ్యర్థిగా ఒకసారి, రెండోసారి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యారు. పొదెం వీరయ్య కాంగ్రెస్ అభ్యర్థిగా రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. సీతక్క టీడీపీ నుంచి ఒకసారి, గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు.

ములుగు నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యేలు

1952	జి. హన్మంతరావు	పీపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్)
1957	ఎస్. రాజేశ్వర్‌రావు	పిడిఎఫ్
1962	ముసినెపల్లి క్రిష్ణయ్య	కాంగ్రెస్
1967	సంతోష్ చక్రవర్తి	ఇండిపెండెంట్
1972	సంతోష్ చక్రవర్తి	ఇండిపెండెంట్
1978	పోరిక జగన్నాయక్	కాంగ్రెస్
1983	పోరిక జగన్నాయక్	కాంగ్రెస్
1994	అజ్మీరా చందూలాల్	టిడిపి
1996	చెర్ప భోజరావు	టిడిపి
1999	పొదెం వీరయ్య	కాంగ్రెస్
2004	పొదెం వీరయ్య	కాంగ్రెస్
2009	సీతక్క	టిడిపి
2014	అజ్మీరా చందూలాల్	టిఆర్ఎస్
2018	సీతక్క	కాంగ్రెస్

తొలి పార్లమెంట్ భవనం ప్రారంభించింది మనోడే



పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించిన ఘనత ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన వ్యక్తికే దక్కింది. ఆయనే తెలంగాణ విప్లవ కెరటం రావి నారాయణరెడ్డి. దేశంలోనే అత్యధిక మెజార్టీ సాధించి మరో అరుదైన గౌరవం పొందారు.

బొల్లేపల్లికి చెందిన రావి నారాయణరెడ్డి 1952లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ స్థానం నుంచి ప్రజల ప్రజాస్వామ్య కూటమి (పీడీఎఫ్) అభ్యర్థిగా పోటీ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పీవీ రావు బరిలో నిలిచారు. హోరాహోరీగా జరిగిన ఈపోరులో రావి నారాయణరెడ్డికి 3,09,162 ఓట్లు పోలయ్యాయి. ప్రత్యర్థి పీవీ రావుపై 2,72,280 ఓట్ల ఆధిక్యం లభించింది. అలహాబాద్ కమ్‌జౌన్‌పూర్(పశ్చిమ) ద్విసభ్య నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జవహర్‌లాల్ నెహ్రూకు 2,33,571 ఓట్లు పోలయ్యాయి. పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక ఓట్లు పొందిన సభ్యుడితో పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాలని అప్పట్లో నిర్ణయించారు. దాంతో నెహ్రూ కంటే అధిక ఓట్లు సాధించిన రావి నారాయణరెడ్డి చేతులమీదుగా ఢిల్లీలోని పార్లమెంట్ భవనం ప్రారంభమైంది.

ఎన్నికల్లో హైటెక్ ప్రచారం

రాష్ట్రంలో ఆరు హెలికాప్టర్ల చక్కర్లు

నామినేషన్ల తర్వాత మరిన్నీ...

ఖర్చు పార్టీల ఖాతాల్లోకి

సీఈసీ, డీజీసీఏ అనుమతి తప్పనిసరి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హైటెక్ ప్రచారం జోరుగా సాగుతున్నది. నోటిఫికేషన్ సమయం దగ్గర పడుతున్నకొద్దీ రాజకీయ పార్టీల హడావిడి పెరుగుతున్నది. ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ఈ ఆధునిక ప్రచారం చేస్తున్నాయి. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ప్రచార సభలు ఊపందుకున్నాయి. ఇప్పటికే ఈ మూడు పార్టీలు రెండు చొప్పున ఆరు హెలికాప్టర్లను వాడుకుంటున్నాయి. ఖర్చుకు వెనుకాడకుండా వేగంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ఈ మార్గాన్ని ఉపయోగించుకుంటున్నాయి. పార్టీకి రెండు చొప్పున హెలికాప్టర్లను సమకూర్చుకున్న ఈ మూడు పార్టీలు, ఇందుకోసం భారీగానే ఖర్చుపెడుతున్నాయి. ముంబయి, బెంగళూరు, ఢిల్లీకి చెందిన సివిల్ ఏవియేషన్ సంస్థల నుంచి హెలికాప్టర్లను సమకూర్చుకుంటున్నాయి.

ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు హెలికాప్టర్ల ద్వారా ప్రచారం చేసుకుంటున్నాయి. గంటకు కనీసం లక్ష చొప్పున ఆయా ఏవియేషన్ సంస్థలు పార్టీల నుంచి రెంట్ వసూలు చేస్తున్నాయి. గంటకు ఒక రేటయితే, రోజంతా వాడుకుంటే మరో రేటును ఆయా సంస్థలు అమలుచేస్తున్నాయి. ఒకరోజు మొత్తం కావాలంటే రూ. 12 లక్షల నుంచి 15 లక్షలు ఇవ్వాలంటూ సివిల్ ఏవియేషన్ సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. దేశంలోని ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న తరుణంలో హెలికాప్టర్లకు డిమాండ్ పెరుగుతున్నది. హైదరాబాద్‌లో హెలికాప్టర్లు అందుబాటులో లేకపోవడంతో ఇతర మెట్రో నగరాల నుంచి వాటిని పార్టీలు తెప్పించుకుంటున్నాయి. వాటి నిర్వహణ మాత్రం ఆయా కంపెనీలదే. పోలింగ్ తేదీకి సరిగ్గా ఒక నెల మాత్రమే మిగిలి ఉంది. అన్ని నియోజకవర్గాల్లో వేగంగా ప్రచారం చేయాలంటే రోడ్డుమార్గంలో సాధ్యంకాదు. అందుకే ఆకాశమార్గాన ప్రతిరోజూ రెండు, మూడు బహిరంగసభలకు హాజరవుతూ హడావిడి చేస్తున్నాయి. బీఆర్ఎస్ ఇప్పటికే ఏకంగా దాదాపు రెండు హెలికాప్టర్లను రెండు నెలలపాటు అద్దెకు తీసుకుంది. సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత, ఇతర మంత్రులు, ముఖ్యనేతలు వీటిని వాడుతున్నారు. నామినేషన్ల తర్వాత అవసరమైతే మరో రెండింటిని అద్దెకు తీసుకుని సుడిగాలి ప్రచారం చేయాలని ఆపార్టీ నిర్ణయించుకుంది.




కాంగ్రెస్ బీజేపీ సైతం ఇప్పటికే రెండు చొప్పున వినియోగిస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి రేవంత్‌రెడ్డి, భట్టివిక్రమార్క, మాణిక్‌రావ్రు ఠాక్రే, డికే శివకుమార్, శ్రీధర్‌బాబు, మధుయాష్కి గౌడ్ వాడుతున్నారు. బీజేపీ నుంచి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బండిసంజయ్, లక్ష్మన్, బిఎల్ సంతోష్, ఇతర జాతీయ నేతలు వాటిని వినియోగించుకుంటున్నారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత మరో మూడు, నాలుగు హెలికాప్టర్లను ఈ రెండు పార్టీలు సమకూర్చుకునే అవకాశముందని ఆయా పార్టీల నేతలు చెబుతున్నారు. నిజానికి 2018 అసెంబ్లీ ఎన్నికల నుంచే హెలికాప్టర్ ప్రచారం ప్రారంభమైంది. సీఎం కేసీఆర్, టీపీసీసీ చీఫ్ ఎ.రేవంత్‌రెడ్డి హెలికాప్టర్లను వాడారు. అప్పట్లోనే ఐదింటిని అద్దెకుతీసుకుని ఇతర ప్రధాన నేతలు వినియోగించుకున్నారు.

ఇప్పుడా హెలికాప్టర్ల వినియోగం మరింత పెరగనుంది. అయితే హెలికాప్టర్ల ప్రచారం ఇష్టానుసారం చేయడానికి వీల్లేదు. ముందస్తుగా భారత ఎన్నికల సంఘం(సీఈసీ) అనుమతి తీసుకోవాలి.

అదొక్కటే సరిపోదు సివిల్ ఏవియేషన్ డైరెక్టర్ జనరల్ నుంచి కూడా పర్మిషన్ అవసరమే. ఆతర్వాత ఎన్నికల కమిషన్ నిర్ణీత వేళల్లో పార్టీలు, అభ్యర్థులు ప్రచారం చేసుకునే వీలుంది. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ జాతీయ నేతలు విమానాలు, హెలికాప్టర్ల ద్వారా తెలంగాణను చుట్టే ప్రయత్నం చేస్తున్నారు.


ఓటు వేసేందుకు అర్హత కార్డులివే

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా ప్రత్యామ్నాయంగా ఆయా గుర్తింపు డాక్యుమెంట్లను చూపించి ఓటు వేసే అవకాశాన్ని భారత ఎన్నికల కమిషన్(సీఈసీ) కల్పించింది, కొత్త ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులను ఉచితంగా ఇస్తున్నారు. ఓటు వేయడానికి ముందు పోలింగ్ కేంద్రంలో వారి గుర్తింపు నిర్ధారణకు పంపిణీ చేసిన ఓటరు స్లిప్‌లు చూపిస్తే సరిపోదు. ఓటరు గుర్తింపు కార్డు లేదా ప్రభుత్వం జారీ చేసిన 12 ప్రత్యామ్నాయ గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపించాల్సి ఉంటుంది. ఈమేరకు ఓటర్లంతా జాగ్రత్తలు తీసుకోవాల్సిందే.

ఆరేండ్లలో నాలుగు సార్లు గెలిచారు..

2004-2010 మధ్య తెలంగాణ రాష్ట్ర ఉద్యమం సందర్భంగా పలుమార్లు ఉప ఎన్నికలు జరిగాయి. ఈ ఆరేండ్ల కాలంలో టీఆర్ఎస్ అభ్యర్థులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్, కొప్పుల ఈశ్వర్ నాలుగుసార్లు ఎమ్మెల్యేలుగా గెలిచి రికార్డు సృష్టించారు.

పంచ్ తంత్రం!



ఇంత అంగడిచిచ్చు ఇంత గొంగడిబొచ్చు
ఇంత చిల్లంకొల్లమింత లొల్లి
ఇంతలొ బరిబాత ఇంత విచ్చలవిడి
ఇంత దొడలవంపు లింతమాట
ఇంత మాటలకోటలింతపాపపు ఊట
ఇంత కూల్చుడుకోట వింతఆట
ఇంత తార్పుడుమాటలింత బలుపుపల్కు
లింత కప్పలదూకుడింత కంపు

ఉండెనా ఎటనైనను ఉర్విలోన
పూర్వ కాలాలలోగాని భవితగాని
రాజకీయాలలోనున్న రంకుతనము
తరచిచూడగ మూర్ఖులు తప్పవాయె

\- ఏనుగు నరసింహారెడ్డి

బంగ్లా రాజకీయాల నెలవు గద్వాల

15 సార్లు 'రెడ్డి'.. ఒకసారి 'బీసీ' విజయం

- మొదటి నుంచి డీకే కుటుంబానిదే ఆధిపత్యం

నడిగడ్డ రాజకీయాలను ప్రభావితం చేయనున్న గద్వాల



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కర్నాటక, ఇటు ఆంధ్రప్రదేశ్‌కు సరిహద్దుగా ఉన్న గద్వాల నియోజకవర్గం కృష్ణానది తుంగభద్ర మధ్యలో ఉంది. ఇక్కడ మొదటి నుంచి రెడ్డి సామాజిక తరగతిదే ఆధిపత్యం. ముఖ్యంగా బంగ్లా వారి రాజకీయాలకు నెలవు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే గద్వాల రాజకీయాలు ప్రత్యేకంగా ఉంటాయి. ఇక్కడ బీసీలు అత్యధికంగా ఉన్నప్పటికీ రెడ్డిలదే పైచేయి. డీకే సత్యారెడ్డి మొదలుకొని అరుణ వరకు గద్వాల కోటను ఏలుతూ వచ్చారు. అయితే, 2023 ఎన్నికల్లో గెలుపు ఎవరి వైపు ఉంటుందో చూడాలి.

'బంగ్లా' నుంచే..

2018 ఎన్నికల్లో డీకే భరత సింహారెడ్డి మేనల్లుడు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతిలో డీకే అరుణ ఓడిపోయారు. బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి 1,00,415 ఓట్లు రాగా, డీకే అరుణకు 72,155 ఓట్లు వచ్చాయి. గద్వాల నుంచి మూడుసార్లు డీకే అరుణ గెలుపొందారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలో ఆమె మంత్రిగా పనిచేశారు. గద్వాలలో 15 సార్లు రెడ్డి సామాజిక తరగతి గెలవగా, ఒకసారి బీసీ సామాజిక తరగతికి చెందిన గట్టు భీముడు ఎమ్మెల్యేగా గెలుపొందారు. కాంగ్రెస్ ఆరుసార్లు, (ఐ) కాంగ్రెస్ ఒకసారి గెలిపొందింది. టీడీపీ రెండుసార్లు, ఒకసారి టీఆర్ఎస్, ఒకసారి జనతా పార్టీ, మరోసారి సమాజ్‌వాది పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. డీకే సత్యారెడ్డి రెండుసార్లు, ఆయన పెద్ద కుమారుడు సమరసింహారెడ్డి నాలుగు సార్లు, రెండో కుమారుడు భరత సింహారెడ్డి ఒకసారి, అరుణ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1994లో సమరసింహారెడ్డి, భరత సింహారెడ్డి అన్నదమ్ములిద్దరూ పోటీపడ్డారు. టీడీపీ మద్దతుతో నిలబడిన భరత సింహారెడ్డి గెలిచారు. 1999లో బావ సమరసింహారెడ్డి, మరదలు డీకే అరుణ పోటీపడ్డారు. ఈ సమయంలో గట్టు భీముడు గెలుపొందారు. కాగా, డీకే అరుణ కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిపోయారు. ఇప్పుడు ఆమె బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులుగా ఉన్నారు.

బంగ్లా ఆదేశాలు శిలాశాసనం

గద్వాల అంటేనే బంగ్లా రాజకీయాలకు చిహ్నంగా ఉంది. కృష్ణ, తుంగభద్ర నదుల మధ్య ఉండే గద్వాలలో రాయలసీమ, కర్నాటక ఫ్యాక్షన్ రాజకీయాలు కనిపిస్తాయి. డీకే బంగ్లా నుంచి ఆదేశం వస్తే చాలు.. అది అమలు కావాల్సిందే. కాంట్రాక్టులైనా, ప్రాజెక్టు పనులైనా బంగ్లా నుంచి ఆర్డర్ కావాల్సిందే. జిల్లా రాజకీ యాలను శాసించే బంగ్లా.. 2023 ఎన్నికల్లో నిలుస్తాదా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పుడు డీకే భరత సింహారెడ్డి మేన ల్లుడు కృష్ణమోహన్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి, గద్వాల జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య కాంగ్రెస్ నుంచి తలపడుతున్నారు. డీకే అరుణ బీజేపీ నుంచి నిలబడినా గెలుపు అంత సునాయాసం కాదు.

మీకు తెలుసా...

రికార్డు స్థాయిలో ఇండిపెండెంట్లు

1967లో ఉమ్మడి ఏపీ శాసనసభ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 68 మంది ఇండిపెండెంట్లు గెలిచారు. కాంగ్రెస్ 165 స్థానాలు గెలుచుకొని అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ అంతర్గత విభేదాల వల్ల చాలా మంది ఇండిపెండెంట్లుగా పోటీ చేశారు. 165 మంది సభ్యులున్న కాంగ్రెస్ పార్టీలోకి ఇండిపెండెంట్లు, ఇతర పార్టీ సభ్యుల చేరికతో 1971 నాటికి సంఖ్య 230కి చేరింది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

31న 'మేరా యువ భారత్' ప్రారంభం



న్యూఢిల్లీ : దేశాభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేసేందుకోసం ఈ నెల 31న 'మేరా యువ భారత్' వేదిక పేరిట స్వతంత్ర సంస్థను ప్రారంభించనున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. ఆదివారం మన్ కీ బాత్ 106వ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడారు. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించేందుకు 'మేరా యువ భారత్' అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఈ నెల పండగ సీజన్‌లో దేశవ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో ఖాదీ దుస్తులు, స్థానికంగా తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేశారని ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. 'లోకల్ ఫర్ వోకల్' నినాదానికి ఇది ఎంతో బలాన్నిస్తుందన్నారు. దేశంలోని యువతీయువకులు MYBharat.Gov.in లో పేర్లు రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. 'అక్టోబరు 31న దేశంలో అతిపెద్ద సంస్థను ప్రారంభించబోతున్నాం. దాని పేరు మై యంగ్ ఇండియా, మేరా యువ భారత్. దేశాభివద్ధి కోసం నిర్వహించే కార్యక్రమాల్లో యువత కీలక పాత్ర పోషించేందుకు ఈ వేదిక అవకాశాలను కల్పిస్తుంది. యువశక్తిని ఏకీకతం చేయడానికి ఇదో వినూత్న ప్రయత్నం' అని ప్రధాని తెలిపారు.

ఆశ్రిత పెట్టుబడి ప్రజాస్వామ్యానికి ముప్పు

- రాఘవాచారి స్మారకోపన్యాసంలో సీనియర్ పాత్రికేయులు పరంజయ్ గుహ ఠాకుర్తా



అమరావతి : కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆశ్రిత పెట్టుబడిదారీ విధానంతో ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లుతుందని సీనియర్ పాత్రికేయులు పరాంజయ్ గుహ ఠాకుర్తా అన్నారు. రాఘవాచారి నాల్గవ వర్ధంతి కార్యక్రమం విజయవాడలోని సిద్ధార్థ ఆడిటోరియంలో ఆదివారం జరిగింది. రాఘవాచారి ట్రస్ట్ ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో 'ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం' అనే అంశంపై పరాంజయ్ స్మారకోపన్యాసం చేశారు. పెట్టుబడిదారీ విధానంలో ఆస్తి వ్యక్తిగతంగా ఉండటంతోపాటు పెట్టుబడిదారుల మధ్య పోటీ లక్ష్యంగా ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ పెట్టుబడిలో పోటీ ఉండదని తెలిపారు. స్కాట్‌లాండ్, వియత్నాం, క్యూబా వంటి దేశాల్లో మౌలిక వసతులను ప్రభుత్వమే నిర్వహిస్తుందన్నారు. దేశంలో ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వరంగ సంస్థలు, పరిశ్రమలు ఏర్పాటుచేశారని తెలిపారు. 40 శాతం నౌకాశ్రయాలు గౌతమ్ అదానీ చేతిలో ఉన్నాయని పేర్కొన్నారు. ఆశ్రిత పెట్టుబడిదారులు ఎదగటానికి రాజకీయ అంశాలు కారణమవుతాయని తెలిపారు. జీవికె సంస్థపై ఇడితో దాడులు చేయించి ముంబయి ఎయిర్‌పోర్టును అదానీకి అప్పగించారని విమర్శించారు. రాష్ట్రంలోని గంగవరం, కృష్ణపట్నం పోర్టులను కూడా అదానీ స్వాధీనం చేసుకున్నారని వివరించారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తున్న ప్రసార మాధ్యమాల ప్రతినిధులు, ఉద్యమకారులపై కేసులు పెడుతున్నారని తెలిపారు. నిజాన్ని ప్రజలకు తెలియకుండా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా విస్తరించినా అందులో అవాస్తవాలు ఎక్కువగా ప్రచారమవుతున్నాయని చెప్పారు. వాస్తవాల్ని స్వేచ్ఛగా రాసే జర్నలిస్టులు రావాల్సిన అవసరం ఉందన్నారు. న్యూస్‌క్లిక్ ఛానల్‌పై దాడిచేయటం ఎమర్జెన్సీ నాటి పరిస్థితులను తలపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. సభకు అధ్యక్షత వహించిన విశాలాంధ్ర సంపాదకులు ఆర్‌వి రామారావు మాట్లాడుతూ గోడీ మీడియా పెరగడంతో ప్రధాన స్రవంతి మీడియా ప్రాధాన్యం తగ్గిందని చెప్పారు.

ఆస్పత్రి సమీపంలో బాంబుల వర్షం

గాజాపై అమానవీయ దాడులు

- ఇజ్రాయిల్ దాష్టీకాన్ని ఖండించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ



గాజా సిటీ : హమస్‌ను అణిచేసే పేరుతో మారణకాండ సాగిస్తున్న ఇజ్రాయిల్ మరింతగా రెచ్చిపోయి అమానవీయ దాడులకు తెగబడుతోంది. గాజా సిటీలోని అల్ ఖుదాస్ ఆసుపత్రికి అతి సమీపంలో ఆదివారం సాయంత్రం బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో 116 మంది వైద్య సిబ్బందితో సహా 200 మంది వరకు ప్రాణాలు కోల్పోయారని, పెద్ద సంఖ్యలో గాయపడ్డారని స్థానిక మీడియా పేర్కొంది. చనిపోయినవారిలో సివిల్ డిఫెన్స్‌కు చెందినవారు 18 మంది ఉండగా, 35 మంది పాత్రికేయులు కూడా ఉన్నట్లు గాజా మీడియా ప్రతినిధి మౌరఫ్ తెలిపారు.

ఆసుపత్రిని ఖాళీ చేసి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవాలని హెచ్చరికలు జారీ చేసిన ఇజ్రాయిల్ ఆ వెంటనే వైమానిక దాడులతో విరుచుకుపడింది. క్షతగాత్రులు, సాధారణ రోగులకు వైద్య సేవలందించడంతో పాట దాదాపు 14 వేల మందికి సహాయక శిబిరంగానూ ఈ ఆసుపత్రి ఆశ్రయాన్ని కల్పిస్తోంది. ఆసుపత్రులను లక్ష్యం చేసుకొని ఇజ్రాయిల్ దాడులకు తెగబడటాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) తీవ్రంగా ఖండించింది. గాజాలో సాగిస్తున్న కాల్పులను, దాడులను తక్షణమే నిలిపివేయాలని ఐక్యరాజ్యసమితి కూడా పదేపదే ఇజ్రాయిల్‌ను కోరుతోంది. కానీ ఇజ్రాయిల్ మాత్రం యుద్ధోన్మాదంతో ఊగిపోతోంది.

గాజాలో యుద్ధం మరింత కాలం, మరింత తీవ్రంగా కొనసాగుతుందని ఇజ్రాయిల్ ప్రధానమంత్రి నెతన్యాహూ హెచ్చరించారు. వైమానిక దాడులు, భూతల దాడులు మరింతగా విస్తురించాయి. ఆసుపత్రులను లక్ష్యం చేసుకొని దాడులకు పాల్పడటం ఇదే తొలిసారి కాదు. ఇదే నెల 17న సైతం గాజాలోని అల్ అహ్లీ అరబ్ హాస్పిటల్‌పై ఇజ్రాయిల్ బాంబుదాడులకు పాల్పడింది. నాటి ఘటనలో 500 మంది చనిపోయారు. వీరిలో అత్యధికులు చిన్నారులు, మహిళలే. కాగా ఇజ్రాయిల్ భూతల దాడులను అంతకంతకూ విస్తరిస్తూపోతోంది. పెద్ద సంఖ్యలో సైనిక బలగాలు గాజా చేరుకొని అక్కడి ప్రభుత్వ కార్యాలయాలను, పాఠశాలలను ఆక్రమిస్తున్నాయి. 80 ప్రభుత్వ భవనాలను ఇజ్రాయిల్ ఆక్రమిత బలగాలు స్వాధీనం చేసుకొన్నాయని, 47 వరకు మసీదులను ధ్వంసం చేశారని స్థానిక మీడియా తెలిపింది. 208 పాఠశాలలను కూడా ధ్వంసం చేసినట్లు పేర్కొంది.

ఈ నెల 7 నుంచి సాగిస్తున్న ఇజ్రాయిల్ దాడుల్లో ఒక్క గాజా సిటీలోనే ఆదివారం నాటికి 8005 మంది చనిపోయారు. వీరిలో 3500 మంది వరకు చిన్నారులే ఉన్నారు. మరోవైపు గాజాలో టెలికమ్యూనికేషన్ల వ్యవస్థను వేగంగా పునరుద్ధరిస్తున్నారు.

చిన్నారులు విలవిల్లాడిపోతున్నారు : ఐసీసీ

గాజాలో మానవసాయానికి ఇజ్రాయిల్ ఆటంకాలు సృష్టిస్తుండటం పట్ల అంతర్జాతీయ సంస్థలు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. ప్రధానంగా చిన్నారులు, మహిళలు ఆహారం, కనీస అవసరాల కోసం విలవిల్లాడిపోతున్నారని రఫా సరిహద్దు వద్ద అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) ప్రాసిక్యూటర్ కరీం ఖాన్ ఆందోళన వ్యక్తం చేశారు. మానవతా సాయానికి ప్రత్యేకించి చిన్నారులకు, మహిళలకు, సాధారణ పౌరులకు అందించే మానవతా సాయానికి ఏవిధమైన అడ్డంకీ ఉండకూడదని ఆయన అన్నారు. ఇది చాలా ప్రాథమికమైన హక్కు అని పేర్కొన్నారు. గాజా ప్రజలంతా అమాయకులని, సాయాన్ని పొందడం అంతర్జాతీయ మానవతా చట్టం ప్రకారం వారి హక్కు అని స్పష్టం చేశారు. చట్టాన్ని పరిరక్షించి సహాయాన్ని అందించేందుకు అంతర్జాతీయ సమాజం ముందుకు రావాలని, ఈ నేరాలకు ఒడిగడుతున్నవారిపై తగిన విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నాజీలు సాగించిన ఊచకోతతో పోలికా?

అక్టోబరు7 దాడిపై ఓ విశ్లేషణ



న్యూయార్క్: గాజాపై సాగిస్తున్న క్రూరమైన యుద్ధ నేరాలను సమర్థించుకునేందుకు అక్టోబరు7 దాడిని నాజీ హిట్లర్ సాగించిన సామూహిక మారణకాండతో పోల్చడం హాస్యాస్పదంగా ఉందని మార్క్సిస్టు విశ్లేషకుడు జె ఇ రోజన్‌బర్గ్ పేర్కొన్నారు. హమాస్ దాడిని సాకుగా చూపి ఇజ్రాయిల్ తన దుర్మార్గాలను సమర్థించుకునేందుకు చేస్తున్న యత్నాలపై స్పందిస్తూ 'పీపుల్స్ వరల్డ్' ఆన్‌లైన్ పోర్టల్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బలమైన యూదు ఆర్మీ, శక్తివంతమైన యూదు రాజ్యం లేకుంటే మరో మారణ హోమం ముంచుకొచ్చే ప్రమాదముందని ఇజ్రాయిలీయులకు అక్కడి యూదు దురహంకార ప్రభుత్వాలు ఎలిమెంటరీ స్కూల్ నుంచే నూరిపోస్తుంటాయి. ఇది నా స్వీయానుభవంతో చెబుతున్నానని రోజెన్‌బర్గ్ తెలిపారు. అక్టోబరు7న హమాస్ దాడి జరిగిన వెంటనే ఈ మారణ హోమం కార్డును ఒక రక్షణ కవచంగా ఇజ్రాయిల్ వాడుకుంది. ఆ పేరుతో గాజాను పూర్తిగా కబళించేందుకు, పాలస్తీనీయులను ఊచకోత కోసేందుకు నెతన్యాహు ప్రభుత్వం తెగబడుతోందన్నారు. అక్టోబరు7 దాడి జరిగిన మరుసటి రోజు ఇజ్రాయిల్ అధ్యక్షుడి మాజీ మీడియా సలహాదారు, ప్రభుత్వ ప్రతినిధి ఐలాన్ లెవీ మాట్లాడుతూ, నాడు హిట్లర్ యూదులపై సాగించిన మారణకాండకు ఇది ఏమాత్రం తీసిపోదని, ఇది ఇజ్రాయిల్ చరిత్రలోనే అత్యంత దుర్దినంగా మిగిలిపోతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. పదాల తేడా తప్ప ఇంచుమించు ఇదే విధమైన వైఖరిని ఆంగ్లో, అమెరికా, దాని మిత్ర పక్షాల నేతలు ప్రదర్శించారు. ఈ రెండింటిని ఒకే గాటన కట్టడం చాలా ప్రమాదకరం. తరతరాలుగా పాలస్తీనా భూములను ఆక్రమించి, వారిని బానిసలుగా చూసే ఇజ్రాయిలీ దాష్టీకాలపై ఆకస్మిక తిరుగుబాటే అక్టోబరు7 ఘటన. ఇజ్రాయిల్ సైన్యం ప్రపంచంలోనే అత్యంత అధునాతన ఆయుధ సామగ్రిని కలిగిన శక్తివంతమైన ఆర్మీల్లో ఒకటి. హమాస్ దాడి ఒకటి రెండు రోజులకు మాత్రమే పరిమితమైనది. ఈ దాడిలో ఇజ్రాయిల్‌కు చెందిన 1300 మంది మరణించారు. నాజీలు యూదులను ఉనికిలో లేకుండా చేయాలన్న లక్ష్యంతో 12 ఏళ్లుగా ఊచకోత సాగించారు. 1941-45 మధ్య నాలుగేళ్లలో అత్యధికమందిని నాజీలు పొట్టనపెట్టుకున్నారు. మొత్తం 6,00,000 మంది యూదులను నాన్ స్టాప్‌గా హిట్లర్ ఊచకోత సాగించాడు. కాబట్టి ఆనాటి ఊచకోతతో హమాస్ ప్రతిఘటనా దాడిని పోల్చడం పూర్తిగా నిర్హేతుకం. అదీగాక హిట్లర్ నాజీ సేనలు యూదులను సర్వనాశనం చేయడమే లక్ష్యంగా మారణకాండ సాగించాయి. హమాస్ అలా కాదు, ఇజ్రాయిల్ ఆక్రమణదారు చేతిలో బాధితురాలు. అక్టోబరు7న జరిపిన ఆకస్మిక దాడిలో చనిపోయిన వారిలో యూదులతో బాటు నేపాల్, థాయిలాండ్, ఇతర దేశాలకు చెందినవారు, ఇతర మతాలు, జాతులకు చెందినవారు ఉన్నారు. ఏ విధంగా చూసినా ఈ రెండిటి మధ్య పోలిక ఎంతమాత్రమూ పొసిగేది కాదని రోజన్‌బర్గ్ స్పష్టం చేశాడు.

బెంగాల్‌లో సీపీఐ (ఎం) పుస్తక ప్రదర్శన కేంద్రాలు

పండుగల వేళ మత సామరస్యం కోసం కృషి



కొల్‌కతా : పండుగల వేళ పశ్చిమబెంగాల్‌లో మత సామరస్యంపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు సీపీఐ (ఎం) కృషి చేస్తోంది. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి పుస్తక ప్రదర్శన కేంద్రాలను ఏర్పాటు చేసింది. ప్రగతిశీల సాహిత్యాన్ని వ్యాప్తి చేయడమే కాకుండా రాష్ట్రంలో మత సామరస్యాన్ని కాపాడేందుకు కూడా ఈ కేంద్రాలను ఉపయోగించుకోవాలని నిర్ణయించింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే రాజధాని కొల్‌కతాలో సీపీఐ (ఎం) 200కు పైగా పుస్తక కేంద్రాలను ఏర్పాటు చేసింది. నగరం నడిబొడ్డున 109 కేంద్రాలు పనిచేస్తుండగా మిగిలినవి కొల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ ప్రాంతాలలో ఉన్నాయి. సీపీఐ (ఎం)తో పాటు ఇతర వామపక్ష పార్టీలైన సీపీఐ (ఎంఎల్) లిబరేషన్, ఎస్‌యూసీఐ, ఆర్‌ఎస్‌పీ, ఫార్వర్డ్‌బ్లాక్, సీపీఐ కూడా పుస్తక కేంద్రాలను ఏర్పాటు చేశాయి. తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ కూడా ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ వాటి సంఖ్య తక్కువగానే ఉంది. అవి కూడా పట్టణ ప్రాంతాల్లోనే ఉన్నాయి.

తృణమూల్ పుస్తక కేంద్రాలు పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ రాసిన 40కి పైగా పుస్తకాలు, ఆమె గీసిన చిత్రాలతో నిండిపోయాయి. బీజేపీ పుస్తక కేంద్రాలు మోడీ, శ్యాంప్రసాద్‌లపై దృష్టి సారించగా కాంగ్రెస్ కేంద్రాల్లో గాంధీజీ సిద్ధాంతం, నెహ్రూ గురించిన పుస్తకాలే ఎక్కువగా కన్పిస్తున్నాయి. అయితే వామపక్షాలు ఏర్పాటు చేసిన ప్రగతిశీల పుస్తక కేంద్రాల్లో మాత్రం అన్ని రకాల పుస్తకాలు లభిస్తున్నాయి.

సమాచారం ఎందుకు సేకరిస్తున్నారు?

- ఎలక్ట్రానిక్ వస్తువుల దిగుమతిదారులపై ఆంక్షలెందుకు?
- భారత్‌ను ప్రశ్నించిన అమెరికా





న్యూఢిల్లీ : లాప్‌టాప్‌లు, టాబ్లెట్లు, కంప్యూటర్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను దిగుమతి చేసుకునే వారి నుండి సమాచారాన్ని ఎందుకు సేకరిస్తున్నారో వివరాలు తెలియజేయాలని మన దేశాన్ని అమెరికా కోరింది. ఎలక్ట్రానిక్ పరికరాలను దిగుమతి చేసుకునే వారి నుండి కేంద్ర ప్రభుత్వం నవంబర్ 1వ తేదీ నుండి సమాచారాన్ని కోరుతుంది. ఇతర వస్తువులను దిగుమతి చేసుకునే వారి నుండి కూడా ఇదే రకమైన సమాచారాన్ని కోరతారా అని అమెరికా ప్రశ్నించింది.

దిగుమతి లైసెన్సింగ్‌పై ప్రపంచ వాణిజ్య సంస్థ ఏర్పాటు చేసిన కమిటీకి ఈ నెల 19న అమెరికా ఓ లేఖ రాసిందని హిందూ బిజినెస్ లైన్ పత్రిక తెలిపింది.'మీరు సేకరించిన సమాచారం లైసెన్సుల జారీ ప్రక్రియపై ప్రభావం చూపుతుందా? దిగుమతిదారులు ఇచ్చే సమాచారం ఆధారంగా పరిమాణాత్మక ఆంక్షలు విధించే అంశాన్ని భారత్ పరిశీలిస్తుందా? సమాచారాన్ని సేకరించాలని అనుకున్నప్పుడు ముందుగా బహిరంగ నోటిఫికేషన్ ఇచ్చారా? తుది ప్రకటన చేయడానికి ముందు ప్రజాభిప్రాయం తీసుకున్నారా?' అని అమెరికా ప్రశ్నల వర్షం కురిపించింది. భద్రతా కారణాల రీత్యా లాప్‌టాప్‌లు, టాబ్లెట్లు, కొన్ని రకాల కంప్యూటర్ల దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం ఆగస్టులో ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకే ఈ చర్య తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఎలక్ట్రానిక్ వస్తువుల్ని దిగుమతి చేసుకునే వారు కేంద్రం నుండి లైసెన్సులు లేదా అనుమతులు పొందాల్సి ఉంటుంది. అయితే ఆంక్షల కారణంగా అనేక పెద్ద కంపెనీలపై ప్రభావం పడడంతో కేంద్రం కొన్ని సడలింపులు ఇచ్చింది.

గ్రేటర్ నోయిడాలో దారుణం

- సరుకులు డెలివరీ చేసేందుకు వెళ్లి మహిళపై లైంగికదాడి
- కాల్పులు జరిపి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



లక్నో : బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో దారుణం చోటుచేసుకుంది. నిత్యావసరాలు డెలివరీ చేసేందుకు వెళ్లిన ఓ వ్యక్తి ఆ ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళపై లైంగికదాడికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చేపట్టగా.. దొరికినట్టే దొరికి వాళ్ల నుంచి తుపాకీ లాక్కొని పారిపోయేందుకు ప్రయత్నించాడు. చివరికి అతడిపై కాల్పులు జరిపి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.గ్రేటర్ నోయిడాలోని హైరైజ్ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న ఓ మహిళ ఇంటికి అవసరమైన సరకులను యాప్‌లో ఆర్డర్ చేశారు. వాటిని తీసుకొని సుమిత్ సింగ్ (23) అనే డెలివరీ బాయ్ ఆమె ఇంటికి వెళ్లాడు. ఇంట్లో ఆమె ఒక్కరే ఉన్నారని నిర్ధరించుకొని, బలవంతంగా ఇంట్లోకి చొరబడి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పరారయ్యాడు. బాధిత ఫిర్యాదు మేరకు పోలీసులు బందాలుగా ఏర్పడి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.మొబైల్ సిగ్నల్స్ ఆధారంగా అతడు ఉన్న చోటును గుర్తించి, అక్కడికి వెళ్లే సరికి, వాళ్లకు లొంగిపోయినట్లు నటించాడు. అంతలోనే ఓ పోలీస్ కానిస్టేబుల్ నుంచి గన్ లాక్కొని పరారయ్యాడు. పోలీసులు అతడివెంట పరుగెడుతుంటే కాల్పులు జరిపాడు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో పోలీసులు అతడి కాళ్లపై ఎదురుకాల్పులు జరిపి అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం అతడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్టు నోయిడా పోలీసులు వెల్లడించారు. వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని, ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన తర్వాత కోర్టు ఎదుట హాజరుపరుస్తామని తెలిపారు. అక్రమంగా మద్యం అమ్మకాలు జరుపుతున్నాడన్న కారణంతో గతంలోనూ సుమిత్‌పై కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.

పామాయిల్ ఇంధనంతో తొలిసారి నింగికెగిరిన విమానం



జకర్త : పామాయిల్ ఉపయోగించి తయారు చేసిన ఇంధనంతో ఒక ప్రయాణీకుల విమానం తొలిసారి నింగికెగిరింది. ఇండోనేషియాకు చెందిన విమానయాన సంస్థ గరుడ ఇండోనేషియా ఈ విషయాన్ని తెలిపింది. పామాయిల్‌తో కలిపిన విమాన ఇంధన ఉపయోగించి కమర్షియల్ ప్యాసింజర్ విమానాన్ని విజయవంతంగా నడిపినట్లు ఆ సంస్థ పేర్కొంది. ఈ ఇంధనంతో బోయింగ్ 737-800 ఎన్‌జి విమానం 100 మందికి పైగా ప్రయాణీకులతో శుక్రవారం బాంటెన్ ప్రావిన్స్‌లోని సోకర్న-హట్టా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 550 కిలోమీటర్ల దూరంలో ఉన్న సెంట్రల్ జావాలోని ఆది సోమార్మో అంతర్జాతీయం విమానాశ్రయానికి బయలుదేరిందని తెలిపింది. 'ఇది మొదటిసారి. విజయవంతమైన ట్రయల్. ఒక వాణిజ్య విమానానికి జీవ ఇంధనాన్ని ఉపయోగించాం' అని గరుడ ఇండోనేషియా అధ్యక్షులు డైరెక్టర్ ఇర్ఫాన్ సెటియాపుత్ర వెల్లడించారు. ప్రత్యామ్నాయ జెట్ ఇంధనాన్ని ఇండోనేషియా ప్రభుత్వ ఇంధన సంస్థ పిటి పెర్టమినా ఉత్పత్తి చేస్తోంది. ప్రపంచంలోనే అతి పెద్ద పామాయిల్ ఉత్పత్తిదారుగా ఇండోనేషియా ఉన్న సంగతి తెలిసిందే.

మనువాదాన్ని ఇంకెన్నాళ్లు రుద్దుతారు

- రాజ్యాంగ హక్కుల అమలుకు ఐక్యఉద్యమం : దళిత్ సోషన్ ముక్తిమంచ్ జాతీయ ఉపాధ్యక్షులు స్కైలాబ్ బాబు



ఎమ్మిగనూరు : మనువాదాన్ని మా నెత్తిన ఇంకెంత కాలం రుద్దుతారని, నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ కలిగిన భారతదేశంలో సాంఘిక అసమానతలు, అంటరా నితనం రాజ్యమేలుతుంటే హిందువులంతా బంధువులమంటూ ఎవరిని మోసం చేయడానికి మాట్లాడుతున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని దళిత్ సోషన్ ముక్తిమంచ్ జాతీయ ఉపాధ్యక్షులు టి.స్కైలాబ్ బాబు ప్రశ్నించారు. 'రాజ్యాంగం-మనువాదం' అనే అంశంపై కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు తేరుబజార్ వద్ద పద్మశాలి కమ్యూనిటీ హాల్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆదివారం సదస్సు నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.దేవసహాయం అధ్యక్షతన జరిగిన సదస్సునుద్దేశించి టి.స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ.. సమాజంలో ఉన్న అందరికీ రాజ్యాంగం సమాన హక్కులు కల్పిస్తే, మనువాదం కులాధారంగా హక్కులు, గౌరవాన్ని కల్పిస్తోందన్నారు. మాయ మాటలు చెబుతూ మనువాదాన్ని మా నెత్తిన్న ఇంకెన్నాళ్లు రుద్దుతారని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన చైతన్యమే పరమావధిగా గ్రామ గ్రామాన చర్చ పెట్టాలన్నారు. మనువాదమే గనక రాజ్యాధికార స్వరమైతే.. అందులో మొదట నలిగేది బహుజనులేనని గుర్తించాలన్నారు. బహుజన కులాలు దళితులకు శత్రువులు కాదని, దాడులు చేసే వ్యక్తులు మాత్రమే శత్రువులని తెలిపారు. కులంతో సంబంధం లేకుండా అల్పసంఖ్యాక వర్గాల హక్కుల కోసం పోరాడిన మహాత్మ జ్యోతిబాపూలే, పుచ్చలపల్లి సుందరయ్య, పెరియార్ రామస్వామి లాంటి వారెందరో మనకు ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు. అందులో భాగంగానే కలిసొచ్చే సంఘాలన్నింటినీ కలుపుకొని డిసెంబర్ నాలుగన పార్లమెంటు ముందు మహాధర్నా నిర్వహిస్తున్నామని, జయప్రదం చేయాలని కోరారు. సదస్సులో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఆనంద్‌బాబు తదితరులు మాట్లాడారు.

ఆరు నెలల జైలు శిక్ష తప్పనిసరి

- జరిమానాను ఐదు రెట్లు పెంచాలి
- కల్తీ పదార్థాల అమ్మకంపై పార్లమెంటరీ ప్యానెల్ సిఫారసు



న్యూఢిల్లీ : అమ్మకానికి ఉద్దేశించిన ఆహార, పానీయాల కల్తీ విషయంలో పార్లమెంటరీ ప్యానెల్ కీలక సిఫారసులు చేసింది. భారతీయ న్యాయ సంహిత బిల్ (బీఎన్‌ఎస్) కింద తప్పనిసరిగా జైలు శిక్షను విధించాలనీ, ఐదు రెట్లు జరిమానాను పెంచాలని ప్రతిపాదించింది. కల్తీ విషయంలో కనీసం ఆరు నెలల జైలు శిక్ష, గరిష్ఠంగా రూ. 25 వేల జరిమానాను విధించాలని వివరించింది. ఆగస్టులో ప్రవేశపెట్టబడిన బీఎన్‌ఎస్ బిల్.. కల్తీ చేయబడిన ఆహార, పానీయాల అమ్మకాల విషయంలో ఆరునెలల వరకు జైలు శిక్ష, రూ.5 వేల జరిమానాను ప్రతిపాదించిన విషయం విదితమే.

డీకే, రేవంత్ దొంగలు

- ఇద్దరిపై కేసులున్నాయి
- బీఆర్‌ఎస్ నేత దాసోజు శ్రవణ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సీబీఐ కేసులో దొంగ అనీ, ఇక్కడి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసులో గజ దొంగ అని బీఆర్‌ఎస్ నాయకుడు దాసోజు శ్రవణ్ విమర్శించారు. ఈ మేరకు ఆదివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కర్నాటకలో ఐదు గంటలే కరెంటు ఇస్తున్నామని డీకే చెప్పి, తమ వైఫల్యాలను చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రభుత్వ పాలనతో కర్నాటక దేనిలోనూ పోటీపడబోదన్నారు.

ఆక్స్‌ఫర్డ్‌లో ఎమ్మెల్సీ కవిత ఉపన్యాసం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో తెలంగాణ ప్రగతిపై కీలకోపన్యాసం చేసేందుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత యూకేకి బయల్దేరి వెళ్లారు. సోమవారంనాడామె అక్కడ జరిగే సదస్సులో ఈ అంశంపై ప్రసంగిస్తారని ఓ ప్రకటనలో తెలిపారు.

బీఈడీ కోర్సుల్లో సీట్ల కేటాయింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఈడీ కోర్సుల్లో సీట్ల కేటాయింపు వివరాలను టీఎస్ సెట్స్ (అదర్స్) అడ్మిషన్స్ - 2023 కన్వనర్ ప్రొఫెసర్ పి.రమేశ్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రెండో ఫేస్‌లో కన్వీనర్ కోటాలో 9,593 సీట్లుండగా 8,338 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్ ఇచ్చారు. వీరిలో 6,223 మందికి సీట్లను కేటాయించారు. సీటు కేటాయించబడిన విద్యార్థుల్లో ట్యూషన్ ఫీజు కట్టాల్సిన వారు ఆన్‌లైన్‌లో చెల్లించాలని సూచించారు. తర్వాత ఫీ రిసిప్ట్, జాయినింగ్ లెటర్ డౌన్‌లోడ్ చేసుకుని తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ట్యూషన్ ఫీ రిసిప్ట్‌తో అక్టోబర్ 30 నుంచి నవంబర్ 4 లోపు కేటాయించబడిన కాలేజీలో రిపోర్ట్ చేయాలని విద్యార్థులకు సూచించారు.

కళ్లకు గంతలతో టీడీపీ నిరసన



అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ ఆ పార్టీ నాయకులు ఆదివారం కళ్లకు గంతలతో నిరసన చేపట్టారు. 'జగనాసురుడి కళ్లు తెరిపిద్దాం' పేరుతో సాయంత్రం 7గంటల నుంచి ఐదు నిమిషాల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హైదరాబాద్‌లోని తన నివాసంలో భార్య బ్రాహ్మణితో కలిసి కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. 'నిజం గెలవాలి' అంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు, పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, నక్కా ఆనంద్‌బాబు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, బి.ప్రసాద్, నాయకులు కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తదితరులు కళ్లకు గంతలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైల్‌లో ఉంచారని చెప్పారు. అరెస్టు చేసి 51 రోజులు గడిచినా, 50పైసల అవినీతి జరిగిందని కూడా నిరూపించలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అక్రమాస్తుల కేసులకు సంబంధించి ఐదేళ్లుగా కోర్టుకు వెళ్లకపోవడం, మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపి అవినాష్‌రెడ్డి అరెస్టు కాకపోవడం వంటివి వ్యవస్థలను మేనేజ్ చేయడమేనని పేర్కొన్నారు. ఆ పార్టీ ఎంపి కనకమేడల రవీంద్రకుమార్ ఢిల్లీలోని తన నివాసం వద్ద, మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహన్ హైదరాబాద్‌లో నిరసన చేపట్టారు.



కారాగారంలోనూ 'ఆమె'కు వివక్షే!

ఫలానా దేశ పౌరులు అంటే వారికి ఆ దేశ రాజ్యాంగం గుర్తింపును, హక్కులను కలిపించటమే కాక ఆ దేశ ప్రభుత్వం వారికి సామాజిక, ఆర్థిక సంరక్షణ కల్పించాల్సి ఉంటుంది. ఈ పౌరసత్వం పుట్టుకతో, పెళ్లి ద్వారా, లేదా ఒక అప్లికేషన్ ప్రాసెస్ ద్వారా గాని పొందే అవకాశం ఉంటుంది. సాధారణంగా దేశంలో ఉన్నత వర్గాలకి అధికార కులాలకి మెజారిటీ మతాలకి చెందిన సిస్-పురుషులకి పౌరసత్వం గురించి పెద్దగా ఆలోచించాల్సిన పని ఉండదు, ఎందు కంటే వారి పౌరసత్వం గురించి వారిగ్గానీ, అలాగే వేరే వాళ్ళగానీ ఎటువంటి సందేహాలు ఉండవు, 'మేమీ దేశ పౌరులమేనా ' అన్న సంశయం వారికెప్పుడూ రాదు.

కానీ ఈ దేశంలో చాల మంది వారి రోజువారీ జీవితం ఈ సంశయం తోనే నడుస్తుంది. పుట్టుకతో పౌ రసత్వం ఉన్నప్పటికీ పౌరులుగా గుర్తింపు గాని, దాని వల్ల వచ్చే అధికారాలు, హక్కులు ఏమి పొందని సమూ హాలు ఎన్నో వున్నాయి. ఒకవేళ హక్కులు, అధికారాలు చట్టాలు కల్పించినా, సమాజంలోని మత, కుల, ప్రాంతీయ, లింగ, అనేక రకాల అసమానతలు, వివక్ష కారణంగా ఆ అధికారాలను, హక్కులను అనుభవిం చలేక పోతున్నారు. వీరిలో దళితులు, ముస్లింలు, క్రైస్తవులు, సిస్-జెండర్ స్త్రీలు, ఇంకా ఇతర సముదా యాల వారు వున్నారు. చట్టంలో సంరక్షణ, సమాజం లో ఏ రకమైన అనుకూల గుర్తింపు కూడా లేకుండా, అస్తిత్వం కారణంగానే చట్టాలలో నేరస్థులుగా పరిగణింపబడి లెస్బియన్, గే, బైసెక్సువల్, ట్రాన్స్ జెండర్, ఇంటర్ సెక్స్, అసెక్సువల్, క్వియర్ సముదాయాలు పౌరసత్వ గుర్తింపు గాని, హక్కులు కాని లేని ప్రజల కోవలోకి వస్తారు. ఈ మధ్య కాలం లోనే వాళ్ళు ఈ చట్టాలను సవాలు చేస్తూ నేరస్తులు అనే ముద్రను తొలగించుకొని వారి హక్కులను గుర్తించి, పరిరక్షించాలని డిమాండ్ చేయడం మొదలు పెట్టారు.

భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75ఏండ్లు గడిచిన తరువాత మొట్టమొదటి సరిగా ట్రాన్స్ జెండర్ వ్యక్తులను పౌరులుగా గుర్తిస్తూ, పౌరులందరికీ వారి జెండర్‌ని వారే స్వీయ నిర్ధారణ చేసుకునే హక్కును కలిపిస్తూ 2014 ఏప్రిల్లో దేశ ఉన్నత న్యాయస్థానం నల్సా వర్సెస్ యూనియన్ అఫ్ ఇండియా కేసులో చారిత్రాత్మక తీర్పును ఇచ్చింది. ఈ తీర్పులో అత్యున్నత న్యాయస్థానం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల హక్కులు, సంక్షేమానికి సంబంధించి నిర్దిష్ట మైన సూచనలు చేసింది. ఈ తీర్పు వచ్చి తొమ్మిదేండ్లు గడిచిపోయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం, ఒకటి, రెండు మినహాయించి ఏ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పెద్దగా ఏమీ చెయ్యలేదు. అది అలా ఉండగా 2016లో కేంద్ర ప్రభత్వం సమస్యాత్మకమైన మైన ట్రాన్స్ జెండర్ వ్యక్తుల హక్కుల పరిరక్షణ చట్టం 2016 ముందుకు తీసుకు వచ్చింది. దేశ వ్యాప్తంగా ట్రాన్స్‌జెండర్ సముదాయాలు ఈ బిల్‌కి వ్యతిరేకంగా చేసిన ఎన్నో నిరసనల కారణంగా ఇందులో మార్పులు తెచ్చి 2018లో దాన్ని లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. దీనిలో కమ్యూనిటీ కార్యకర్తలు ఇచ్చిన ఎన్నో సూచనలు ప్రభుత్వం పరి గణలోకి తీసుకోలేదు. జనరల్ ఎలక్షన్స్ రావడం వల్ల పార్లమెంట్‌తో పాటు ఈ బిల్ రద్దయింది.

2019లో మళ్లీ అధికారంలోకి వచ్చిన తరు వాత కేంద్ర ప్రభుత్వం వారు ఈ బిల్లును చట్టంగా చేసారు. ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల అస్తిత్వం, హక్కులు, సంక్షేమం గురించిన అంశాలతో వున్న ఈ చట్టం వచ్చి ఇప్పటికి దాదా పుగా 3 ఏండ్లు అవుతున్నా, సమాజాన్ని పక్కన పెట్టండి, అసలు ప్రభుత్వ యంత్రాంగంలోగానీ, అధికారులలో గానీ ట్రాన్స్ జెండర్ వ్యక్తుల పట్ల గానీ, ఈ చట్టం పట్లగానీ అవగాహన మాత్రం ఎక్కడేసిన గొంగళి అక్కడ చందంగానే వుంది. సమాజంలో ఎవరి నైనా మీకు ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు అంటే ఎవరో తెలుసా అంటే, ఆహ్! ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర చూసాం, ఆ ఫంక్షన్‌లో అడుక్కోవటానికి వస్తే చూసాం అంటారు! అంటే ట్రాన్స్ జెండర్ వ్యక్తులు పుట్టిన ఇండ్లలో వుండరు, ఇరుగు పొరుగు ఇండ్లలో, మన రోజు వారి పరిసర ప్రాంతాలలో వుండరు, పనిచేసే చోట వుం డరు, ప్రజా రవాణా వాహనాల్లో కనిపించరు, పబ్లిక్ స్థలాల్లో వుండరు, అంటే ఒక పెద్ద సముదాయం మొ త్తాన్ని సమాజపు అంచుల్లోకి తోసి, కేవలం అణిచివే తకు, హింసకు గురయ్యే ప్రదేశాలకు పరిమితం చేసేసి వారి జీవితాన్నే జైలు జీవితంలా తయారు చేసారు!

ఇంకా విషాదమేమిటంటే, ట్రాన్స్ జెండర్ వ్యక్తులు సమాజం కనుసన్నల్లోని వివక్ష అనే కారాగారంలో రోజువారీ జీవితం గడుపుతున్నప్పటికీ చట్టపరిధిలో నడిచే కారాగారాల్లో మాత్రం ట్రాన్స్ జెండర్ వ్యక్తులకు వారి జెండర్‌కి అనుగుణంగా చోటులేదు. రెండు వారాల ముందు ఒక హిజ్రా స్త్రీ అక్టోబర్ 3న ఉదయం మూడు గంటలకు హైదరాబాద్‌లోని ఒక రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుంటే ఆటు వైపుగా వెళ్తున్న రాత్రి పోలీస్ పెట్రోలింగ్ ఆమెను ఏ కారణం లేకుండా జీపు ఎక్కించి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు, కేవలం ఒక హిజ్రా వ్యక్తిగా రాత్రి పూట రోడ్డు మీద నడవడమే ఆమె చేసిన నేరం! ఆమెకు తెలిసిన ఇంకో హిజ్రా వ్యక్తి అక్క డికి వెళ్లి పోలీస్ వాళ్ళతో మాట్లాడితే, ఆమె పర్సనల్ పూచికత్తు మీద సంతకం పెట్టించుకుని, ఆధార్ కార్డు కాపీ తీసుకొని వదిలేసారు, వదిలేస్తూ తరువాత కోర్టుకి వెళ్లి జరిమానా కట్టండి అన్నారు. ఒక రోజు తరువాత పోలీస్ వాళ్ళు చెప్పినట్టు లోకల్ కోర్టుకి పెనాల్టీ కట్టడానికి వెళ్లారు. అక్కడ మేజిస్ట్రేట్ ముందు చుట్టూ వున్న వాళ్ళు 'తప్పు ఒప్పేసుకో' అని ఒత్తిడి చెయ్యడం వల్ల, ఆమె భయంతో 'మాడం, తప్పు అయ్యింది' అనేసింది. అంతే, ఆ మేజిస్ట్రేట్ ఆమెకి రూ.50 జరిమానా, మూడు రోజులు కారాగార శిక్ష వేశారు.

ఇదంతా ఒక ఎత్తయితే. ఆ హిజ్రా స్త్రీని మేజిస్ట్రేట్ స్త్రీల జైలుకి పంపించమని ఉత్తర్వులు రాసినప్పటికీ, మెడికల్ పరీక్ష తరువాత, ఆమెకి స్థానాలు, పొడుగాటి జడ, స్త్రీల దుస్తులలో ఉన్నప్పటికీ ఇంకా కింద సర్జరీ కాకుండా పురుషాంగం వుంది అన్న ఒకే ఒక్క కారణం చూపించి స్త్రీల కారాగార అధికా రులు ఆమెని పురుషుల జైలుకి పంపారు. కొంత మంది ట్రాన్స్ జెండర్ వ్యక్తుల హక్కుల కార్యకర్తలు వెళ్లి 'మాకంటూ చట్టం వుంది, ఈ వ్యక్తి ఆధార్ కార్డులో ట్రాన్స్ జెండర్ అనే వుంది, తనని సిస్- పురుషుల కారాగారానికి ఎలా పంపుతారు?' అని అడిగితే, 'ఆ చట్టాలు ఎలా వున్నా సరే, మా పాలసీ ప్రకారం ఆమెని మహిళా కారాగారంలో పెట్టు కోవడానికి వీలు పడదు' అని చెప్పారు.

2014 ఏప్రిల్‌లో నల్సా వర్సెస్ యూనియన్ అఫ్ ఇండి యా కేసులో సుప్రీమ్ కోర్ట్ శారీరక లింగానికి సంబంధం లేకుండా వ్యక్తులు స్వయంగా వారి జెండర్‌ని నిర్ధారించుకోవచ్చు అని, అలాగే ఆ జెండర్‌కి అనుగుణంగా ఎలాంటి సర్జరీ చేయించుకోవాల్సిన అవసరం లేదు అని స్పష్టంగా చెప్పింది. అంతేకాక 2019 లో కేంద్ర ప్రభుత్వం వారు తీసుకొచ్చిన ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల) పరిరక్షణ చట్టం 2019లో ట్రాన్స్ జెండర్ వ్యక్తి నిర్వచనం ఇది – "పుట్టినప్పుడు ఇవ్వబడిన లింగంతో తనని తాను సరి పోల్చుకోని వ్యక్తిని ట్రాన్స్‌జెండర్ వ్యక్తి గా నిర్వచిస్తుంది. ఇందులో ట్రాన్స్-మెన్, ట్రాన్స్-ఉమెన్, (వారు లింగమార్పిడి చికిత్స లేదా హార్మోన్ రీప్లేస్మెంట్ చికిత్స లేదా లేసర్ చికిత్స లేదా అలాంటి ఇతర చికిత్సలు చేయించుకున్నారా లేదా అనే అంశంతో సంబంధం లేకుండా) ఇంటర్ సెక్స్ వైవిధ్యాలు ఉన్న వ్యక్తులు, జెండర్-క్వియర్, కిన్నర్, హిజ్రా వంటి సామాజిక-సాంస్కృతిక గుర్తింపులు ఉన్న వ్యక్తులు ఉన్నారు." 2014లోని తీర్పు వచ్చి దాదాపుగా దశాబ్దం, 2019 లోని చట్టం వచ్చి దాదాపుగా నాలుగేండ్లు అవుతున్న పుటికీ ప్రభత్వం లోని అనేక విభాగాలలో ట్రాన్స్ జెండర్ వ్యక్తుల హక్కులు, సంక్షేమానికి సంబంధించి ఇప్పటికి ఒక ఆలోచన గానీ కనీసం ఊహ కూడా లేదు.

'అర్ధరాత్రి స్వేచ్ఛగా స్త్రీలు రోడ్డుపై నడిచినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం' అని గాంధీజీ ఏనాడో చెప్పారని విన్నాం. ఆ రోజుల్లో ఆయన కేవలం సిస్-జెండర్ మహిళల హక్కులను ఉద్దేశించి ఇలా అన్నారు! కానీ 75 ఏండ్ల రాజకీయ స్వాతంత్ర్యం తరువాత కూడా ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు ఈ దేశ రూపకల్పనలో, వ్యవస్థలో ఇప్పటికి కూడా చోటు లేదు. 'పాఠశాల, కళాశాలలో చదువుకోవాలంటే మేము ఎవరో దాచుకొని బతకాలి, బయటికి వెళ్లి బస్సు ఎక్కుదామంటే ముందు సిస్-మహిళలు, వెనక సిస్-పురుషులు వుంటారు. మాకు ఎక్కడ చోటుగాని, ఉద్యోగాలుగానీ లేవు, ఉపాధులు లేనే లేవు. కనీసం బయటికి వెళ్తే ఏ మరుగుదొడ్డి వాడాలి అన్నది కూడా కష్టమే! చివరికి మమ్మల్ని మేము గుర్తించుకునే జెండర్‌కి అనుగుణంగా జైళ్లల్లో కూడా చోటులేదు.' ఈ ఒక్క ఉదాహరణ కేవలం ట్రాన్స్ జెండర్ వ్యక్తుల ఆవేదన గురించి మాత్రమే కాదు, మన ప్రభుత్వ వ్యవస్థ ఎలా పని చేస్తుందో ఆలోచించటానికి ఒక ఉదాహరణ.

రాజ్యవ్యవస్థలో ఒక ఉన్నత న్యాయస్థానం తీర్పును ఇస్తుంది, పార్లమెంట్ ఒక చట్టం తీసుకొస్తుంది, కానీ అవి దేశంలోని బలహీనమైన వర్గాలకు సంబంధించినవి అయితే ఈ తీర్పులు చట్టాలు ఎవ్వరికి పట్టవు, కేవలం పుస్తకాలలో దుమ్ముపట్టి పోతాయి. ఏ విభాగం కూడా వెంటనే స్పందించి వచ్చిన తీర్పుకు అనుగుణంగా వారివారి డిపార్టుమెంటులలో మార్పులు చేసుకునే ఆలోచన చేయదు. అంటే చాలా సందర్భాల్లో అణిచివేయబడ్డ వర్గాల వారు ఉద్యమాలు చేసి తీర్పులు, చట్టాలు తెచ్చుకున్నా, అవి వాస్తవికంగా హక్కుల రూపంలో మారటం లేదు. ఎన్నో సార్లు అధికారులు దగ్గరికి వెళ్తే, ఈ చట్టం గురించి తె లీదు అంటే, ఆశ్చర్యం అనిపించినా వ్యక్త పర్చుకోలేక,చిరాకు అనిపించినా చెప్పే స్థితిలో లేక, వినిపించుకునే అధికారి అయితే వారికి కొత్త చట్టం గురించి చెప్పడం, లేదా వినే అధికారి కాకపోతే నిరాశతో వెను తిరిగిపోవాల్సి వస్తుంది. ప్రజాస్వామ్యం అంటే ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజలే చేయాలి. ఎందుకంటే మన హక్కుల గురించి మనమే పోరాటం చేయాలి. ఆ పోరాట ఫలితంగా వచ్చిన చట్టాలకి సంబంధించి అధికారులకు నేర్పించాల్సింది మనమే, మన హక్కులకు సంబంధించి పని జరిగేలా చూసుకోవాల్సింది కూడా మనమే! ఈ ప్రపంచంలో అందరూ ఆడ,మగ అనే రెండు లింగాలతో, జెండర్లతో పుడతారు అని, ఆ ఆడ, మగ మధ్యే లైంగిక ఆకర్షణ ఉంటుంది అనే అపోహలో జీవించే ఈ సమాజపు అజ్ఞానం ఉంది. దీనివల్ల ఎన్నో జీవితాలు హింసాపూరితమైన అణిచివేతను ఎదుర్కొని జీవిస్తూ ఉంటే మన అధికార వ్యవస్థ ఇవేమీపట్టని గాఢనిద్రలో ఇంకా ఎన్నాళ్లుంటుందో?

- తాషి చోడుప్



సమాజంలో ఎవరినైనా మీకు ట్రాన్స్ జెండర్ వ్యక్తులు అంటే ఎవరో తెలుసా అంటే, ఆహ్! ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర చూసాం, ఆ ఫంక్షన్‌లో అడుక్కోవటానికి వస్తే చూసాం అంటారు! అంటే ట్రాన్స్ జెండర్ వ్యక్తులు పుట్టిన ఇండ్లలో వుండరు, ఇరుగు పొరుగు ఇండ్లలో, మన రోజు వారి పరిసర ప్రాంతాలలో వుండరు, పనిచేసే చోట వుండరు, ప్రజా రవాణా వాహనాల్లో కనిపించరు, పబ్లిక్ స్థలాల్లో వుండరు, అంటే ఒక పెద్ద సముదాయం మొత్తాన్ని సమాజపు అంచుల్లోకి తోసి, కేవలం అణిచివేతకు, హింసకు గురయ్యే ప్రదేశాలకు పరిమితం చేసేసి వారి జీవితాన్నే జైలు జీవితంలా తయారు చేసారు!

జారుడు మెట్లపై మానసిక ఆరోగ్యం



రష్యా - ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతునే ఉన్నది. మరల తాజాగా ఇజ్రాయిల్ - పాలస్తీనా యుద్ధం మొదలైంది. బాంబులు క్షిపణుల దాడులకు ఆ యుద్ధజ్వాలల్లో వేలాది మంది అమాయకులు బలైపోతున్నారు. మరోపక్క ఆఫ్ఘనిస్తాన్‌లో అకస్మాత్తుగా సంభవించిన భూకంపానికి రెండు వేలమందికి పైగా మరణించారు. రెండుచోట్ల విధ్వంసమైన ఆ శిధిలాల కింద మరికొన్ని వేలమంది రక్తమోడుతూ క్షతగాత్రులై హాహాకారాలు చేస్తున్నారు. మనదేశంలో మణిపూర్ మారణహోమం మంటలు ఇంకా చల్లారనే లేదు.చుట్టు పక్కల ఇటువంటి భయానక ఉద్రిక్త పరిణామాలు ఉత్పన్నమైనప్పుడు. మీడియా ద్వారా ఆ కకావికల దృశ్యాలు చూస్తున్నవారికి, ఆ భీకర శబ్దాలు వింటున్న వారికి మానసిక ప్రశాంతత అనేది ప్రశ్నార్థకమే అవుతుంది. మానసిక స్వస్థత లేని జీవనయానం బ్రేకుల్లేని కారు వంటిదని నిపుణుల అభిప్రాయం.

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి నలుగురిలో ఒకరికి నేడు మానసిక సంరక్షణ అవసరం అవుతున్నదని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల తెలిపింది. 'మానసిక ఆరోగ్యం అనేది విశ్వమానవ సార్వత్రిక హక్కు'. ఈ ఇతివృత్తంతోనే ఈ యేడు పని చేయాలని సంస్థ పిలుపునిచ్చింది.

గత ముప్పై ఏండ్లుగా ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రయివేటీకరణ విధానాలు తీవ్రంగా అమలవుతున్న ఫలితంగా ప్రపంచ మంతటా నేడు ఉపాధి రహిత అభివృద్ధి శరవేగంగా పరుచుకుంటున్నది. ఆ అభివృద్ధి మాటున ప్రకృతి పర్యావరణం విధ్వంసం జరుగుతున్న మాటా యధార్థమే. మధ్యలో వచ్చిన కరోనా మహమ్మారి దేశ దేశాలను అల్లకల్లోలం చేసింది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్యానికి తగు ప్రాధాన్యతనీయకపోతే భవిష్యత్ మరింత అంధకార బంధురమవుతుందనేది సర్వత్రా ఆందోళన కలిగించే విషయం.

మారుతున్న ప్రపంచంలో యువత మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోతే, ఆ ఆత్మహత్యల నివారణకు అడ్డుకట్ట వేయకపోతే, త్వరలో అంతర్గత శాంతి భద్రతలకు పెనుముప్పు వాటిల్లుతుందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

ఆయా దేశాల ప్రభుత్వ విధానాలు, పాలనా చర్యలననుసరించే ప్రజల శారీరక, మానసిక ఆరోగ్యం ఆధారపడి ఉంటుందనేది కాదనలేని సత్యం. ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందిన అమెరికాలో సైతం నాలుగు కోట్ల మందికి పైగా ప్రజానీకం మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నట్టు లెక్కలు చెబుతున్నాయి. ముఖ్యంగా యువత నేడు ఉపాధి లేమితో కుంగుబాటుకు లోనవుతూ ఆత్మహత్యలకు చేరువ అవుతున్నది. నిరుద్యోగ పెనుభూతం కారణంగా గడచిన పదేళ్లల్లో ఈ కుంగుబాటు శాతం 5.9 నుండి 8.2 శాతం పెరిగింది.

మానవుని ఆలోచన - ప్రవర్తనకు సంబంధించి మనో విజ్ఞాన శాస్త్రం నిత్యం అధ్యయనం చేస్తుంది. తత్సంబంధిత మెదడు, నాడీమండల వ్యవస్థలు దెబ్బతిన్నప్పుడు, ఔషధాల ద్వారా, కౌన్సిలింగ్స్ ద్వారా చికిత్స చేయడానికి ప్రయత్నిస్తుంది. తగు ఆత్మస్థైర్యాన్ని కలిగించి, జీవితంలో ముందుకు సాగడానికి ఉపకరిస్తుంది. మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యం వంటిదే. ప్రాపంచిక అవగాహన లోపించి తనకు తాను పరిమితమై సంకుచితంగా ఒంటరిగా లోలోపలకు ముడుచుకుపోతున్న కొద్దీ మనిషి మానసిక రుగ్మతకు చేరువ అవుతాడని శాస్త్రజ్ఞులు చెపుతున్నారు.

మానసిక వికాసం పెంపొందే రీతిలో మన విద్యావ్యవస్థ లేక పోవడం ఒక ప్రధాన లోపం. దేవుడు-దెయ్యాలు, క్షుద్ర పూజలు, వాస్తు, జ్యోతిష్యం వంటి అశాస్త్రీయ పద్ధతులను చాలా విద్యాల యాలు ఇప్పటికీ పెంచి పోషిస్తున్నాయి. నూతన విద్యా విధానం దీనిని బలపరుస్తున్నది. అలాగే కెరీర్ ఓరెంటెడ్‌గా సాగే పరీక్షల ర్యాంక్‌రేస్ ఒత్తిడి కూడా విద్యార్థులను విపరీతమైన కుంగుబాటుకు గురిచేస్తున్న విషయం తెలిసిందే. చదువులా - చావులా?అనే పరిస్థితీ వచ్చింది. దీనికి తోడు ఎక్కడబడితే అక్కడ విచ్చలవిడిగా డ్రగ్స్, మద్యం, మత్తుపదార్థాల వాడకం పెరుగుతున్నది. సహేతుకంగా ఆలోచించే వాతావరణానికే యువత దూరమైపోతున్నది. యంగ్ ఇండియాను డ్రగ్స్ ఇండియాగా మార్చే మాఫియా కుట్రలు పెచ్చరిల్లుతున్నాయి. కాగా, రోజుకు సగటున రెండు గంటలు పైనే సెల్‌ఫోన్ వాడకంలో యువత గడుపుతున్నది. నెట్‌ను అసభ్య, అశ్లీల పోర్న్‌కల్చర్ (బూతుచిత్రాలు)కు, ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు ఉపయోగించడం ఓ రివాజుగా మారింది.

ఈ పరిస్థితుల్లో మానసికశాంతికి కరువయ్యే జారుడుమెట్లపై యువత నడక ఉంటున్నది. మానసిక రోగుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం 2017లో 'మెంటల్ హెల్త్‌కేర్ యాక్ట్' అనే కొత్త చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. దేశంలో మానసిక వైద్యం అవసరమైన ప్రతి వ్యక్తికి చికిత్స చేయించి, ఆ ఖర్చును భరించాల్సిన భాద్యత ఆయా ప్రభుత్వాలదేనని చట్టం చెప్తున్నది. అన్ని చట్టాల మాదిరిగానే ఇది కూడా అమలు అయ్యేది నామమాత్రం.

అలాగే ఎలాంటి ఆలనా పాలనా లేని అనాథ మానసిక రోగులను కూడా చేరదీసి వైద్యం చేయించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాలదే. అయితే ఇటీవల ఈ అనాథ మానసిక రోగుల్లో చదువుకున్న యువత కూడా పెద్ద సంఖ్యలో చేరడం పై పరిస్థితులకు అద్దం పడుతున్నది.

- శైలి, 9959745723

శ్రీభాగ్ ఒప్పందం ఎప్పుడు జరిగింది?



డాక్టర్ అలీ సార్
భారత రాజ్యాంగ నిపుణులు
9494228002

1. భారత రాజ్యాంగంలోని క్రింది ఏ అధికరణలు భారత భూభాగ పరిధి గురించి పేర్కొంటున్నాయి?
1.5 నుండి 11 2. 12 నుండి 34
3.1 నుండి 4 4. ఏది కాదు.

2. యూనియన్ అనే పదాన్ని ఏ దేశ రాజ్యాంగం నుండి స్వీకరించారు?
1.బ్రిటన్ 2. అమెరికా
3. ఐర్లాండ్ 4. కెనడా

3. సమాఖ్య విధానం మన రాజ్యాంగ మౌలిక స్వరూపం లో అంతర్భాగం అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు నిచ్చింది?
1. మినర్వా మిల్స్ కేసు
2.యస్.ఆర్.బొమ్మాయి కేసు
3. కామన్‌కాజ్‌ఎం ఖుఉక్మీ 4. ఏది కాదు.

4. ఈ క్రింది ఏ నిబంధన ప్రకారం ఒక భూభాగాన్ని విదేశాలకు బదిలీ చేసే అధికారం పార్లమెంట్‌కు ఉంటుంది?
1. 2వ నిబంధన 2. 4వ నిబంధన
3. 5వ నిబంధన 4. 3వ నిబంధన

5. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పాండిచ్చేరిని ఫ్రెంచ్ వారి నుండి స్వాధీనం చేసుకొని కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేశారు?
1. 10వ రాజ్యాంగ సవరణ చట్టం
2. 12వరాజ్యాంగ సవరణ చట్టం
3. 14వ రాజ్యాంగ సవరణ చట్టం
4. 56వ రాజ్యాంగ సవరణ చట్టం

6. భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రముల పునర్ వ్యవస్థీకరణ అనగా
ఎ. రాష్ట్రముల విస్తీర్ణం మార్చడం
బి. రాష్ట్రముల పేర్లు మార్చడం
సి. రాష్ట్రముల సరిహద్దులు మార్చడం
డి. కొత్త రాష్ట్రాలు ఏర్పాటు చేయడం.
1.ఎ,బి,డి 2. బి,డి
3. ఎ,సి,డి 4. ఎ,బి,సి,డి

7. ఈ క్రింది వాటిలో సరికాని వాక్యం / వాక్యాలు గుర్తించండి.
ఎ. రాష్ట్రముల పునర్ వ్యవస్థీకరణ బిల్లును పార్లమెంటు మొదటగా లోక్‌సభలో మాత్రమే ప్రవేశపెట్టవలెను.
బి. రాష్ట్రముల పునర్ వ్యవస్థీకరణ బిల్లు విషయంలో పార్లమెంటు ఉభయ సభల మధ్య ప్రతిష్టంభణ ఏర్పడితే సంయుక్త సమావేశం ఏర్పాటు చేయరాదు.
1. బి మాత్రమే 2. ఎ,బి
3. ఎ మాత్రమే 4. ఏదికాదు.

8. భాషా ప్రయుక్త ప్రావిన్స్‌ల కమిటీలో గల సభ్యులను గుర్తించండి.
1.రాజేంద్రప్రసాద్, జగత్ నారాయణ్‌లాల్, పన్నాలాల్
2. జగత్ నారాయణ్, పన్నాలాల్, అంబేద్కర్
3. ఎస్ కె ధార్, పన్నాలాల్, జగత్ నారాయణ్.
4. నెహ్రూ,వల్లభాయ్‌పటేల్, పట్టాభిసీతారామయ్య

9. ఫజల్ అలీ కమీషన్ ను నెహ్రూ ప్రభుత్వం ఏ సం.లో నియమించింది?
1. 1955 2. 1954 3. 1953 4. 1951

10. ప్రస్తుతం భారతదేశంలో రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల సంఖ్య?
1. 29 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలు
2. 28 రాష్ట్రాలు, 9 కేంద్ర పాలిత ప్రాంతాలు
3. 29 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలు
4. 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలు

11. కింది వాటిలో సరికానిది గుర్తించండి.
1. పార్ట్ - ఎ రాష్ట్రాలు- బ్రిటిష్ పాలిత ప్రాంతాలు
2. పార్ట్ - సి రాష్ట్రాలు - ప్రత్యేక శాసన సభలను కలిగి స్వదేశీ సంస్థానాలు.
3. పార్ట్ - డి రాష్ట్రాలు - అండమాన్ నికోబార్ దీవులు 4. పైవన్నీ

12. శ్రీభాగ్ ఒప్పందం ఎప్పుడు జరిగింది?
1. 16 అక్టోబర్ 1935
2. 16 నవంబర్ 1948
3. 16 అక్టోబర్ 1939
4. 16 నవంబర్ 1937

13. దేశంలో ఒక భూభాగాన్ని బదిలీ చేసే అధికారం ఎవరికి కలదు?
1. రాష్ట్రపతి 2. పార్లమెంటు
3. కేంద్రమంత్రి మండలి 4. ఎవరూ కాదు.

14. క్రింది ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా దాద్రానగర్ హవేలిని కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేశారు?
1. 14వ రాజ్యాంగ సవరణ చట్టం
2. 10వ రాజ్యాంగ సవరణ చట్టం
3. 12వ రాజ్యాంగ సవరణ చట్టం
4. 9వ రాజ్యాంగ సవరణ చట్టం

15.బెంగాల్ విభజనను ఏ సం.లో ఎవరు రద్దు చేశారు?
1. 1911 లార్డ్ హార్డింజ్ 2. 1905 రాబర్ట్ రిస్లే
3. 1911 లార్డ్ కర్జన్ 4. 1905 లార్డ్ కర్జన్

16. శ్రీభాగ్ ఒప్పందంలో సంతకాలు చేసినవారు?
ఎ. కల్లూరి సుబ్బారావు బి. వెంకటప్ప నాయుడు
సి. కొండా వెంకటప్పయ్యడి. కోకా సుబ్బారావు
1. ఎ,బి,డి 2. ఎ,సి,డి
3. ఎ,బి,సి 4. ఎ,బి,సి,డి

17. క్రింది కమిటీ / కమీషన్ సింధ్, ఒరిస్సా రాష్ట్రాలను భాషా ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని తన నివేదికలో పేర్కొంది?
1.మోతీలాల్ నెహ్రూ 2. సైమన్ కమీషన్
3. ఫజల్-అలీ కమీషన్ 4. జెవిపి కమిటీ

18. ఆంధ్ర రాష్ట్ర విధి విధానాలను రూపొందించడానికి ఏర్పాటు చేసిన కమిటీఏది?
1. సర్కారియా కమిటీ 2. వర్మ కమిటీ
3. ఫజల్ అలీ కమీషన్
4. కైలాస్‌నాథ్ వాంఛు కమిటీ

19. జె.ఎన్. చౌదరి నేతృత్వంలో భారత సైన్యం క్రింది ఏ పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని నియంత్రణలోకి తీసుకుంది?
1. ఆపరేషన్ విజయ్ 2. ఆపరేషన్ బ్లూస్టార్
3. ఆపరేషన్ పోలో 4. ఏది కాదు.

20. క్రింది ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా సిక్కింను భారత్‌లో విలీనం చేశారు?
1. 40వ రాజ్యాంగ సవరణ చట్టం
2. 39వ రాజ్యాంగ సవరణ చట్టం
3. 35వ రాజ్యాంగ సవరణ చట్టం
4. 100వ రాజ్యాంగ సవరణ చట్టం

21. కింది ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా అస్సాంలోని కొంత భాగాన్ని బంగ్లాదేశ్‌కి బదిలీ చేయడం అలాగే బంగ్లాదేశ్‌లోని కొంత భాగాన్ని భారత్‌కి బదిలీ చేశారు?
1. 42వ రాజ్యాంగ సవరణ చట్టం
2. 39వ రాజ్యాంగ సవరణ చట్టం
3. 56వ రాజ్యాంగసవరణ చట్టం
4. 100వ రాజ్యాంగ సవరణ చట్టం

22. ఆంధ్ర రాష్ట్రము ఏర్పడినపుడు జిల్లాల సంఖ్య?
1. 13 2. 12 3. 11 4. 10

23. 1952 హైదరాబాదు అసెంబ్లీ ఎన్నికల ద్వారా ముఖ్యమంత్రి అయిన వ్యక్తి ఎవరు?
1.జెఎన్ చౌదరి
2.బూర్గుల రామకృష్ణారావు
3. బెజవాడ గోపాలరెడ్డి
4. మీర్ ఉస్మాన్ అలీఖాన్

24. క్రింది ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఎ,బి,సి,డి రాష్ట్ర వర్గీకరణను రద్దు చేశారు?
1. 5వ రాజ్యాంగ సవరణ చట్టం
2. 9వ రాజ్యాంగ సవరణ చట్టం
3. 11వ రాజ్యాంగ సవరణ చట్టం
4. 7వ రాజ్యాంగ సవరణ చట్టం

25. క్రింది వాటిలో ఫజల్ అలీ కమీషన్ సిఫార్సులు ఏవి?
ఎ. జాతీయ మైనారిటీ భాషల కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం.
బి. జోనల్ కౌన్సిల్, ప్రాంతీయ మండలాలను ఏర్పాటు చేయడం.
1. బి మాత్రమే 2. ఎ,బి
3. ఏది కాదు. 4. ఎ మాత్రమే

26. సమాఖ్య అనే పదానికి బదులు యూనియన్ అనే పదాన్ని రాజ్యాంగంలో చేర్చాలని సిఫార్సు చేసినవారు?
1. రాజేంద్రప్రసాదు 2. నెహ్రూ
3. అంబేద్కర్ 4. వల్లభాయ్‌పటేల్

27. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలంటే రాష్ట్రపతి పూర్వ అనుమతి తప్పనిసరి అనే అంశాన్ని ఏ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు?
1. 5వ రాజ్యాంగ సవరణ చట్టం
2. 7వ రాజ్యాంగ సవరణ చట్టం
3. 9వ రాజ్యాంగ సవరణ చట్టం
4. 10వ రాజ్యాంగ సవరణ చట్టం

28. ఆంధ్ర రాష్ట్ర మొదటి ఉపముఖ్యమంత్రి?
1. టంగుటూరి ప్రకాశం పంతులు
2. బెజవాడ గోపాల రెడ్డి
3. నీలం సంజీవరెడ్డి 4. సి.ఎం. త్రివేది

29. కింది వాటిలో పెద్ద మనుషుల ఒప్పందంలోని అంశాలు ఏవి?
ఎ. ప్రత్యేక తెలంగాణ ప్రాంతీయ బోర్డును ఏర్పాటు చేయాలి.
బి. గుంటూరు విజయవాడకు మధ్య హైకోర్టు బెంచ్ ఏర్పాటు.
1. ఎ మాత్రమే 2. ఎ,బి
3. బి మాత్రమే 4. ఏది కాదు.

30. విశాలాంధ్ర సంస్థను ఏ సం.లో స్థాపించారు?
1. 1945 2. 1948 3. 1937 4. 1950

31. పెద్ద మనుషుల ఒప్పందంలో సంతకాలు చేసినవారు?
ఎ. కెవి రంగారెడ్డి బి. పట్టాభి సీతారామయ్య
సి.అల్లూరి సత్యనారాయణ
డి. బూర్గుల రామకృష్ణారావు
1. ఎ,బి,సి 2. ఎ,సి
3. ఎ,సి,డి 4. ఎ,బి,సి,డి

32. శ్రీకృష్ణ కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1. 30.1 2.2010 2. 30.10.2009
3.3.2.2010 4. 30.03.2011

33. జతపరుచుము.

రాష్ట్రము	వరుసక్రమం
ఎ. అరుణాచల్ ప్రదేశ్	1. 15వ రాష్ట్రం
బి. గుజరాత్	2. 18వ రాష్ట్రం
సి. త్రిపుర	3. 24వ రాష్ట్రం
డి. హిమాచల్‌ప్రదేశ్	4. 20వ రాష్ట్రం

1. ఎ2, బి3, సి1, డి4 2. ఎ1, బి2, సి3, డి4
3. ఎ3, బి1, సి4, డి2 4. ఎ3, బి1, సి2, డి4

34. దాద్రానగర్ హవేలిని, డామన్ దయ్యు విలీనం చేసే బిల్లు రాష్ట్రపతి ఆమోదం అనంతరం ఎప్పటి నుండి అమల్లోకి వచ్చింది.
1. 26.01.2020 2. 26.01.2020
3. 26.11.2019 4. 9.12. 2019

35. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం ఢిల్లీని నేషనల్ కాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీగా పిలుస్తారు?
1. 65వ రాజ్యాంగ సవరణ చట్టం
2. 55వ రాజ్యాంగ సవరణ చట్టం
3. 42వ రాజ్యాంగ సవరణ చట్టం
4. 69వ రాజ్యాంగ సవరణ చట్టం

36. ఏ సం.లో పాండిచ్చేరికి పుదుచ్చేరి అని పేరు మార్చారు?
1. 2010 2. 2004 3. 2006 4. 2002

37. ఏ కమిటీ సూచన మేరకు దేశంలో ప్రాంతీయ మండలాలు ఏర్పాటు చేశారు?
1.వాంఛూ కమిటీ 2. జెవిపి కమిటీ
3. సర్కారియా కమీషన్ 4. ఫజల్ అలీ కమీషన్

38. జతపరుచుము.

ఎ.తూర్పు ప్రాంతీయ మండలం	1. అలహాబాదు
బి. దక్షిణ ప్రాంతీయ మండలం	2. కోల్‌కత్తా
సి. మధ్య ప్రాంతీయ మండలం	3. ముంబాయి
డి. పశ్చిమ ప్రాంతీయ మండలం	4. చెన్నై

1. ఎ1, బి2, సి3, డి4 2. ఎ1, బి3, సి4, డి2
3. ఎ2, బి1, సి4, డి3 4. ఎ2, బి4, సి1, డి3

39. ఈశాన్య రాష్ట్రముల మండలిని ఏ సం.లో ఏర్పాటు చేశారు?
1. 1971 2. 1972
3. 1973 4. 1974

40. జోనల్ కౌన్సిల్ విధులు ఏవి?
1. సమాఖ్య వ్యవస్థను పరిరక్షించడం
2. కేంద్ర రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం
3. విభిన్న ప్రాంతాల మధ్య రాజకీయ సమతుల్యతను సాధించడం 4. పైఅన్నీ

సమాధానాలు

1.3	2.4	3.2	4.1	5.3
6.4	7.3	8.3	9.3	10.4
11.2	12.4	13.2	14.2	15.1
16.3	17.2	18.4	19.3	20.3
21.4	22.3	23.2	24.4	25.2
26.3	27.1	28.3	29.2	30.2
31.3	32.3	33.3	34.1	35.4
36.3	37.4	38.4	39.2	40.4

కరెంట్ అఫైర్స్



- కె. నాగార్జున
కరెంట్ ఎఫైర్స్ సీనియర్ ఫ్యాకల్టీ
9490352545

ఐక్యరాజ్య సమితి భారత ప్రతినిధిగా బాగ్చీ




జెనీవాలోని ఐక్యరాజ్య సమితి, ఇతర అంతర్జాతీయ సంస్థలకు భారత ప్రతినిధిగా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి అరిందయ్ బాగ్చీ నియమితులయ్యారు. బాగ్చీ ప్రస్తుతం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో అదనపు కార్యదర్శిగా ఉన్నారు.

ఆఫ్గానిస్తాన్‌లో పెను భూకంపం




ఆఫ్గానిస్తాన్‌లో భూకంపం దాటికి మృతుల సంఖ్య 2000 దాటింది. తీవ్ర భూకంపం వలన మట్టితో నిర్మించిన వందలాది ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఆరు గ్రామాలు పూర్తిగా ధ్వసం అయ్యాయి. ఆఫ్గాన్‌లో అతి పెద్ద నగరమైన హెరల్ కేంద్రంగా భూకంపం సంభవించింది. 9,240 మంది తీవ్రంగా గాయపడ్డారు. 1320 ఇళ్ళు నేల మట్టం అయ్యాయి.

ఇజ్రాయిల్ పాలస్తీనా మధ్య భీకర యుద్ధం



ఇజ్రాయిల్ సైన్యం, పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ మధ్య బీకర యుద్ధం కొనసాగుతూనే వుంది. హమాస్ మిలిటెంట్లు, ఇజ్రాయిల్ జవాన్ల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. గాజా నుంచి ఇజ్రాయిల్ భూభాగం లోనికి చొచ్చుకొని వచ్చిన తీవ్ర వాదులు వీధుల్లో జవాన్లతో తలపడుతున్నారు. హమాస్ దుశ్చర్య పట్ల ప్రతీకారంతో రగలిపోతున్న ఇజ్రాయిల్ సైన్యం పెద్ద సంఖ్యలో రాకెట్లను గాజాపై ప్రయోగించింది.

ఆస్కార్ యాక్టర్స్ జాబితాలో ఎన్టీఆర్



ది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ (ఆస్కార్ కమిటీ) తాజాగా వెల్లడించిన మెంబర్ క్లాస్ ఆఫ్ యాక్టర్స్ జాబితాలో ఎన్టీఆర్‌కు చోటు దక్కింది. ఎన్టీఆర్‌తో పాటు ఆమెరికన్ నటుడు కె.హ్యూ క్వాన్, అమెరికన్ నటి మార్షా స్టెఫానీ బ్లేక్, ఐరన్ నటి కెర్రీ కాండన్, అమెరికన్ కమ్ కెనెడియన్ నటి రోసా సలాజర్‌లో ఈ జాబితాలో నమోదయ్యారు.

'శ్రద్ధాంజలి'ని ప్రారంభించిన అస్సాం ముఖ్యమంత్రి



అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ 2023 అక్టోబర్ 19న గౌహతిలో కొత్తగా నిర్మించిన శ్రద్ధాంజలి ఫ్లై ఓవర్‌ను ప్రారంభించారు. ఇది కేవలం 60 రోజుల్లో పూర్తి కావడంతో దీనిని ఒక విజయంగా భావిస్తున్నారు. 2.28 కిలో మీటర్ల పొడవున్న శద్దాంజలి ఫ్లై ఓవర్ ఆర్.జి బారుహ్ రోడ్‌లోని సుందరాపూర్‌లో కామర్స్ పాయింట్‌ను కలుపుతూ రాష్ట్రంలో 2వ పొడవైన ఫ్లై ఓవర్‌గా పరిగణించబడుతుంది.

కారాగారంలోనూ 'ఆమె'కు వివక్షే!



ఫలానా దేశ పౌరులు అంటే వారికి ఆ దేశ రాజ్యాంగం గుర్తింపును, హక్కులను కలిపించటమే కాక ఆ దేశ ప్రభుత్వం వారికి సామాజిక, ఆర్థిక సంరక్షణ కల్పించాల్సి ఉంటుంది. ఈ పౌరసత్వం పుట్టుకతో, పెళ్లి ద్వారా, లేదా ఒక అప్లికేషన్ ప్రాసెస్ ద్వారా గాని పొందే అవకాశం ఉంటుంది. సాధారణంగా దేశంలో ఉన్నత వర్గాలకి అధికార కులాలకి మెజారిటీ మతాలకి చెందిన సిస్-పురుషులకి పౌరసత్వం గురించి పెద్దగా ఆలోచించాల్సిన పని ఉండదు, ఎందు కంటే వారి పౌరసత్వం గురించి వారిగ్గానీ, అలాగే వేరే వాళ్ళగానీ ఎటువంటి సందేహాలు ఉండవు, 'మేమీ దేశ పౌరులమేనా ' అన్న సంశయం వారికెప్పుడూ రాదు.

కానీ ఈ దేశంలో చాల మంది వారి రోజువారీ జీవితం ఈ సంశయం తోనే నడుస్తుంది. పుట్టుకతో పౌ రసత్వం ఉన్నప్పటికీ పౌరులుగా గుర్తింపు గాని, దాని వల్ల వచ్చే అధికారాలు, హక్కులు ఏమి పొందని సమూ హాలు ఎన్నో వున్నాయి. ఒకవేళ హక్కులు, అధికారాలు చట్టాలు కల్పించినా, సమాజంలోని మత, కుల, ప్రాంతీయ, లింగ, అనేక రకాల అసమానతలు, వివక్ష కారణంగా ఆ అధికారాలను, హక్కులను అనుభవిం చలేక పోతున్నారు. వీరిలో దళితులు, ముస్లింలు, క్రైస్తవులు, సిస్-జెండర్ స్త్రీలు, ఇంకా ఇతర సముదా యాల వారు వున్నారు. చట్టంలో సంరక్షణ, సమాజం లో ఏ రకమైన అనుకూల గుర్తింపు కూడా లేకుండా, అస్తిత్వం కారణంగానే చట్టాలలో నేరస్థులుగా పరిగణింపబడి లెస్బియన్, గే, బైసెక్సువల్, ట్రాన్స్ జెండర్, ఇంటర్ సెక్స్, అసెక్సువల్, క్వియర్ సముదాయాలు పౌరసత్వ గుర్తింపు గాని, హక్కులు కాని లేని ప్రజల కోవలోకి వస్తారు. ఈ మధ్య కాలం లోనే వాళ్ళు ఈ చట్టాలను సవాలు చేస్తూ నేరస్తులు అనే ముద్రను తొలగించుకొని వారి హక్కులను గుర్తించి, పరిరక్షించాలని డిమాండ్ చేయడం మొదలు పెట్టారు.

భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75ఏండ్లు గడిచిన తరువాత మొట్టమొదటి సరిగా ట్రాన్స్ జెండర్ వ్యక్తులను పౌరులుగా గుర్తిస్తూ, పౌరులందరికీ వారి జెండర్‌ని వారే స్వీయ నిర్ధారణ చేసుకునే హక్కును కలిపిస్తూ 2014 ఏప్రిల్‌లో దేశ ఉన్నత న్యాయస్థానం నల్సా వర్సెస్ యూనియన్ అఫ్ ఇండియా కేసులో చారిత్రాత్మక తీర్పును ఇచ్చింది. ఈ తీర్పులో అత్యున్నత న్యాయస్థానం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల హక్కులు, సంక్షేమానికి సంబంధించి నిర్దిష్ట మైన సూచనలు చేసింది. ఈ తీర్పు వచ్చి తొమ్మిదేండ్లు గడిచిపోయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం, ఒకటి, రెండు మినహాయించి ఏ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పెద్దగా ఏమీ చెయ్యలేదు. అది అలా ఉండగా 2016లో కేంద్ర ప్రభుత్వం సమస్యాత్మకమైన మైన ట్రాన్స్ జెండర్ వ్యక్తుల హక్కుల పరిరక్షణ చట్టం 2016 ముందుకు తీసుకు వచ్చింది. దేశ వ్యాప్తంగా ట్రాన్స్‌జెండర్ సముదాయాలు ఈ బిల్‌కి వ్యతిరేకంగా చేసిన ఎన్నో నిరసనల కారణంగా ఇందులో మార్పులు తెచ్చి 2018లో దాన్ని లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. దీనిలో కమ్యూనిటీ కార్యకర్తలు ఇచ్చిన ఎన్నో సూచనలు ప్రభుత్వం పరి గణలోకి తీసుకోలేదు. జనరల్ ఎలక్షన్స్ రావడం వల్ల పార్లమెంట్‌తో పాటు ఈ బిల్ రద్దయింది.

2019లో మళ్లీ అధికారంలోకి వచ్చిన తరు వాత కేంద్ర ప్రభుత్వం వారు ఈ బిల్లును చట్టంగా చేసారు. ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల అస్తిత్వం, హక్కులు, సంక్షేమం గురించిన అంశాలతో వున్న ఈ చట్టం వచ్చి ఇప్పటికి దాదా పుగా 3 ఏండ్లు అవుతున్నా, సమాజాన్ని పక్కన పెట్టండి, అసలు ప్రభుత్వ యంత్రాంగంలోగానీ, అధికారులలో గానీ ట్రాన్స్ జెండర్ వ్యక్తుల పట్ల గానీ, ఈ చట్టం పట్లగానీ అవగాహన మాత్రం ఎక్కడేసిన గొంగళి అక్కడ చందంగానే వుంది. సమాజంలో ఎవరి నైనా మీకు ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు అంటే ఎవరో తెలుసా అంటే, ఆహ్! ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర చూసాం, ఆ ఫంక్షన్‌లో అడుక్కోవటానికి వస్తే చూసాం అంటారు! అంటే ట్రాన్స్ జెండర్ వ్యక్తులు పుట్టిన ఇండ్లలో వుండరు, ఇరుగు పొరుగు ఇండ్లలో, మన రోజు వారి పరిసర ప్రాంతాలలో వుండరు, పనిచేసే చోట వుం డరు, ప్రజా రవాణా వాహనాల్లో కనిపించరు, పబ్లిక్ స్థలాల్లో వుండరు, అంటే ఒక పెద్ద సముదాయం మొ త్తాన్ని సమాజపు అంచుల్లోకి తోసి, కేవలం అణిచివే తకు, హింసకు గురయ్యే ప్రదేశాలకు పరిమితం చేసేసి వారి జీవితాన్నే జైలు జీవితంలా తయారు చేసారు!

ఇంకా విషాదమేమిటంటే, ట్రాన్స్ జెండర్ వ్యక్తులు సమాజం కనుసన్నల్లోని వివక్ష అనే కారాగారంలో రోజువారీ జీవితం గడుపుతున్నప్పటికీ చట్టపరిధిలో నడిచే కారాగారాల్లో మాత్రం ట్రాన్స్ జెండర్ వ్యక్తులకు వారి జెండర్‌కి అనుగుణంగా చోటులేదు. రెండు వారాల ముందు ఒక హిజ్రా స్త్రీ అక్టోబర్ 3న ఉదయం మూడు గంటలకు హైదరాబాద్‌లోని ఒక రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుంటే ఆటు వైపుగా వెళ్తున్న రాత్రి పోలీస్ పెట్రోలింగ్ ఆమెను ఏ కారణం లేకుండా జీపు ఎక్కించి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు, కేవలం ఒక హిజ్రా వ్యక్తిగా రాత్రి పూట రోడ్డు మీద నడవడమే ఆమె చేసిన నేరం! ఆమెకు తెలిసిన ఇంకో హిజ్రా వ్యక్తి అక్క డికి వెళ్లి పోలీస్ వాళ్ళతో మాట్లాడితే, ఆమె పర్సనల్ పూచికత్తు మీద సంతకం పెట్టించుకుని, ఆధార్ కార్డు కాపీ తీసుకొని వదిలేసారు, వదిలేస్తూ తరువాత కోర్ట్‌కి వెళ్లి జరిమానా కట్టండి అన్నారు. ఒక రోజు తరువాత పోలీస్ వాళ్ళు చెప్పినట్టు లోకల్ కోర్ట్‌కి పెనాల్టీ కట్టడానికి వెళ్లారు. అక్కడ మేజిస్ట్రేట్ ముందు చుట్టూ వున్న వాళ్ళు 'తప్పు ఒప్పేసుకో' అని ఒత్తిడి చెయ్యడం వల్ల, ఆమె భయంతో 'మాడం, తప్పు అయ్యింది' అనేసింది. అంతే, ఆ మేజిస్ట్రేట్ ఆమెకి రూ.50 జరిమానా, మూడు రోజులు కారాగార శిక్ష వేశారు.

ఇదంతా ఒక ఎత్తయితే. ఆ హిజ్రా స్త్రీని మేజిస్ట్రేట్ స్త్రీల జైలుకి పంపించమని ఉత్తర్వులు రాసినప్పటికీ, మెడికల్ పరీక్ష తరువాత, ఆమెకి స్థానాలు, పొడుగాటి జడ, స్త్రీల దుస్తులలో ఉన్నప్పటికీ ఇంకా కింద సర్జరీ కాకుండా పురుషాంగం వుంది అన్న ఒకే ఒక్క కారణం చూపించి స్త్రీల కారాగార అధికా రులు ఆమెని పురుషుల జైలుకి పంపారు. కొంత మంది ట్రాన్స్ జెండర్ వ్యక్తుల హక్కుల కార్యకర్తలు వెళ్లి 'మాకంటూ చట్టం వుంది, ఈ వ్యక్తి ఆధార్ కార్డులో ట్రాన్స్ జెండర్ అనే వుంది, తనని సిస్- పురుషుల కారాగారానికి ఎలా పంపు తారు?' అని అడిగితే, 'ఆ చట్టాలు ఎలా వున్నా సరే, మా పాలసీ ప్రకారం ఆమెని మహిళా కారాగారంలో పెట్టు కోవడానికి వీలు పడదు' అని చెప్పారు.

2014 ఏప్రిల్‌లో నల్సా వర్సెస్ యూనియన్ అఫ్ ఇండి యా కేసులో సుప్రీమ్ కోర్ట్ శారీరక లింగానికి సంబంధం లేకుండా వ్యక్తులు స్వయంగా వారి జెండర్‌ని నిర్ధారించుకోవచ్చు అని, అలాగే ఆ జెండర్‌కి అనుగుణంగా ఎలాంటి సర్జరీ చేయించుకోవాల్సిన అవసరం లేదు అని స్పష్టంగా చెప్పింది. అంతేకాక 2019లో కేంద్ర ప్రభుత్వం వారు తీసుకొచ్చిన ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల) పరిరక్షణ చట్టం 2019లో ట్రాన్స్ జెండర్ వ్యక్తి నిర్వచనం ఇది - "పుట్టినప్పుడు ఇవ్వబడిన లింగంతో తనని తాను సరి పోల్చుకోని వ్యక్తిని ట్రాన్స్‌జెండర్ వ్యక్తి గా నిర్వచిస్తుంది. ఇందులో ట్రాన్స్-మెన్, ట్రాన్స్-ఉమెన్, (వారు లింగమార్పిడి చికిత్స లేదా హార్మోన్ రీప్లేస్మెంట్ చికిత్స లేదా లేసర్ చికిత్స లేదా అలాంటి ఇతర చికిత్సలు చేయించుకున్నారా లేదా అనే అంశంతో సంబంధం లేకుండా) ఇంటర్ సెక్స్ వైవిధ్యాలు ఉన్న వ్యక్తులు, జెండర్-క్వియర్, కిన్నర్, హిజ్రా వంటి సామాజిక-సాంస్కృతిక గుర్తింపులు ఉన్న వ్యక్తులు ఉన్నారు." 2014లోని తీర్పు వచ్చి దాదాపుగా దశాబ్దం, 2019 లోని చట్టం వచ్చి దాదాపుగా నాలుగేండ్లు అవుతున్న పుటికీ ప్రభుత్వం లోని అనేక విభాగాలలో ట్రాన్స్ జెండర్ వ్యక్తుల హక్కులు, సంక్షేమానికి సంబంధించి ఇప్పటికి ఒక ఆలోచన గానీ కనీసం ఊహ కూడా లేదు.

'అర్ధరాత్రి స్వేచ్ఛగా స్త్రీలు రోడ్డుపై నడిచినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం' అని గాంధీజీ ఏనాడో చెప్పారని విన్నాం. ఆ రోజుల్లో ఆయన కేవలం సిస్-జెండర్ మహిళల హక్కులను ఉద్దేశించి ఇలా అన్నారు! కానీ 75 ఏండ్ల రాజకీయ స్వాతంత్ర్యం తరువాత కూడా ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు ఈ దేశ రూపకల్పనలో, వ్యవస్థలో ఇప్పటికి కూడా చోటు లేదు. 'పాఠశాల, కళాశాలలో చదువుకోవాలంటే మేము ఎవరో దాచుకొని బతకాలి, బయటికి వెళ్లి బస్సు ఎక్కుదామంటే ముందు సిస్-మహిళలు, వెనక సిస్-పురుషులు వుంటారు. మాకు ఎక్కడ చోటుగాని, ఉద్యోగాలుగానీ లేవు, ఉపాధులు లేనే లేవు. కనీసం బయటికి వెళ్తే ఏ మరుగుదొడ్డి వాడాలి అన్నది కూడా కష్టమే! చివరికి మమ్మల్ని మేము గుర్తించుకునే జెండర్‌కి అనుగుణంగా జైళ్లల్లో కూడా చోటులేదు.' ఈ ఒక్క ఉదాహరణ కేవలం ట్రాన్స్ జెండర్ వ్యక్తుల ఆవేదన గురించి మాత్రమే కాదు, మన ప్రభుత్వ వ్యవస్థ ఎలా పని చేస్తుందో ఆలోచించటానికి ఒక ఉదాహరణ.

రాజ్యవ్యవస్థలో ఒక ఉన్నత న్యాయస్థానం తీర్పును ఇస్తుంది, పార్లమెంట్ ఒక చట్టం తీసుకొస్తుంది, కానీ అవి దేశంలోని బలహీనమైన వర్గాలకు సంబంధించినవి అయితే ఈ తీర్పులు చట్టాలు ఎవ్వరికి పట్టవు, కేవలం పుస్తకాలలో దుమ్ముపట్టి పోతాయి. ఏ విభాగం కూడా వెంటనే స్పందించి వచ్చిన తీర్పుకు అనుగుణంగా వారివారి డిపార్టుమెంటులలో మార్పులు చేసుకునే ఆలోచన చేయదు. అంటే చాలా సందర్భాల్లో అణిచివేయబడ్డ వర్గాల వారు ఉద్యమాలు చేసి తీర్పులు, చట్టాలు తెచ్చుకున్నా, అవి వాస్తవికంగా హక్కుల రూపంలో మారటం లేదు. ఎన్నో సార్లు అధికారులు దగ్గరికి వెళ్తే, ఈ చట్టం గురించి తె లీదు అంటే, ఆశ్చర్యం అనిపించినా వ్యక్త పర్చుకోలేక,చిరాకు అనిపించినా చెప్పే స్థితిలో లేక, వినిపించుకునే అధికారి అయితే వారికి కొత్త చట్టం గురించి చెప్పడం, లేదా వినే అధికారి కాకపోతే నిరాశతో వెను తిరిగిపోవాల్సి వస్తుంది. ప్రజాస్వామ్యం అంటే ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజలే చేయాలి. ఎందుకంటే మన హక్కుల గురించి మనమే పోరాటం చేయాలి. ఆ పోరాట ఫలితంగా వచ్చిన చట్టాలకి సంబంధించి అధికారులకు నేర్పించాల్సింది మనమే, మన హక్కులకు సంబంధించి పని జరిగేలా చూసుకోవాల్సింది కూడా మనమే! ఈ ప్రపంచంలో అందరూ అడ,మగ అనే రెండు లింగాలతో, జెండర్లతో పుడతారు అని, ఆ ఆడ, మగ మధ్యే లైంగిక ఆకర్షణ ఉంటుంది అనే అపోహలో జీవించే ఈ సమాజపు అజ్ఞానం ఉంది. దీనివల్ల ఎన్నో జీవితాలు హింసాపూరితమైన అణిచివేతను ఎదుర్కొని జీవిస్తూ ఉంటే మన అధికార వ్యవస్థ ఇవేమీపట్టని గాఢనిద్రలో ఇంకా ఎన్నాళ్లుంటుందో?

- తాషి చోడుప్



జారుడు మెట్లపై మానసిక ఆరోగ్యం



రష్యా - ఉక్రేయిన్ యుద్ధం కొనసాగుతునే ఉన్నది. మరల తాజాగా ఇజ్రాయిల్ - పాలస్తీనా యుద్ధం మొదలైంది. బాంబులు క్షిపణుల దాడులకు ఆ యుద్ధజ్వాలల్లో వేలాది మంది అమాయకులు బలైపోతున్నారు. మరోపక్క ఆఫ్ఘనిస్తాన్‌లో అకస్మాత్తుగా సంభవించిన భూకంపానికి రెండు వేలమందికి పైగా మరణించారు. రెండుచోట్ల విధ్వంసమైన ఆ శిధిలాల కింద మరికొన్ని వేలమంది రక్తమోడుతూ క్షతగాత్రులై హాహాకారాలు చేస్తున్నారు. మనదేశంలో మణిపూర్ మారణహోమం మంటలు ఇంకా చల్లారనే లేదు.చుట్టు పక్కల ఇటువంటి భయానక ఉద్రిక్త పరిణామాలు ఉత్పన్నమైనప్పుడు. మీడియా ద్వారా ఆ కకావికల దృశ్యాలు చూస్తున్నవారికి, ఆ భీకర శబ్ధాలు వింటున్న వారికి మానసిక ప్రశాంతత అనేది ప్రశ్నార్థకమే అవుతుంది. మానసిక స్వస్థత లేని జీవనయానం బ్రేకుల్లేని కారు వంటిదని నిపుణుల అభిప్రాయం.

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి నలుగురిలో ఒకరికి నేడు మానసిక సంరక్షణ అవసరం అవుతున్నదని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల తెలిపింది. 'మానసిక ఆరోగ్యం అనేది విశ్వమానవ సార్వత్రిక హక్కు'. ఈ ఇతివృత్తంతోనే ఈ యేడు పని చేయాలని సంస్థ పిలుపునిచ్చింది.

గత ముప్పై ఏండ్లుగా ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రయివేటీకరణ విధానాలు తీవ్రంగా అమలవుతున్న ఫలితంగా ప్రపంచ మంతటా నేడు ఉపాధి రహిత అభివృద్ధి శరవేగంగా పరుచుకుంటున్నది. ఆ అభివృద్ధి మాటున ప్రకృతి పర్యావరణం విధ్వంసం జరుగుతున్న మాటా యధార్థమే. మధ్యలో వచ్చిన కరోనా మహమ్మారి దేశ దేశాలను అల్లకల్లోలం చేసింది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్యానికి తగు ప్రాధాన్యతనీయకపోతే భవిష్యత్ మరింత అంధకార బంధురమవుతుందనేది సర్వత్రా ఆందోళన కలిగించే విషయం.

మారుతున్న ప్రపంచంలో యువత మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోతే, ఆ ఆత్మహత్యల నివారణకు అడ్డుకట్ట వేయకపోతే, త్వరలో అంతర్గత శాంతి భద్రతలకు పెనుముప్పు వాటిల్లుతుందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

ఆయా దేశాల ప్రభుత్వ విధానాలు, పాలనా చర్యలననుసరించే ప్రజల శారీరక, మానసిక ఆరోగ్యం ఆధారపడి ఉంటుందనేది కాదనలేని సత్యం. ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందిన అమెరికాలో సైతం నాలుగు కోట్ల మందికి పైగా ప్రజానీకం మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నట్టు లెక్కలు చెబుతున్నాయి. ముఖ్యంగా యువత నేడు ఉపాధి లేమితో కుంగుబాటుకు లోనవుతూ ఆత్మహత్యలకు చేరువ అవుతున్నది. నిరుద్యోగ పెనుభూతం కారణంగా గడచిన పదేళ్లల్లో ఈ కుంగుబాటు శాతం 5.9 నుండి 8.2 శాతం పెరిగింది.

మానవుని ఆలోచన - ప్రవర్తనకు సంబంధించి మనో విజ్ఞాన శాస్త్రం నిత్యం అధ్యయనం చేస్తుంది. తత్సంబందిత మెదడు, నాడీమండల వ్యవస్థలు దెబ్బతిన్నప్పుడు, ఔషధాల ద్వారా, కౌన్సిలింగ్స్ ద్వారా చికిత్స చేయడానికి ప్రయత్నిస్తుంది. తగు ఆత్మస్థైర్యాన్ని కలిగించి, జీవితంలో ముందుకు సాగడానికి ఉపకరిస్తుంది. మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యం వంటిదే. ప్రాపంచిక అవగాహన లోపించి తనకు తాను పరిమితమై సంకుచితంగా ఒంటరిగా లోలోపలకు ముడుచుకుపోతున్న కొద్దీ మనిషి మానసిక రుగ్మతకు చేరువ అవుతాడని శాస్త్రజ్ఞులు చెపుతున్నారు.

మానసిక వికాసం పెంపొందే రీతిలో మన విద్యావ్యవస్థ లేక పోవడం ఒక ప్రధాన లోపం. దేవుడు-దెయ్యాలు, క్షుద్ర పూజలు, వాస్తు, జ్యోతిష్యం వంటి అశాస్త్రీయ పద్ధతులను చాలా విద్యాల యాలు ఇప్పటికీ పెంచి పోషిస్తున్నాయి. నూతన విద్యా విధానం దీనిని బలపరుస్తున్నది. అలాగే కెరీర్ ఓరెంటెడ్‌గా సాగే పరీక్షల ర్యాంక్‌రేస్ ఒత్తిడి కూడా విద్యార్థులను విపరీతమైన కుంగుబాటుకు గురిచేస్తున్న విషయం తెలిసిందే. చదువులా - చావులా?అనే పరిస్థితీ వచ్చింది. దీనికి తోడు ఎక్కడబడితే అక్కడ విచ్చలవిడిగా డ్రగ్స్, మద్యం, మత్తుపదార్థాల వాడకం పెరుగుతున్నది. సహేతుకంగా ఆలోచించే వాతావరణానికే యువత దూరమైపోతున్నది. యంగ్ ఇండియాను డ్రగ్స్ ఇండియాగా మార్చే మాఫియా కుట్రలు పెచ్చరిల్లుతున్నాయి. కాగా, రోజుకు సగటున రెండు గంటలు పైనే సెల్‌ఫోన్ వాడకంలో యువత గడుపుతున్నది. నెట్‌ను అసభ్య, అశ్లీల పోర్న్‌కల్చర్ (బూతుచిత్రాలు)కు, ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు ఉపయోగించడం ఓ రివాజుగా మారింది.

ఈ పరిస్థితుల్లో మానసికశాంతికి కరువయ్యే జారుడుమెట్లపై యువత నడక ఉంటున్నది. మానసిక రోగుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం 2017లో 'మెంటల్ హెల్త్‌కేర్ యాక్ట్' అనే కొత్త చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. దేశంలో మానసిక వైద్యం అవసరమైన ప్రతి వ్యక్తికి చికిత్స చేయించి, ఆ ఖర్చును భరించాల్సిన భాధ్యత ఆయా ప్రభుత్వాలదేనని చట్టం చెప్తున్నది. అన్ని చట్టాల మాదిరిగానే ఇది కూడా అమలు అయ్యేది నామమాత్రం.

అలాగే ఎలాంటి ఆలనా పాలనా లేని అనాధ మానసిక రోగులను కూడా చేరదీసి వైద్యం చేయించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాలదే. అయితే ఇటీవల ఈ అనాధ మానసిక రోగుల్లో చదువుకున్న యువత కూడా పెద్ద సంఖ్యలో చేరడం పై పరిస్థితులకు అద్దం పడుతున్నది.

- శైలి, 9959745723

శ్రీభాగ్ ఒప్పందం ఎప్పుడు జరిగింది?

1. భారత రాజ్యాంగంలోని క్రింది ఏ అధికరణలు భారత భూభాగ పరిధి గురించి పేర్కొంటున్నాయి?
   1.5 నుండి 11 | 2. 12 నుండి 34
   3.1 నుండి 4 | 4. ఏది కాదు.
2. యూనియన్ అనే పదాన్ని ఏ దేశ రాజ్యాంగం నుండి స్వీకరించారు?
   1.బ్రిటన్ | 2. అమెరికా
   3. ఐర్లాండ్ | 4. కెనడా
3. సమాఖ్య విధానం మన రాజ్యాంగ మౌళిక స్వరూపం లో అంతర్భాగం అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు నిచ్చింది?
   1. మినర్వా మిల్స్ కేసు
   2.యస్.ఆర్.బొమ్మాయి కేసు
   3. కామన్‌కాజ్‌ఎం ఖఉక్మీ | 4. ఏది కాదు.
4. ఈ క్రింది ఏ నిబంధన ప్రకారం ఒక భూభాగాన్ని విదేశాలకు బదిలీ చేసే అధికారం పార్లమెంట్‌కు ఉంటుంది?
   1. 2వ నిబంధన | 2. 4వ నిబంధన
   3. 5వ నిబంధన | 4. 3వ నిబంధన
5. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పాండిచ్చేరిని ఫ్రెంచ్ వారి నుండి స్వాధీనం చేసుకొని కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేశారు?
   1. 10వ రాజ్యాంగ సవరణ చట్టం
   2. 12వరాజ్యాంగ సవరణ చట్టం
   3. 14వ రాజ్యాంగ సవరణ చట్టం
   4. 56వ రాజ్యాంగ సవరణ చట్టం
6. భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రముల పునర్ వ్యవస్థీకరణ అనగా
   ఎ. రాష్ట్రముల విస్తీర్ణం మార్చడం
   బి. రాష్ట్రముల పేర్లు మార్చడం
   సి. రాష్ట్రముల సరిహద్దులు మార్చడం
   డి. కొత్త రాష్ట్రాలు ఏర్పాటు చేయడం.
   1.ఎ,బి,డి | 2. బి,డి
   3. ఎ,సి,డి | 4. ఎ,బి,సి,డి
7. ఈ క్రింది వాటిలో సరికాని వాక్యం / వాక్యాలు గుర్తించండి.
   ఎ. రాష్ట్రముల పునర్ వ్యవస్థీకరణ బిల్లును పార్లమెంటు మొదటగా లోక్‌సభలో మాత్రమే ప్రవేశపెట్టవలెను.
   బి. రాష్ట్రముల పునర్ వ్యవస్థీకరణ బిల్లు విషయంలో పార్లమెంటు ఉభయ సభల మధ్య ప్రతిష్టంభణ ఏర్పడితే సంయుక్త సమావేశం ఏర్పాటు చేయరాదు.
   1. బి మాత్రమే | 2. ఎ,బి
   3. ఎ మాత్రమే | 4. ఏదికాదు.
8. భాషా ప్రయుక్త ప్రావిన్స్‌ల కమిటీలో గల సభ్యులను గుర్తించండి.
   1.రాజేంద్రప్రసాద్, జగత్ నారాయణ్‌లాల్, పన్నాలాల్
   2. జగత్ నారాయణ్, పన్నాలాల్, అంబేద్కర్
   3. ఎస్ కె ధార్, పన్నాలాల్, జగత్ నారాయణ్.
   4. నెహ్రూ,వల్లభాయ్‌పటేల్, పట్టాభిసీతారామయ్య
9. ఫజిల్ అలీ కమీషన్ ను నెహ్రూ ప్రభుత్వం ఏ సం.లో నియమించింది?
   1. 1955 2. 1954 3. 1953 4. 1951
10. ప్రస్తుతం భారతదేశంలో రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల సంఖ్య?
   1. 29 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలు
   2. 28 రాష్ట్రాలు, 9 కేంద్ర పాలిత ప్రాంతాలు
   3. 29 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలు
   4. 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలు
11. కింది వాటిలో సరికానిది గుర్తించండి.
   1. పార్ట్ - ఎ రాష్ట్రాలు- బ్రిటిష్ పాలిత ప్రాంతాలు
   2. పార్ట్ - సి రాష్ట్రాలు - ప్రత్యేక శాసన సభలను కలిగి స్వదేశీ సంస్థానాలు.
   3. పార్ట్ - డి రాష్ట్రాలు - అండమాన్ నికోబార్ దీవులు | 4. పైవన్నీ
12. శ్రీభాగ్ ఒప్పందం ఎప్పుడు జరిగింది?
   1. 16 అక్టోబర్ 1935
   2. 16 నవంబర్ 1948
   3. 16 అక్టోబర్ 1939
   4. 16 నవంబర్ 1937



డాక్టర్ అలీ సార్
భారత రాజ్యాంగ నిపుణులు
9494228002

13. దేశంలో ఒక భూభాగాన్ని బదిలీ చేసే అధికారం ఎవరికి కలదు?
   1. రాష్ట్రపతి | 2 . పార్లమెంటు
   3. కేంద్రమంత్రి మండలి | 4. ఎవరూ కాదు.
14. క్రింది ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా దాద్రానగర్ హవేలిని కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేశారు?
   1. 14వ రాజ్యాంగ సవరణ చట్టం
   2. 10వ రాజ్యాంగ సవరణ చట్టం
   3. 12వ రాజ్యాంగ సవరణ చట్టం
   4. 9వ రాజ్యాంగ సవరణ చట్టం
15.బెంగాల్ విభజనను ఏ సం.లో ఎవరు రద్దు చేశారు?
   1. 1911 లార్డ్ హార్డింజ్ | 2. 1905 రాబర్ట్ రిప్లే
   3. 1911 లార్డ్ కర్జన్ | 4. 1905 లార్డ్ కర్జన్
16. శ్రీభాగ్ ఒప్పందంలో సంతకాలు చేసినవారు?
   ఎ. కల్లూరి సుబ్బారావు బి. వెంకటప్ప నాయుడు
   సి. కొండా వెంకటప్పయ్య డి. కోకా సుబ్బారావు
   1. ఎ,బి,డి | 2. ఎ,సి,డి
   3. ఎ,బి,సి | 4. ఎ,బి,సి,డి
17. క్రింది కమిటీ / కమీషన్ సింధ్, ఒరిస్సా రాష్ట్రాలను భాషా ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని తన నివేదికలో పేర్కొంది?
   1.మోతీలాల్ నెహ్రూ | 2. సైమన్ కమీషన్
   3. ఫజిల్-అలీ కమీషన్ | 4. జెవిపి కమిటీ
18. ఆంధ్ర రాష్ట్ర విధి విధానాలను రూపొందించడానికి ఏర్పాటు చేసిన కమిటీఏది?
   1. సర్కారియా కమిటీ | 2. వర్మ కమిటీ
   3. ఫజిల్ అలీ కమీషన్
   4. కైలాసనాథ్ వాంఛు కమిటీ
19. జె.ఎన్. చౌదరి నేతృత్వంలో భారత సైన్యం క్రింది ఏ పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని నియంత్రణలోకి తీసుకుంది?
   1. ఆపరేషన్ విజయ్ | 2. ఆపరేషన్ బ్లూస్టార్
   3. ఆపరేషన్ పోలో | 4. ఏది కాదు.
20. క్రింది ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా సిక్కింను భారత్‌లో విలీనం చేశారు?
   1. 40వ రాజ్యాంగ సవరణ చట్టం
   2. 39వ రాజ్యాంగ సవరణ చట్టం
   3. 35వ రాజ్యాంగ సవరణ చట్టం
   4. 100వ రాజ్యాంగ సవరణ చట్టం
21. కింది ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా అస్సాంలోని కొంత భాగాన్ని బంగ్లాదేశ్‌కి బదిలీ చేయడం అలాగే బంగ్లాదేశ్‌లోని కొంత భాగాన్ని భారత్‌కి బదిలీ చేశారు?
   1. 42వ రాజ్యాంగ సవరణ చట్టం
   2. 39వ రాజ్యాంగ సవరణ చట్టం
   3. 56వ రాజ్యాంగసవరణ చట్టం
   4. 100వ రాజ్యాంగ సవరణ చట్టం
22. ఆంధ్ర రాష్ట్రము ఏర్పడినపుడు జిల్లాల సంఖ్య?
   1. 13 2. 12 3. 11 4. 10
23. 1952 హైదరాబాదు అసెంబ్లీ ఎన్నికల ద్వారా ముఖ్యమంత్రి అయిన వ్యక్తి ఎవరు?
   1.జెఎన్ చౌదరి
   2.బూర్గుల రామకృష్ణారావు
   3. బెజవాడ గోపాలరెడ్డి
   4. మీర్ ఉస్మాన్ అలీఖాన్
24. క్రింది ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఎ,బి,సి,డి రాష్ట్ర వర్గీకరణను రద్దు చేశారు?
   1. 5వ రాజ్యాంగ సవరణ చట్టం
   2. 9వ రాజ్యాంగ సవరణ చట్టం
   3. 11వ రాజ్యాంగ సవరణ చట్టం
   4. 7వ రాజ్యాంగ సవరణ చట్టం
25. క్రింది వాటిలో ఫజిల్ అలీ కమీషన్ సిఫార్సులు ఏవి?
   ఎ. జాతీయ మైనారిటీ భాషల కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం.
   బి. జోనల్ కౌన్సిల్, ప్రాంతీయ మండలాలను ఏర్పాటు చేయడం.
   1. బి మాత్రమే | 2. ఎ,బి
   3. ఏది కాదు. | 4. ఎ మాత్రమే
26. సమాఖ్య అనే పదానికి బదులు యూనియన్ అనే పదాన్ని రాజ్యాంగంలో చేర్చాలని సిఫార్సు చేసినవారు?
   1. రాజేంద్రప్రసాదు | 2. నెహ్రూ
   3. అంబేద్కర్ | 4. వల్లభాయ్‌పటేల్
27. రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలంటే రాష్ట్రపతి పూర్వ అనుమతి తప్పనిసరి అనే అంశాన్ని ఏ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు?
   1. 5వ రాజ్యాంగ సవరణ చట్టం
   2. 7వ రాజ్యాంగ సవరణ చట్టం
   3. 9వ రాజ్యాంగ సవరణ చట్టం
   4. 10వ రాజ్యాంగ సవరణ చట్టం
28. ఆంధ్ర రాష్ట్ర మొదటి ఉపముఖ్యమంత్రి?
   1. టంగుటూరి ప్రకాశం పంతులు
   2. బెజవాడ గోపాల రెడ్డి
   3. నీలం సంజీవరెడ్డి | 4. సి.ఎం. త్రివేది
29. కింది వాటిలో పెద్ద మనుషుల ఒప్పందంలోని అంశాలు ఏవి?
   ఎ. ప్రత్యేక తెలంగాణ ప్రాంతీయ బోర్డును ఏర్పాటు చేయాలి.
   బి. గుంటూరు విజయవాడకు మధ్య హైకోర్టు బెంచ్ ఏర్పాటు.
   1. ఎ మాత్రమే | 2. ఎ,బి
   3. బి మాత్రమే | 4. ఏది కాదు.
30. విశాలాంధ్ర సంస్థను ఏ సం.లో స్థాపించారు?
   1. 1945 2. 1948 3. 1937 4. 1950
31. పెద్ద మనుషుల ఒప్పందంలో సంతకాలు చేసినవారు?
   ఎ. కెవి రంగారెడ్డి బి. పట్టాభి సీతారామయ్య
   సి.అల్లూరి సత్యనారాయణ
   డి. బూర్గుల రామకృష్ణారావు
   1. ఎ,బి,సి | 2. ఎ,సి
   3. ఎ,సి,డి | 4. ఎ,బి,సి,డి
32. శ్రీకృష్ణ కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1. 30.1 2.2010 | 2. 30.10.2009
   3.3.2.2010 | 4. 30.03.2011
33. జతపరుచుము.

రాష్ట్రము	వరుసక్రమం
ఎ. అరుణాచల్ ప్రదేశ్	1. 15వ రాష్ట్రం
బి. గుజరాత్	2. 18వ రాష్ట్రం
సి. త్రిపుర	3. 24వ రాష్ట్రం
డి. హిమాచల్‌ప్రదేశ్	4. 20వ రాష్ట్రం

   1. ఎ2, బి3, సి1, డి4 | 2. ఎ1, బి2, సి3, డి4
   3. ఎ3, బి1, సి4, డి2 | 4. ఎ3, బి1, సి2, డి4
34. దాద్రానగర్ హవేలిని, డామన్ దయ్యు విలీనం చేసే బిల్లు రాష్ట్రపతి ఆమోదం అనంతరం ఎప్పటి నుండి అమల్లోకి వచ్చింది.
   1. 26.01.2020 | 2. 26.01.2020
   3. 26.11.2019 | 4. 9.12. 2019
35. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం ఢిల్లీని నేషనల్ కాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీగా పిలుస్తారు?
   1. 65వ రాజ్యాంగ సవరణ చట్టం
   2. 55వ రాజ్యాంగ సవరణ చట్టం
   3. 42వ రాజ్యాంగ సవరణ చట్టం
   4. 69వ రాజ్యాంగ సవరణ చట్టం
36. ఏ సం.లో పాండిచ్చేరికి పుదుచ్చేరి అని పేరు మార్చారు?
   1. 2010 2. 2004 3. 2006 4. 2002
37. ఏ కమిటీ సూచన మేరకు దేశంలో ప్రాంతీయ మండలాలు ఏర్పాటు చేశారు?
   1.వాంఛూ కమిటీ | 2. జెవిపి కమిటీ
   3. సర్కారియా కమీషన్ | 4. ఫజిల్ అలీ కమీషన్
38. జతపరుచుము.

ఎ.తూర్పు ప్రాంతీయ మండలం	1. అలహాబాదు
బి. దక్షిణ ప్రాంతీయ మండలం	2. కోల్‌కత్తా
సి. మధ్య ప్రాంతీయ మండలం	3. ముంబాయి
డి. పశ్చిమ ప్రాంతీయ మండలం	4. చెన్నై

   1. ఎ1, బి2, సి3, డి4 | 2. ఎ1, బి3, సి4, డి2
   3. ఎ2, బి1, సి4, డి3 | 4. ఎ2, బి4, సి1, డి3
39. ఈశాన్య రాష్ట్రముల మండలిని ఏ సం.లో ఏర్పాటు చేశారు?
   1. 1971 | 2. 1972
   3. 1973 | 4. 1974
40. జోనల్ కౌన్సిల్ విధులు ఏవి?
   1. సమాఖ్య వ్యవస్థను పరిరక్షించడం
   2. కేంద్ర రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం
   3. విభిన్న ప్రాంతాల మధ్య రాజకీయ సమతుల్యతను సాధించడం | 4. పైఅన్నీ

సమాధానాలు

1.3	2.4	3.2	4.1	5.3
6.4	7.3	8.3	9.3	10.4
11.2	12.4	13.2	14.2	15.1
16.3	17.2	18.4	19.3	20.3
21.4	22.3	23.2	24.4	25.2
26.3	27.1	28.3	29.2	30.2
31.3	32.3	33.3	34.1	35.4
36.3	37.4	38.4	39.2	40.4

దీపిక

కరెంట్ అఫైర్స్



- కె. నాగార్జున
కరెంట్ ఎఫైర్స్ సీనియర్ ఫ్యాకల్టీ
9490352545

ఐక్యరాజ్య సమితి భారత ప్రతినిధిగా బాగ్చీ



జెనీవాలోని ఐక్యరాజ్య సమితి, ఇతర అంతర్జాతీయ సంస్థలకు భారత ప్రతినిధిగా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి అరిందయ్ బాగ్చీ నియమితులయ్యారు. బాగ్చీ ప్రస్తుతం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో అదనపు కార్యదర్శిగా ఉన్నారు.

ఆఫ్గానిస్తాన్‌లో పెను భూకంపం



ఆఫ్ఘనిస్తాన్‌లో భూకంపం దాటికి మృతుల సంఖ్య 2000 దాటింది. తీవ్ర భూకంపం వలన మట్టితో నిర్మించిన వందలాది ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఆరు గ్రామాలు పూర్తిగా ధ్వసం అయ్యాయి. ఆఫ్గాన్‌లో అతి పెద్ద నగరమైన హెరల్ కేంద్రంగా భూకంపం సంభవించింది. 9,240 మంది తీవ్రంగా గాయపడ్డారు. 1320 ఇళ్ళు నేల మట్టం అయ్యాయి.

ఇజ్రాయిల్ పాలస్తీనా మధ్య భీకర యుద్ధం




ఇజ్రాయిల్ సైన్యం, పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ మధ్య బీకర యుద్ధం కొనసాగుతూనే వుంది. హమాస్ మిలిటెంట్లు, ఇజ్రాయిల్ జవాన్ల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. గాజా నుంచి ఇజ్రాయిల్ భూభాగం లోనికి చొచ్చుకొని వచ్చిన తీవ్ర వాదులు వీధుల్లో జవాన్లతో తలపడుతున్నారు. హమాస్ దుశ్చర్య పట్ల ప్రతీకారంతో రగలిపోతున్న ఇజ్రాయిల్ సైన్యం పెద్ద సంఖ్యలో రాకెట్లను గాజాపై ప్రయోగించింది.

ఆస్కార్ యాక్టర్స్ జాబితాలో ఎన్టీఆర్



ది అకాడమీ ఆఫ్ మోహన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ (ఆస్కార్ కమిటి) తాజాగా వెల్లడించిన మెంబర్ క్లాస్ ఆఫ్ యాక్టర్స్ జాబితాలో ఎన్టీఆర్‌కు చోటు దక్కింది. ఎన్టీఆర్‌తో పాటు అమెరికన్ నటుడు కె.హ్యూ క్వాన్, అమెరికన్ నటి మార్షా స్టెపానీ బ్లేక్, ఐరన్ నటి కెర్రీ కాండన్, అమెరికన్ కమ్ కెనెడియన్ నటి రోసా సలాజర్‌లో ఈ జాబితాలో నమోదయ్యారు.

'శ్రద్ధాంజలి'ని ప్రారంభించిన అస్సాం ముఖ్యమంత్రి



అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ 2023 అక్టోబర్ 19న గౌహతిలో కొత్తగా నిర్మించిన శ్రద్ధాంజలి ఫ్లై ఓవర్‌ను ప్రారంభించారు. ఇది కేవలం 60 రోజుల్లో పూర్తి కావడంతో దీనిని ఒక విజయంగా భావిస్తున్నారు. 2.28 కిలో మీటర్లు పొడవున్న శద్ధాంజలి ఫ్లై ఓవర్ ఆర్.జి బారుహ్ రోడ్‌లోని సుందరాపూర్‌లో కామర్స్ పాయింట్‌ను కలుపుతూ రాష్ట్రంలో 2వ పొడవైన ఫ్లై ఓవర్‌గా పరిగణించబడుతుంది.